వాకిలి
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

13-2-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 13, పేజీలు : 12 వెల : 6.50


**29 వేలు దాటిన భూకంప మృతులు** 9లో

**16న ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ ప్రత్యేక సమావేశం**

# ఉపాధి కల్పనకు ప్రత్యేక ప్రణాళిక

## ఎస్సీ, ఎస్టీ వర్గాల హక్కుల పరిరక్షణకు కార్యాచరణ

## బ్యాంకింగ్ ఉద్యోగాలకోసం తిరుపతిలో శిక్షణ సంస్థ

## సివిల్ సర్వీసు అభ్యర్థులకు విశాఖలో శిక్షణ



**విజయవాడ.ఫిబ్రవరి12,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎస్సీ,ఎస్టీల సంక్షేమానికి ఉద్యోగ, ఉపాధి కల్పనకు ప్రత్యేక ప్రణాళికను ప్రభుత్వం అమలు చేస్తోంది. ఇందులో భాగంగా ఈ వర్గాల వారి సంక్షేమానికి సంబంధించి ఎప్పటికప్పుడు తాజా నివేదికలను సిఎం జగన్ తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి సాంఘిక సంక్షేమ కార్యక్రమాల అమలు అంశంలో అధికారుల్లో అలసత్వానికి అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రయోజనానికి ఉద్దేశించిన కార్యక్రమాలు కార్యచరణలో లబ్దిదారులకు అందుబాటులో ఉండాలన్నారు. ఎస్సీ,ఎస్టీ చట్టం కింద నమోదైన కేసుల్లో దర్యాప్తు ప్రగతిపై ఎప్పటికప్పుడు సమీక్ష చేయాలని సీఐడీలోని ఎస్సీ,ఎస్టీ యాక్ట్ పరిధిలోని కేసుల దర్యాప్తు వింగ్ స్పందించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. దర్యాప్తునకు సంబంధించి ఎస్ఒపి పంపాలన్నారు. దర్యాప్తులో ఈ ప్రక్రియను అనుసరిస్తున్నారా,లేదా అన్నదానిపై సమీక్ష చేయాల్సి వుందన్నారు.లోటు పాట్లను మూడు నెలల్లో సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. అణగారిన వర్గాలకు పోలీసులు దగ్గరయ్యే విధంగా చర్యలు ఉండాలన్నారు.

ఇప్పటికే గ్రామ సచివాలయాలను వారంలో ఒక సారి కలెక్టర్లు సందర్శించడాన్ని తప్పనిసరి చేసామన్నారు. ఇకపై వారానికి ఒక సారి జిల్లా కలెక్టరు, జిల్లా ఎస్పీలుకలిసి ఎస్టీ,ఎస్సీ కాలనీల్లోకి వెళ్లాలన్నారు. తద్వారా పోలీసులు అణగారిన వర్గాల సమస్యలను అర్థం చేసుకోవడంతో పాటు వారికి దగ్గరవుతారన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల్లో అత్యాచారాలు, హత్యకు గురైన కుటుంబాలకు ఉద్యోగావకాశాలు, రూ.10లక్షల వరకు నష్టపరిహారం అందిస్తామన్నారు. జిల్లా స్థాయిలో హైపవర్ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీలు మూడు నెలలకు ఒకసారి సమావేశం కావాలన్నారు. ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం పరిధిలో కేసులపై జరిగే సమీక్షలో పాల్గొనాలన్నారు.

ఎస్సీ, ఎస్టీ చట్టంఅమలుకు సంబంధించి కమిటీలో ఉన్నసభ్యులు తమ సలహాలు, సూచనలపై తీసుకోవాల్సినచర్యలపై అధికారులు మేధోమథనం చేయాలన్నారు. తదుపరి దీనిపై కార్యచరణకు దిగాలన్నారు. దళితుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.36,605 కోట్లు వ్యయం చేసినట్లు సిఎం తెలిపారు. ప్రకాశం, కృష్ణాజిల్లాల్లో లిడ్‌క్యాప్, పాదరక్షల తయారీయూనిట్లులో ఆసక్తి కలిగిన ఎస్సీ నిరుద్యోగ యువతకు అవకాశం ≫2

## కొత్త గవర్నర్‌గా జస్టిస్ అబ్దుల్ నజీర్



### ప్రస్తుత గవర్నర్ బిశ్వభూషణ్ చత్తీస్‌గఢ్‌కు బదలీ

**విజయవాడ. ఫిబ్రవరి12, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ గవర్నర్‌గా సుప్రీం కోర్టు పూర్వపు న్యాయమూర్తి జస్టిస్ అబ్దుల్ నజీర్ నియమితులయ్యారు. రాష్ట్ర ప్రస్తుత గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఛత్తీస్‌గఢ్‌కు బదలీ అయ్యారు.నూతన గవర్నర్‌గా నియమితులైన జస్టిస్ అబ్దుల్ నజీర్ సుప్రీం కోర్టులో న్యాయమూర్తిగా పనిచేసారు.విశ్వవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ట్రిపుల్ తలాక్ చెల్లదని తీర్పు ధర్మాసనంలో జస్టిస్ నజీర్ ఒకరిగా ఉన్నారు. అయోధ్య అంశంలోను కీలక తీర్పును ఇచ్చిన ఇచ్చిన అయిదుగురు న్యాయమూర్తులతో కూడి ధర్మాసనంలో జస్టిస్ నజీర్ సభ్యులుగా ఉన్నారు. కర్నాటకకు చెందిన జస్టిస్ నజీర్ ఆ రాష్ట్రంలో బెలువాయిలో 1958 జనవరి 5 జన్మించారు. మంగళూరులో న్యాయవిద్య అభ్యసించారు. 1983లో కర్ణాటక హైకోర్టులో అడ్వకేట్‌గా ప్రాక్టీస్‌ను ప్రారంభించారు.2003లో కర్ణాటక రాష్ట్ర హైకోర్టు అదనపు న్యాయమూర్తి నియమితులయ్యారు. 2017 ఫిబ్రవరిలో సుప్రీంకోర్టు జడ్జిగా పదోన్నతి అభించింది, కేంద్ర ప్రభుత్వం 12 రాష్ట్రాలకు నూతన గవర్నర్లను నియమించింది. ఈ జాబితాను అనుసరించి రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్‌ను చత్తీస్‌గడ్‌కు బదలీ చేసారు. ఆయన ≫2

**12 రాష్ట్రాలకు కొత్త గవర్నర్లు** 3లో



## నాలుగు హైకోర్టులకు చీఫ్ జస్టిస్‌ల నియామకం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** దేశంలోని నాలుగు రాష్ట్రాల హైకోర్టులకు ప్రధాన న్యాయమూర్తులను నియమించినట్లు ఆదివారం కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. గుజరాత్ హైకోర్టులో పనిచేస్తున్న జస్టిస్ సోనియా గిరిధర్ గోకంజ్‌ను ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి కల్పించారు. తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా ఆమె గుజరాత్ హైకోర్టులో నేటివరకూ ఉన్నారు. అక్కడ ఉన్న అరవింద్ కుమార్‌ను సుప్రీం కోర్టుకు పదోన్నతిపై పంపించడంతో ఆయన స్థానంలో గోకంజ్‌ను నియమించారు. రాజస్థాన్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సందీప్ మెహతాను గువాహతి హైకోర్టు న్యాయమూర్తిగా నియమించారు. ఒడిశా హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ ≫2

# జనతంత్ర లేదు.. ధనతంత్రమే!

## రాష్ట్ర పరిస్థితులపై అసంతృప్తి వ్యక్తం చేసిన కేంద్రమంత్రి దేవాన్స్ చౌహాన్

### ఎపికి కేంద్ర బడ్జెట్‌లో రూ. 42 వేల కోట్లు ఇచ్చాం

### రూ. 68 వేల కోట్లతో రోడ్ల నిర్మాణం



ఆదివారం కర్నూలులో మీడియాతో మాట్లాడుతున్న కేంద్రమంతి దేవాన్స్ చౌహాన్

**కర్నూలు బ్యూరో, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో ధనతంత్ర పాలన కొనసాగుతుందని ఎక్కడ కూడా జనతంత్ర అనేది కనిపించడం లేదని కేంద్ర కమ్యూనికేషన్ శాఖ మంత్రి దేవాన్స్ చౌహాన్ అన్నారు. కాబట్టి ఏపి ప్రజలు బిజెపికి మద్దతిస్తే జనతంత్రమైన పాలన అందించి చూపుతామన్నారు. కేంద్రబడ్జెట్‌పై రాయలసీమ మేధావులతో ఏర్పాటు చేసిన సదస్సుకు మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మాజీ రాజ్యసభ సభ్యులు టిజీ వెంకటేష్ అధ్యక్షతన కర్నూలులో జరిగిన ఈ సదస్సునుద్దేశించి మంత్రి మాట్లాడారు. జనరంజకమైన బడ్జెట్‌ను ప్రధాని మోడీ నేతృత్వంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తెలిపారు. ప్రతిపక్షాల వాదనలు అర్థరహితమని తెలిపారు. అలాగే ఏపి అభివృద్ధికి కేంద్రంఅందిస్తున్న సహకారంపై మాట్లాడారు. ఏపికి కేంద్రబడ్జెట్‌లో రూ.42 వేల కోట్లు కేటాయించామని గతంలో ఎప్పుడు ఈ స్థాయిలో బడ్జెట్ కేటాయించలేదన్నారు.

ఏపిలో స్పెషల్‌స్టేటస్ పేరు లేకపోయినా రూ.48 వేల కోట్ల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. అలాగే రూ.68 వేల కోట్లతో రోడ్ల నిర్మాణం కొనసాగుతోందని, ఎయిమ్స్ కోసం రూ.6వేల కోట్లు కేటాయించామని పేర్కొన్నారు. కర్నూలులో డిఆర్‌డిఓకి రూ.3వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని, ఏ అభివృద్ధి విషయమైనా రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించిన తరవాతనే కేంద్రం నిర్ణయం తీసుకుంటుందని స్పష్టత ఇచ్చారు. నేడు ప్రపంచంలో చాలాదేశాలు దివాళా దిశగా నడుస్తున్నాయని ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్, శ్రీలంక వంటి దేశాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయాయన్నారు. అయితే భారత్ మాత్రం ఆర్థిక మాంద్యంను ఎదుర్కొని నిలదొక్కుకుంటుందన్నారు. అదేవిధంగా బిజెపి నేత,మాజీ రాజ్యసభ సభ్యుడు టిజీ వెంకటేష్ మాట్లాడుతూ కేంద్రం లక్షలాది ఇళ్లు కట్టించిందని ప్రభుత్వం వాటిని లబ్దిదారులకి ఇస్తే బిజెపి ప్రభుత్వం మరికొన్ని ఇళ్లు మంజూరు చేస్తుందన్నారు. వాటర్,రోడ్లు,రైల్వేలకు కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించిందని కానీ రాష్ట్ర ప్రభుత్వం వాటిని జీతాలకు వాడుకుంటోందన్నారు. గత బడ్జెట్‌తో పోలిస్తే ఈ బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి దాదాపు రూ.70వేల కోట్ల నిధులు కేటాయించిందని తెలిపారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం వాటిని సద్వినియోగం చేసుకోకుండ స్పెషల్ స్టేటస్ ఇష్యూను తెరపైకి తీసుకొస్తుందని విమర్శించారు. స్పెషల్ స్టేటస్‌కు బదులుగా ఇన్‌డైరెక్ట్‌గా కేంద్రం పలు అభివృద్ధి పనులకు భారీగా నిధులు ఇస్తోందని రాష్ట్ర ప్రభుత్వం వాడుకోవడం లేదని దీనివల్ల ఆ ఫండ్స్ వెనక్కి వెళుతున్నాయన్నారు. కొందరి నాయకుల వల్ల కర్నూలు శివారులోని రైల్వే రీ హ్యాబిటేషన్ పనులకు ఆటంకం కలిగిందని దీనివల్ల కాంట్రాక్టర్లు పనులు చేయలేకపోతున్నారని టీజీ తెలిపారు.

## 9 జిల్లాలకు డిఇఒల నియామకం

**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాలకు విద్యాశాఖాధికారులు (డిఇఒ)లను నియమించారు. ఆ మేరకు పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ ఉత్తర్వులు జారీచేసారు. రాష్ట్రంలో విద్యాశాఖ పరిధిలోనే వెయిటింగ్‌లో ఉన్న ముగ్గురుతో పాటు మరో అయిదుగురికి ఆయా జిల్లాలకు డిఇఒలను నియమించారు. ప్రకాశం జిల్లా విద్యాశాఖాధికారి విజయ భాస్కర్‌ను ప్రభుత్వం బదిలీ చేసింది. అయితే ఆయనకు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వకుండా రాష్ట్ర పాఠశాలవిద్యకు రిపోర్టుచేయాలని ఆదేశించారు. ఐటిడిఎ పాడేరు డిఇఒ డాక్టర్ పి,రమేష్‌ను నెల్లూరులోని డైటప్ ప్రిన్సిపల్‌గా బదలీ చేసారు. ఆర్ గంగా భవానిని నెల్లూరుజిల్లా డిఇఒగా, కె. శ్యాముల్‌ను ఐటీడీఏ పాడేరుకు బదలీ చేయడంతో పాటుగా అల్లూరి సీతారామరాజు జిల్లా డిఇవోగా బాధ్యతలు అప్పగించారు,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా డిఇఒగా ఇన్‌చార్జ్ బాధ్యతలపై కమల కుమారిని ఎస్ఎస్ఏ నుంచి నియమించారు. ఏలూరు జిల్లాకు ఎస్వీ రవిసాగర్, అనంతపురం జిల్లాకి ఎం.సాయిరామ్,కాకినాడకు కెఎన్‌వీఏఎస్ అన్నపూర్ణను అనకాపల్లికి ఎం.వెంకట లక్ష్మమ్మలను ఆయా విద్యా విభాగాలనుంచి ఇన్‌చార్జీలుగా నియమించారు.

# సొంతింటి కల నెరవేరేనా?

## టిటిడి ఉద్యోగులకు స్థలం చూపారు..ప్లాటింగ్ మరిచారు!



**తిరుమల,ఫిబ్రవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** దాదాపు మూడుదశాబ్దాల కాలంనుంచి ఎదురుచూస్తున్న సొంతింటి కల ఈ ఏడాది అయినా సాకారమవుతుందా!?అనే విస్మయాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగులు వ్యక్తం చేస్తున్నారు. సొంతింటి కోసం ఉద్యోగులు సుమారు 4వేలమందికి పైగా దాదాపు సుదీర్ఘ కాలంగా ఎదురుచూస్తున్నారు. తమ వాటాగా నగదు రూపంలో డబ్బులు చెల్లించినా ఇప్పటికీ స్థలాలకు ప్లాటింగ్ చేయడం జరగలేదని పలువురు ఉద్యోగులు అంతర్మథనం చెందుతున్నారు. ఇంటిస్థలాల విషయం ఇప్పుడు ముందు నుయ్యివెనుక గొయ్యి చందంగా తయారైందని అంటున్నారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తున్నామని చెబుతున్న టిటిడి అధికారులు, పాలకమండలి ఇంటిస్థలాలపై ప్రత్యేక దృష్టి సారించాలనికోరుతున్నారు. ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో తిరుమల,తిరుపతి పరిసరాల్లోని పలు ఆలయాల్లో, అనుబంధ విభాగాల్లో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగుల నివాసాల కోసం ప్రభుత్వం నిబంధనల మేరకు స్థలాలు చూపినా, మూడునెలలుగా ప్లాటింగ్ చేసి కేటాయించడం మరిచారనే టిటిడిలో గుప్పుమంటోంది.

టిటిడి ఉద్యోగులకు ఇళ్లస్థలాల కోసం తిరుపతి జిల్లా పరిధిలోని వడమాలపేట మండలం అరణ్యంపాదిరేడు గ్రామ శివార్లలోని సుమారు 300 ఎకరాలు భూమిని గత ఏడాదే టిటిడికి ప్రభుత్వం కేటాయించింది.దీనికి సంబంధించి సుమారు 62కోట్ల రూపాయలు నిధులను చెక్కురూపంలో టిటిడి పాలకమండలి ,టిటిడి పూర్వ ఇఒ (ప్రస్తుతం రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి) డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి చొరవతో ఉద్యోగసంఘాల నాయకులు తిరుపతి జిల్లాకలెక్టర్‌కు అంద జేశారు. అంతేగాక ఈ స్థలం పక్కనే మరో 140 ఎకరాల అదనపు స్థలం కూడా టిటిడికి కేటాయించేందుకు ప్రభుత్వం సుముఖత చూపింది. ఈ స్థలాలను కేటాయించడంలో ఎదురైన చిన్న ఇబ్బందులను పరిష్కరించడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచనలతో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే, తుడ ఛైర్మన్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు.అయితే ఇప్పటివరకు ఉద్యోగుల ఇళ్లస్థలాలకు కేటాయించిన భూమిని అప్పగించక పోవడంతో, అవసరమైన పనులు కూడా ముందుకుసాగలేదు.

ప్రభుత్వం నుంచి స్థలం పూర్తిగా టిటిడికి స్వాధీనం పరిచినా తరువాత అభివృద్ధి నత్తనడకన ఉందని చెబుతున్నారు. ప్రస్తుతం టిటిడికి కేటాయించిన 300 ఎకరాల భూమిలో ఒక్కో ఉద్యోగికి 40 అంకణాలు కేటాయించినా 4,500 మంది వరకు ఉద్యోగులకు ప్లాటింగ్ గుర్తించే వీలుకలుగుతుంది. అయితే దాదాపు ఏడాది కావస్తున్నా తమ ఇళ్లస్థలాల కేటాయింపు విషయంపై ఆలస్యమవుతుండటంతో టిటిడి ఉద్యోగులు అంతర్మథనం చెందుతు ≫2

**ప్రపంచ దేశాల్లో 67.75 కోట్ల మందికి వైరస్**

**67.82 లక్షల మంది మృతి** 9లో

## ఆయన రూటే సెపరేటు!

### సివిల్ పంచాయితీల్లో ప్రమేయం?

### గంజాయి కేసులో స్వాధీనం చేసుకున్న కారులో షికార్లు

### వివాదంలో అనకాపల్లి డిఎస్పీ

### చర్యలకు సిద్ధమవుతున్న ఉన్నతాధికారులు



**విశాఖ క్రైం - ప్రభాతవార్త:** పోలీస్ శాఖలో ఆయన గారి రూటే సపరేటు.. తరచూ సివిల్ పంచాయితీల్లో మునుగుతూ తేలుతూ కనిపిస్తారు. ఆయన గారి పరిధిలో ఏ పోలీస్ స్టేషన్ కైనా సివిల్ కేసు వచ్చిందంటే సూపర్ వైజింగ్ పేరిట ప్రత్యక్షమై కాసులు కురిపించేలా కేసును మార్చడంలో ఆయన గారు దిట్టలా ఆరోపణలైతే ఎక్కువగానే ఉన్నాయి. తరచూ జరిపే సివిల్ పంచాయితీలన్నీ పక్కన పెడితే పలు కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను సైతం అయ్య గారు సొంతంగా వాడుకోవడం చర్చనీయాంసంగా మారింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న సదరు పోలీస్ అయ్యగారు ఎవరో కాదు అనకాపల్లి డిఎస్పీ సునీల్. తాజాగా గంజాయి కేసులో పట్టుబడిన కారులో డిఎస్పీ షికార్లు చేసినట్టు ఆరోపణలు చక్కర్లు కొడుతున్నాయి.

**ఆరోపణల్లో వాస్తవమెంత?**

అనకాపల్లి డిఎస్పీ సునీల్‌పై వచ్చిన ఆరోపణలపై వాస్తవం ఎంత ఉందో తెలియదు కానీ గంజాయి కేసులో పట్టుబడిన కారులో ≫2

# మాతృభాషను కచ్చితంగా నేర్చుకోవాలి..

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



**విజయవాడ,ఫిబ్రవరి12, ప్రభాతవార్త ప్రతినిధి:** మాతృభాషను ప్రతి ఒక్కరు కచ్చితంగా నేర్చుకోవాలని భారత పూర్వ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. మాతృభాషను ఎవరు విస్మరించకూడదని, అలాచేస్తే విపరిణామాలు చోటు చేసుకుంటాయన్నారు. పిల్లలకు తెలుగును తల్లిదండ్రులు తప్పని సరిగా నేర్పించామన్నారు. సామాజిక అవసరాలకు అనుగుణం ఇతర భాషల్లో అధ్యయనం మంచిదనేని,అయితే తల్లిభాషను వదిలిపెట్టడం మంచిది కాదన్నారు.విజయవాడలో మహాత్మాగాంధీ రోడ్డును ఎంజీరోడ్డుగా పిలవడం మన దౌర్భాగ్యమన్నారు. ఎంజీ రోడ్డును మహాత్మా గాంధీ రోడ్డుగానే పిలవాలని కోరుతున్నానన్నారు. ధర్మరక్షణ కోసం, మానసిక ప్రశాంతత, సంపూర్ణ ఆరోగ్యం కోసం పూర్వీకులు ఆలయాలు నిర్మించారన్నారు. సూర్యుడి వెలుతురును వినియోగించుకున్నన్నాళ్లు, మనం ఆరోగ్యంగా ఉంటామన్నారు. రాత్రి త్వరగా పడుకుని సూర్యోదయం వేళల్లో లేవాలని సూచించారు.

సెల్‌ఫోన్ అతిగా వినియోగిస్తే హెల్‌ఫోన్ అవుతుందన్నారు. సెల్‌ఫోన్‌ను పరిమితంగా మాత్రమే వాడాలన్నారు.విజయవాడ యనమలకుదురులోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయాన్ని వెంకయ్యనాయుడు సందర్శించి,స్వామివారికి పూజలు చేసారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. సనాతన సంప్రదాయక వ్యవస్థ మంచిజీవితానికి మార్గదర్శనం అన్నారు.నేటి సాయంత్రం ఆయన విజయవాడ పుస్తక మహోత్సవంలో గొల్లపూడి మారుతీరావు సాహిత్యవేదికపై సుప్రసిద్ధ కవి ముదిపర్తి కొండమాచార్యుల శతజయంతి సభ, మల్లంపల్లి సోమశేఖరశర్మ వ్యాససంకలనాల ఆవిష్కరణ సభలో పాల్గొన్నారు.

ఎమ్మెస్కో అధినేత విజయకుమార్ సభా నిర్వహణలో సాగిన ఈ సభకు ఐఎఎస్ అధికారి బుడితి రాజశేఖర్,కవి,సాహిత్యవేత్త వాడ్రేవు చిన వీరభద్రుడు, సుప్రసిద్ధ చరిత్రకారులు వకుళాభారణ రామకృష్ణ, ఎమ్మెస్కో సంపాదకులు డి.చంద్రశేఖర రెడ్డి ఆహ్వానితులుగా ఉన్నారు. విజయవాడలో 33వ పుస్తక ప్రదర్శనకు మంచి ఆదరణ లభిస్తోంది.

అయితే మహోత్సవానికి ఎంపిక చేసిన గ్రౌండ్ అధ్వాన్నంగా ఉండటంతో పుస్తక ప్రియులు ఇబ్బంది పడుతున్నారు.



సోమవారం గడప,గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు

# ఇక 'మా భవిష్యత్తు నువ్వు జగన్'

≫ సరిగ్గా పనిచేయని శాసనసభ్యుల వివరాలు వెల్లడించారు. ఇంకా 14నెలలు గడువుంది. కష్టపడండి ప్రయోజనం ఉంటుందని హితవు పలికారు.ఏం చేయలేదని,అడగటం సహజం, మనం చేసినవి, చేయబో తున్నవి చెబుదామని వ్యాఖ్యానించారు. మనంప్రజలపైన, వాళ్ళ మనపైన నమ్మకం పెట్టుకున్నామన్నారు. మనం పనిచేసి అడుగుతున్నాం, చేస్తున్నాం కాబట్టి ఇంకా మంచి చేయండని అడుగుతున్నారు.దేశ చరిత్రలోనే సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ వాటి ఫలితాలపైన ఆరా తీస్తూ అందరికి అందుబాటులోకి తీసుకుని వస్తుందన్నారు.గడప,గడపకు వెళ్లకుండా సాకులు చెప్పకండి. అధికారులపై దూషణలకు దిగుతూ మన అసమర్థతను చాటుకోవడం ఎంత వరకు సరైనదో ఆలోచించండన్నారు.అటువంటి ఎంఎల్ఏలు తమ పనితీరు మార్చుకోవాలన్నారు. నిర్లక్ష్యం అస్సలువద్దన్నారు. ఇప్పటికైనా అప్రమత్తమయితే మంచి ఫలితా లుంటాయన్నారు. మార్చి 18 నుంచి మనం ప్రారంభించే మా భవిష్యత్తు నువ్వు జగన్ కార్యక్రమంలో చేపట్టాలని అంశాలు,పార్టీ కార్యకర్తల అనుసరించాల్సిన వ్యూహాలపై అంతర్గత ఆదేశాలను సిఎం జగన్ ఈ సమావేశంలో జారీ చేసారు.ఇప్పటి వరకు 93శాతం మంది గృహసారథులను, కన్వీనర్లు నియమించుకున్నా మన్నారు. మిగిలిన వాళ్లను వీలైనంత త్వరగా నియమించాలన్నారు.రాష్ట్రంలో మనం 175 స్థానాలను వచ్చే ఎన్నికల్లో గెలవాలన్నారు.మనం కలిసి పనిచేస్తే,ఇగోలకు పోకుండా ఉంటే మనం అన్ని సీట్లు గెలిచి తీరతా మన్నారు.విపక్షాలు విశ్వతంగా వ్యవహరిస్తాయి,విషప్రచారాలు చేస్తాయన్నారు. వాటికి మనం ఎదురు వెళ్లాలన్నారు.మనం కుట్రల్ని చెప్పం.కార్యకర్తలతో ఉంటాం,ఇక మనం ప్రజలను విశ్వసిస్తున్నాం,వారు మనతో ఉంటారన్నారు.గత ప్రభుత్వం అన్నింటా విఫలమైంది.ఈ విషయాన్ని మనం ప్రజలకు గడప,గడపలో వివరించాలన్నారు.రాష్ట్రంలో పార్టీపరంగా మనం నిర్మాణాత్మకంగా వ్యవహరిస్తున్నామన్నారు. ఇప్పటికి 5లక్షల మంది గృహసారథులను నియమించుకున్నామన్నారు. ఫిబ్రవరి16లోగా అక్కడక్కడ మిగిలి నవి పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలో 365 మండలాల్లో మొదటి విడత గ్రామ సారథుల శిక్షణ పూర్తయిం దని,రెండవ విడత ఈనెల 14 నుంచి ప్రారంభమగుతుందన్నారు. ఫిబ్రవరి19 వరకు ఇవి నడుస్తాయన్నారు.మండలాల వారిగా జరిగే ఈ శిక్షణా కార్యక్రమాల్లో ఎంఎల్ఏలు విధిగా పాల్గొనాలన్నారు.ఆ తరువాత సచివాలయాల కన్వీనర్లు,గృహసారథులను డోర్‌టుడోర్ క్యాంపెయిన్ చేయాలన్నారు.గత ప్రభుత్వం కన్నా మనం ప్రభుత్వం అందించిన మెరుగైన పాలనా విధానాలను ప్రజలకు వివరించాలన్నారు.ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్లు ప్రచారం, ప్రచారంచేసే కొన్ని మాధ్యమాలను తిప్పి కొడదామన్నారు. ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ల నియోజకవర్గాలకు అయిదు జిల్లాల్లో ఎంఎల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి.ఆయా జిల్లాల ప్రజాప్రతినిధులు,మంత్రులు సంఘటితంగా. వ్యూహత్మకంగా వ్యవహరించి అన్ని స్థానాలు గెలుచుకోవాలన్నారు. సిఎం జగన్ ఈసమావేశం ఆరంభంలో ప్రాంగణంలో వున్న దివంగత వైఎస్సార్ విగ్ర హానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సమావేశంలో సీఎం జగన్ చలోక్తులు విసురుతూ,ప్రజా ప్రతినిధులను ఉత్తేజపరుస్తూ మాట్లాడారు. పనితీరు సరిగ్గాలేని ఎంఎల్ఏ జాబితాను ఆయన ఈ సమా వేశంలో చదివినా,వారిని ఎలా తమ పని మెరుగుపర్చుకోవాలో వివరించారు.మనం జనంతో మమేకమైన వారం, వారి మధ్య నుంచే వచ్చాం,వారితోనే ఉంటాం,మళ్లీ విజయం సాధిస్తామనే దీమాను వ్యక్తం చేసారు.

# ఆసియాలోనే అతిపెద్ద ఎయిర్‌షో

**బెంగళూరు, ఫిబ్రవరి 13:** కర్ణాటకలో జరుగుతున్న లోహ విహంగాల ఆకర్షణీయమైన ప్రదర్శన 'ఏరో ఇండియా–2023'ను ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం ఉదయం ప్రారంభించారు. ఐదు రోజుల పాటు అంటే 17వ తేదీ వరకు యలహంక వైమానిక స్థావరంలో దేశ విదేశాలకు చెందిన యుద్ధ, పౌర విమానాలు, హెలికాప్టర్లు కొలువు తీరబోతున్నాయి. ఇది ఆసియాలోనే అతిపెద్ద ఎయిర్ షో కావడం విశేషం. రక్షణ శాఖ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఏరో ఇండియాను ఆర్భాటంగా నిర్వహిస్తోంది. ఈ ఎయిర్‌షోను ప్రారంభించేందుకు మోడీ ఆదివారం రాత్రే మోడీ బెంగళూరుకు చేరుకున్నారు. ఆయనకు సిఎం బసవరాజ్ బొమ్మై తదితరులు ఘన స్వాగతం పలికారు. ఈ షోను ప్రారంభించిన అనంతరం పలు విమానాల విన్యాసాలను ఆయన తిలకించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజు బొమ్మై తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ, ఈ ప్రదర్శన ఎన్నో అవకాశాలను రన్‌వేగా నిలుస్తుందన్నారు. 'నవ భారత సామర్థ్యాలను చాటిచెప్పేందుకు బెంగళూరు గగనతలం వేదికైంది. ఏరో ఇండియా మన బలాన్ని, సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తోంది. ఇది కేవలం ప్రదర్శన మాత్రమే కాదు. మన ఆత్మవిశ్వాసానికి ప్రతీక. ఈ రోజు దాదాపు 100 దేశాలు మన ప్రదర్శనలో పాల్గొంటున్నాయంటే, భారత్‌పై ఈ ప్రపంచం ఎంత విశ్వాసాన్ని ఉంచిందో స్పష్టమవుతోంది. ఇప్పుడు విదేశీ రక్షణ రంగ ఉత్పత్తులకు మన దేశం కేవలం మార్కెట్ మాత్రమే కాదు, ఎన్నో దేశాలకు బలమైన రక్షణ భాగస్వామిగా మారింది. ప్రపంచంలోనే అతిపెద్ద రక్షణ రంగ ఎగుమతిదారుగా ఎదిగే దిశగా భారత్ ముందడుగు వేస్తోంది అని మోడీ వెల్లడించారు.

**సందర్శకులకు అనుమతి**

కరోనా కారణంతో 2021లో జరిగిన గత వైమానిక ప్రదర్శనలో సందర్శకులకు అవకాశం కల్పించలేదు. ఈ సారి ఎలాంటి ఆటంకాలు లేకపోవడంతో రిహార్సల్స్‌కు కూడా భారీగా జనం వచ్చారు. 16,17 తేదీల్లో ప్రదర్శనను సాధారణ ప్రజానీకం సందర్శించవచ్చు. విమానాల విన్యాసాలు ఉదయం 10 గంటలకు, మధ్యాహ్నం 2 గంటలకు చొప్పున రోజుకు రెండుసార్లు జరుగుతాయి. ప్రదర్శనలో ప్రపంచంలోని పలు దేశాల వైమానిక సంస్థలు, వాయుసేన విమానాలు పాల్గొంటాయి. హెలికాప్టర్లు, విమానాలు, రక్షణ రంగ పరికరాల తయారీ కంపెనీలు తరలివచ్చాయి. నూతన రక్షణ రంగ వస్తువు పై ప్రదర్శన కుతూహలం కలిగించ నుంది. ఈ ఐదు రోజులూ సమావేశాలు, విమానాల కొనుగోలు ఒప్పందాలు జరుగనున్నాయి. సందర్శకుల కోసం ఫుడ్ కోర్టులను ఏర్పాటు చేశారు. నగరం నలుమూలల నుంచి యలహంకకు బిఎంటిసి ప్రత్యేక



యలహంకలో వినూత్న ఎయిర్‌షోను తిలకిస్తున్న ప్రధాని మోడీ

బస్సులు నడపనుంది. ఈ యేడాది రికార్డుస్థాయిలో 98 దేశాలు ఈ ప్రదర్శనలో పాల్గొంటున్నాయి. 809 రక్షణ, వైమానిక రంగ ప్రదర్శనకారులు తమ విన్యాసాలను ప్రదర్శించనున్నారు. భారతీయ, విదేశీ రక్షణ రంగ సంస్థలు ఈ ప్రదర్శనలో భారీ ప్రదర్శనకారుల విభాగంలో తమ ఉత్పత్తులను ప్రదర్శించ నున్నారు. వీటిల్లో ఎయిర్‌బస్, బోయింగ్, లాక్హీడ్ మార్టిన్, ఇజ్రాయెల్ ఏరోస్పేస్, బ్రహ్మోస్ ఏరోస్పేస్, ఆర్మీ, ఏవియేషన్, హెచ్‌సి రోబోటిక్స్, సాబ్, సఫ్రాన్, రోల్స్ రాయిస్, ఎల్అండ్‌టి, భారత్ ఫోర్జ్ లిమిటెడ్, హెచ్ఎఎల్, బిఇఎల్, బిడిఎల్, డిఇఎంఎల్ వంటి సంస్థలున్నాయి. ఈ ఎయిర్‌షోలో భాగంగా భారత్; విదేశీ రక్షణ కంపెనీల మధ్య రూ.75 వేల కోట్ల విలువైన 251 ఒప్పందాలు జరగనున్నట్లు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. కాగా 2019 ఏరో ఇండియాలో రెండు సూర్యకిరణ్ విమానాలు ఆకాశంలో ఢీకొట్టుకుని కూలిపోగా పైలట్లు గాయపడ్డారు. మరుసటి రోజు పార్కింగ్, ప్రదేశంలో మంటలు చెలరేగి వందకుపైగా కార్లు బూడిదగా మారాయి. ఈ సారి అటువంటి విపత్తులు సంభవించకుండా పకడ్బంధీ ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

# కేంద్రంపై పోరాటానికి ఉమ్మడి వ్యూహం కోసం
# 14 ప్రతిపక్షాల నేతలు సమావేశం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** పార్లమెంట్‌లోని 14 ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతలు సోమవారం సమావేశమ య్యారు. పార్లమెంట్ ఉభయసభల్లో వ్యూహాత్మకంగా కేంద్ర ప్రభుత్వంపై పోరాడేందుకు ఐక్యంగా వ్యవహరిం చాలని నిర్ణయించే దిశగా ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. రాజ్యసభలో కాంగ్రెస్ పక్షం నేతయైన మల్లికార్జున్‌ఖర్గే చాంబర్‌లో ప్రతిపక్ష నేతల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్, ఆర్‌జెడి, డిఎంకె, ఎన్‌సిపి, జెడియు, ఆప్, వామపక్ష పార్టీల నేతలు పాల్గొన్నట్లు అధికారికవర్గాలు తెలి పాయి. అదానీ గ్రూప్‌పై వచ్చిన ఆరోపణల విషయంలో సంయుక్త పార్లమెంటరీ కమిటీతో దర్యాప్తు జరిపిం చాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే.

## తాడేపల్లిలో అంధ బాలిక హత్య ఘటనపై
# సిఎం జగన్ స్పందన
## హతురాలి కుటుంబానికి రూ.10లక్షల ఆర్థిక సాయం

**విజయవాడ,ఫిబ్రవరి13,ప్రభాతవార్త ప్రతినిధి:** తాడేపల్లిలో అంధబాలిక హత్యపై సిఎం జగన్ తీవ్రంగా స్పందించారు. హతురాలి కుటుంబానికి రూ.10లక్షల ఆర్థిక సాయాన్నిప్రకటించారు. ఒక అంధ బాలిక పట్లగా నిర్ధాక్షిణ్యంగా వ్యవహరించిన ఘటనపై విచారణ త్వరిగతిన జరగాలన్నారు. నిందితునిపై దిశ పరిధిలో కఠిన చర్యలు తీసుకో వాలని ఆదేశించారు.బాలికపట్ల ముందురోజు అనుచితంగా వ్యవహరించిన అంశంపై పోలీసు స్పందించని విషయాన్ని సీఎం జగన్ సీరియస్‌గా తీసుకున్నారు.అక్కడి పోలీసులు ఎందుకు నిఘా చర్యల విషయంలో విఫలమవుతుందనే అంశంపై శాఖ పరమైన విచారణ జరగాలని సిఎం జగన్ ఆదేశించారు.

# సిఎం జగన్‌ను కలుసుకున్న
# ఆస్ట్రేలియా ఎంపిలు



సోమవారం సిఎం జగన్‌ను కలుసుకున్న ఆస్ట్రేలియా ఎంపీలు

**విజయవాడ,ఫిబ్రవరి13,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో వాణిజ్య విధానాలు,ఇతర దేశాలతో దౌత్య సంబంధాలపై రాష్ట్రంలో ఆస్ట్రేలియాకు చెందిన ఎంపీల బృందం పర్యటించింది,ఎపిలో వాణిజ్య విధానాలపై ఆసక్తిని వ్యక్తం చేస్తూ ఈ విషయంలో ఎపి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అభినం దించింది.ఈ పర్యటనల్లో భాగంగా ఆస్ట్రేలియాకు చెందిన విక్టోరియా స్టేట్‌కు చెందిన లేబర్‌పార్టీ ఎంపిలు సిఎం జగన్‌ను కలిసారు. వీరిలో లేజిస్లే టివ్ కౌన్సిల్ ప్రభుత్వ విప్.లెజిస్టేటివ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ ఉన్నారు.వీరు సిఎం జగన్ తమ పర్యటనల్లో భాగంగా సోమవారం తాడేపల్లిలోని ఆయన కార్యాలయంలో కలుసుకున్నారు. ఎనర్జీ, విద్య, నైపుణ్యాభివృద్ధి రంగాలపై సిఎం జగన్ ప్రభుత్వం చూపిస్తున్న చొరవనుఈ సందర్భంగా వారు సిఎం జగన్ ఎదుట ప్రస్తావించి, ప్రశంసిం చారు.పవన విద్యుత్తు,సౌరశక్తి రంగాల కింద ఎపి ప్రభత్వం కార్యకలపాలు ఆసక్తికరంగా ఉన్నాయని సిఎం జగన్‌ను కలిసిన తరువాత మీడియాతో ఆస్ట్రేలియా లేజిస్లేటివ్ కౌన్సిల్ ప్రభుత్వ విప్‌లీటర్మ లీస్ తెలిపారు. ఎపి ప్రభుత్వానికి ఆయా రంగాల్లో తమ సహకం ఉంటుందని తెలిపారు.ఆస్ట్రేలియా ఎంపీలను రాష్ట్ర ప్రభుత్వం తరపున సిఎం జగన్ ఘనంగా సత్కరించారు.

# గవర్నర్ బిశ్వభూషణ్

≫ కున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ బిశ్వభూణ్ హరిచందన్ నివాసగృహం వద్ద రాజ్‌భవన్ అధికారులు సూర్యప్రకాశ్,నారాయణస్వామి ఇతర సిబ్బంది నుంచి సిఎం జగన్ దంపతులు ఘన స్వాగతం లభించింది.ఉభయ కుశలోపరి అనంతరం గవర్నర్ బిశ్వభూణ్ హరిచందన్‌తో సిఎం జగన్ బేటీ అయ్యారు. హుందాతనంతో ఆయన రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. పరిపాలనా వ్యవస్థలో తాను నూతనంగా అడుగులు పెట్టిన నేపథ్యంలో గవర్నర్ బిశ్వభూణ్ హరిచందన్ అందించి సహకారం ఎన్నటికి మరువలేనివన్నారు.రాష్ట్రానికి గవర్నర్ బిశ్వభూణ్ అందించన సేవలు రాజకీయాల్లోను, పాలనవ్యవస్థకు ఒక గుర్తింపును తీసుకుని వచ్చాయన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు రాజ్యాంగానికి వన్నె తెచ్చారన్నారు. ప్రజలతో దగ్గరగా సంబంధ బంధావ్యాలు కలిగివున్నారన్నారు.గవర్నర్ బిశ్వభూణ్ హరిచందన్ తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచివుంటారన్నారు. ఆయన వెళ్లవలసి రావడం ప్రజాస్వామ్య సంప్రదాయ రీత్యా బాధాకరమైనా,దేశంలోని మరో రాష్ట్రానికి గవర్నర్ బిశ్వభూణ్ హరిచందన్ విశిష్ట సెవలందుతాయన్నారు. అక్కడికి ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.గవర్నర్ బిశ్వభూణ్ హరిచందన్‌తో మాట్లాడే సందర్భంలో సిఎం జగన్ భావోద్వేగానికి గురైనట్లు సమాచారం. ప్రభుత్వానికి,గవర్నర్ నడుమ అవగాహనతో కూడిన సంబంధాలు ఉంటే ప్రజాస్వామ్యవ్యవస్థలో ఎటువంటి ఫలితాలు సాధించవచ్చునో గవర్నర్ బిశ్వభూణ్ హరిచందన్ నిరూపించారన్నారు. సిఎం జగన్,ఆయన శ్రీమతి భారతీలు గవర్నర్ బిశ్వభూణ్ హరిచందన్, సుప్రవ దంపతులను సముచితరీతిన సత్కరించి. జ్ఞాపికలను, నూతన వస్త్రాలను అందజేసారు. గవర్నర్ బిశ్వభూణ్ హరిచందన్ దంపతులు సిఎం జగన్ దంపతులను సత్కరించి జ్ఞాపికలను ఇచ్చారు.సిఎం జగన్ తన పట్ల చూపిన ఆపాయ్యత,అనురాగాల పట్ల గవర్నర్ బిశ్వభూణ్ హరిచందన్ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.అవినీతి,పారదర్శకత్తో కూడిన పాలనా వ్యవస్థను ఏర్పాటు చేయాలన్న లక్ష్యంలో ఆత్మస్థయిర్యం, నిబ్బరత్తో ముందుకు సాగిపోవాలని ఉద్బోదించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో విశ్వసనీయతే రాణింపు దోహదం చేస్తుందని వ్యాఖ్యానించారు.

# అంధయువతి దారుణ హత్య

≫ మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ ప్రకటించారు. యువతిని దారుణ హత్యచేసిన నిందితునిపై అతనికి సహకరించిన వారిపై చర్యలు కోరుతూ విజయవాడ ప్రభుత్వాస్పత్రి మార్చురీ దగ్గర కొద్దిసేపు మహిళా సంఘాలు ఆందోళన చేసాయి.ఎన్టీఆర్ కట్ట ప్రాంతంలో నివశించే తల్లిదండ్రులతో కలిసి నివసిస్తున్న అంధయువతి (17)ని అదే గ్రామానికి చెందిన యువకుడు రాజు గంజాయి మత్తులో నిన్న ఇంట్లోకి చొరబడి అనుచితంగా ప్రవర్తించాడు.అతని చేష్టలతో కుంగిపోయిన యువతి ఆమె తల్లిదండ్రులకు ఫిర్యాదు చేయడంతో తీవ్రంగా మందలించారు. రాజు ఈ విషయంలో తనకు ఎటువంటి చెడు ఉద్దేశంలేదని, మత్తులో తొందరపడ్డానని పెద్దల ఎదుట ప్రాదేయపడ్డాడు. తనను క్షమించాలని కోరాడు.దీంతో అంతా సమసి పోయిందని భావించారు.అతనిపైకేసు పెట్టేందుకు యువతి తల్లి భావించినా, పెద్దలు నచ్చచెప్పారు. ఈ నేపథ్యంలో రాజు జరిగిన ఘటనతో యువతిపై కక్ష పెంచుకుని,తిరిగి ఈ రోజు ఎవ్వరు లేని సమయంలో అంధయువతిపై కత్తితో దాడిచేసి గాయపరిచాడు.ఆమె గొంతు కోసాడు.ఈ క్రమంలో ఆమె వేసిన కేకలకు చుట్టుపక్కల వారు రావడంతో పారిపోయాడు. యువతిని సమీప ప్రజలు విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మరణించింది.ఈ ఘటనలో నిందితుడు గంజాయి మత్తులోనే హత్యకు పాల్పడినట్లు సమాచారం.అతనిపై గతంలోను పలు కేసులున్నట్లు చెబుతున్నారు.పూర్తి నేరచరిత్ర వున్న అతన్ని తొలిరోజు ఘటనలో రాజీపెట్టిన వ్యక్తులే హత్యకు ప్రోత్సహించారని హతురాలి తరపు బంధువులు,కట్ట ప్రాంత వాసులు ఆరోపిస్తున్నారు. ఈ పరిణామాల నడుమ నిందితుడు హత్య చేసిన తరువాత డీఎస్పీ ఎదుట లొంగిపోయినట్లు సమాచారం. ఈ ఘటనపట్ల స్థానిక ప్రజలు ఆందోళనకు దిగారు.నిందితుడిని అరెస్ట్ చేసి శిక్షించాలని, తాడేపల్లి ఎన్టీఆర్ కట్ట సెంటరులో గంజాయి సేవించే వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు.ఈ హత్యోందతం తెలియడంతోనే ఎపి మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ విజయవాడ మార్చురీకి చేరుకున్నారు.అక్కడ వున్న హతురాలి తల్లిని ఆమె పరామర్శించారు.ఆమె తల్లిని ఓదార్చారు.అత్యంత పాశవికంగా ఈ ఘటనకు పాల్పడిన రాక్షసుడిలాంటి యువకునిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.హతురాలి కుటుంబాన్ని మహిళా కమీషన్‌పరంగాను, ప్రభుత్వం ద్వారా ఆదుకుంటామని వెల్లడించారు.ఆమె హతురాలి కుటుంబంతో మాట్లాడుతుంటే కొందరు మహిళా సంఘాల నాయకులు నినాదాలు చేయగా,జరిగింది దారుణమైన హత్య ,దీనిలో నిందితులను వదిలేది లేదని పద్మ గట్టిగా చెప్పారు.బాధలో ఉన్న కుటుంబానికి అండగా ఉండండి రాజకీయాలు చేయవద్దని హితవు చెప్పారు.

## వారం - వర్జ్యం

14-2-2023 మంగళవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
మాఘ మాసం, కృష్ణ పక్షం, కార్తి ధనిష్ఠ
నవమి రా.02-35; అనూరాధ రా.09-33
వర్జ్యం రా.02-54 ల 04-25
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 – 11-36

## వార్తాఫలం

**మేషం:** స్త్రీలకు స్థిరాస్తి యోగం. వాహన రుణాలు తీరుస్తారు. చర్చలు వాయిదా.

**వృషభం:** సాహస నిర్ణయాలు అమలు. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**మిథునం:** సామాన్య ధన లాభాలుంటాయి. కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.

**కర్కాటకం:** ధార్మిక చింతన అలవడు తుంది. విలువైన వస్తువులు కొనుగోలు.

**సింహం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. అకారణంగా మనోవేదనకు లోనవుతారు.

**కన్య:** శత్రువులు మిత్రులవుతారు. నూతన వ్యక్తులతో పరిచయం. రుణాలు తీరుస్తారు.

**తుల:** ఆకస్మిక ప్రయాణ సూచనలున్నాయి. వృథా ఖర్చులను నియంత్రించలేరు.

**వృశ్చికం:** భాగస్వామ్య వ్యాపారులకు సామాన్యం. రాజీ ధోరణి అలవడుతుంది.

**ధనుస్సు:** విద్యార్థులకు శుభ యోగం. ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి.

**మకరం:** ఉద్యోగులకు పనివత్తిడి అధికం. ప్రముఖులను కలుసుకుంటారు.

**కుంభం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. ఉత్సాహంగా గడుపుతారు. గృహ ప్రాప్తి.

**మీనం:** వృత్తి వ్యాపారస్తులకు లాభాలుం టాయి. కుటుంబంలో స్వల్ప తగాదాలు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:13/02/23

DAY - SINGAM SERIES Dr No:174
1st Prize Rs.100000/- 786725
2nd Prize Rs.7000/- 79188
3rd Prize Rs.3500/-
08235 21864 29792 56577 64132
71508 73695 81570 94585 97279
4th Prize Rs.200/-
1075 1172 1251 1517 1712 6916 6959
8653 8934 9275
5th Prize Rs.100/-
0698 0753 1214 3254 3794 5918 7049
8225 8317 9822
6th Prize Rs.50/-
0001 0826 3113 4196 6020 6940 9098
0082 0907 3193 4204 6114 6947 9214
0193 1037 3285 4442 6132 7115 9305
0221 1219 3294 4523 6198 7562 9340
0283 1227 3305 4552 6289 7856 9425
0286 1228 3449 4635 6394 8010 9514
0322 1351 3506 4726 6417 8033 9672
0336 1503 3681 4821 6554 8040 9823
0344 1693 3800 4844 6737 8140 9877
0364 1843 3818 4845 6795 8275 9926
0413 2819 3826 5204 6827 8492
0448 2858 3893 5564 6890 8562
0475 3019 3920 5650 6904 8900
0508 3025 4046 5942 6908 9037
0818 3097 4097 5980 6931 9056

DAY - KUIL SERIES Dr No:174
1st Prize Rs.100000/- 473752
2nd Prize Rs.7000/- 90917
3rd Prize Rs.3500/-
01361 13969 16329 16411 27491
28028 66502 78619 89717 91835
4th Prize Rs.200/-
2241 4378 4395 4427 6741 6862 7944
8117 8953 9496
5th Prize Rs.100/-
0411 0872 0948 2249 3291 3421 3601
5862 6617 7812
6th Prize Rs.50/-
0119 2175 3745 5145 6260 7476 8829
0271 2218 3810 5270 6267 7575 8846
0376 2340 3823 5326 6299 7684 8926
0410 2352 4034 5587 6432 7718 8989
0420 2701 4277 5593 6503 7738 8998
0469 2738 4319 5621 6570 7742 9039
0641 2753 4321 5744 6601 7780 9757
0786 2773 4323 5827 6644 8179 9774
0897 2784 4359 5897 6984 8242 9798
0938 2817 4459 5913 7008 8336 9986
0990 2978 4616 5967 7189 8371
1215 3347 4670 6144 7240 8575
1311 3443 4994 6199 7278 8584
1591 3566 5101 6232 7292 8757
1892 3663 5137 6244 7394 8806

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:13/02/23

DAY - ROSA SERIES Dr No:174
1st Prize Rs.100000/- 126418
2nd Prize Rs.7000/- 43789
3rd Prize Rs.3500/-
07057 09892 31727 34266 40674
41945 50610 73424 76278 97650
4th Prize Rs.200/-
3369 3659 3817 6837 7287 7379 8813
9371 9579 9809
5th Prize Rs.100/-
0339 1501 1724 1969 2255 4066 4104
4927 8673 9664
6th Prize Rs.50/-
0049 2577 3766 5242 6033 7296 9023
0088 2604 3793 5245 6147 7468 9087
0178 2627 3813 5286 6225 7552 9160
0275 2642 3909 5290 6303 7570 9358
0281 2684 4151 5425 6316 7628 9417
0323 2740 4370 5498 6389 7775 9677
0425 2880 4501 5610 6423 7910 9748
0558 2901 4599 5628 6612 7939 9817
0696 3016 4638 5639 6619 8294 9886
0985 3195 4745 5677 6654 8300 9997
1219 3224 4895 5738 6704 8448
1256 3236 5060 5784 6808 8625
1389 3355 5183 5853 6944 8632
1874 3418 5237 5886 7060 8719
1974 3677 5241 6017 7158 8847

DAY - DEAR SERIES Dr No:174
1st Prize Rs.100000/- 536184
2nd Prize Rs.7000/- 21648
3rd Prize Rs.3500/-
12249 18953 22541 46468 47164
65472 69597 71838 78690 93557
4th Prize Rs.200/-
0309 0420 0912 0921 3057 3252 3711
7339 8483 8717
5th Prize Rs.100/-
1271 1554 2692 2848 3971 5239 5672
5739 8036 8565
6th Prize Rs.50/-
0088 1486 2567 4148 6211 7648 8394
0115 1627 2815 4390 6349 7675 8460
0128 1662 2861 4949 6406 7741 8540
0239 1710 3085 4960 6547 7797 8583
0259 1777 3093 5029 6701 7828 8585
0293 1780 3134 5037 6720 8058 8603
0325 1872 3155 5043 6818 8085 8765
0327 1964 3180 5155 6825 8120 8929
0370 2068 3507 5208 6869 8121 9107
0466 2223 3724 5294 6975 8152 9309
0545 2303 3936 5343 7005 8246
0856 2364 3938 5571 7130 8267
1005 2404 3972 5778 7527 8271
1083 2406 4004 5971 7534 8341
1111 2499 4126 6155 7596 8377

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:13/02/23

DAY - THANGAM SERIES Dr No:174
1st Prize Rs.100000/- 887591
2nd Prize Rs.7000/- 41349
3rd Prize Rs.3500/-
00119 07094 07529 17465 18045
29122 44778 52027 68589 79745
4th Prize Rs.200/-
1164 1812 2545 4849 4953 5685 8072
8486 8949 9811
5th Prize Rs.100/-
0050 1084 1633 3764 4026 4699 4824
5665 6947 8341
6th Prize Rs.50/-
0068 2264 3882 5301 6682 8457 9598
0118 2450 3966 5348 7176 8488 9614
0225 2661 3972 5376 7547 8528 9622
0653 2685 4090 5417 7643 8573 9688
0763 2880 4269 5597 7803 8611 9739
0778 2936 4283 5628 7822 8613 9793
0963 2975 4301 5814 7893 8824 9824
1247 3024 4487 5821 7899 8841 9837
1347 3037 4717 5850 7900 8944 9952
1393 3067 4776 6072 8035 8965 9971
1511 3381 4873 6131 8046 8988
1572 3495 4917 6206 8144 9098
1869 3730 5006 6460 8178 9114
2215 3762 5093 6546 8277 9286
2248 3770 5120 6661 8405 9292

DAY - VAIRAM SERIES Dr No:33
1st Prize Rs.50000/- 275639
2nd Prize Rs.7000/- 45630
3rd Prize Rs.3500/-
20012 25684 33234 53642 53991
54845 65664 80344 81671 93652
4th Prize Rs.200/-
0142 0881 1200 1581 1784 4466 4625
5769 6113 9914
5th Prize Rs.100/-
0506 2128 2958 3705 4933 5324 5549
6996 7039 8669
6th Prize Rs.50/-
0294 1707 4348 5296 6782 8150 9293
0353 2121 4448 5316 6979 8206 9402
0443 2454 4519 5534 7027 8255 9542
0460 2567 4580 5550 7041 8267 9557
0521 2697 4607 5649 7185 8403 9702
0744 2953 4738 5657 7229 8483 9766
0882 3059 4881 5661 7426 8509 9852
0910 3305 4919 5711 7428 8815 9898
0957 3472 5015 5748 7510 8934 9929
1243 3798 5072 5752 7722 8991 9989
1246 3948 5082 5850 7739 9001
1320 3950 5109 6404 7768 9009
1339 4110 5163 6535 7932 9016
1497 4157 5187 6565 7965 9088
1557 4230 5268 6651 7968 9263

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:13/02/23

DAY - NALLANERAM SERIES Dr No:174
1st Prize Rs.50000/- 751406
2nd Prize Rs.7000/- 72428
3rd Prize Rs.3500/-
18074 30730 35670 44489 46124
49059 52036 69394 70765 93642
4th Prize Rs.200/-
0132 0728 3456 5047 5337 7361 7789
8077 8478 9816
5th Prize Rs.100/-
0264 0328 1200 2906 4801 5311 5435
6824 7730 8299
6th Prize Rs.50/-
0098 1279 2818 4104 5362 7499 8649
0119 1311 2820 4147 5381 7563 8798
0161 1415 2932 4211 5464 7676 9071
0284 1472 3086 4465 5728 7736 9350
0311 1689 3198 4476 5851 7805 9428
0318 1837 3257 4485 5895 7914 9527
0388 2084 3320 4500 5958 7951 9662
0461 2143 3329 4699 6295 8173 9827
0571 2248 3362 4734 6438 8223 9882
0682 2296 3387 4781 6596 8310 9912
0815 2379 3410 4874 6699 8357
0969 2408 3507 4923 6971 8387
1105 2503 3838 4997 7132 8390
1206 2716 3869 5081 7197 8501
1229 2784 3952 5279 7413 8542

DAY - MANI SERIES Dr No:33
1st Prize Rs.50000/- 687897
2nd Prize Rs.7000/- 67483
3rd Prize Rs.3500/-
01628 07399 52004 52125 57419
65081 65968 67205 84155 84822
4th Prize Rs.200/-
2525 4615 5195 5366 6466 6721 7684
8282 8516 9515
5th Prize Rs.100/-
0375 1618 1657 1860 5544 6163 7031
7333 8203 8599
6th Prize Rs.50/-
0086 1257 2411 3845 5347 6760 8714
0279 1338 2460 3867 5524 6840 8743
0394 1436 2468 4185 5549 6884 8843
0528 1465 2512 4202 5851 7082 9263
0552 1579 2526 4417 5949 7477 9307
0833 1729 2664 4430 5980 7536 9336
0881 1792 2706 4466 5997 7650 9339
0952 1837 2791 4556 6335 7678 9417
1009 1878 2827 4770 6348 8081 9604
1055 1885 2953 4845 6384 8216 9657
1061 1955 3008 4955 6597 8320
1086 1993 3100 5226 6681 8399
1124 2052 3109 5257 6711 8473
1193 2080 3257 5276 6717 8564
1255 2221 3714 5314 6723 8582

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:13/02/23

DAY - KUMARAN SERIES Dr No:174
1st Prize Rs.50000/- 135675
2nd Prize Rs.7000/- 24476
3rd Prize Rs.3500/-
35793 37067 40017 72772 75541
79335 82132 91561 94004 95628
4th Prize Rs.200/-
2367 3855 4549 4988 6671 6970 8489
8609 8989 9989
5th Prize Rs.100/-
2432 3373 3910 3969 4857 5816 6074
7208 8094 8451
6th Prize Rs.50/-
0003 1769 2570 4523 5794 6963 8718
0299 1776 2604 4535 5871 6991 8779
0399 1923 2707 4594 5893 7005 8849
0441 1928 2792 4732 6436 7298 8935
0712 1933 3005 4813 6667 7507 9074
0715 1998 3147 4833 6685 7564 9078
0937 2046 3153 4893 6693 8081 9196
1129 2047 3156 4974 6706 8167 9460
1178 2058 3255 5164 6719 8196 9571
1454 2077 3259 5231 6724 8240 9714
1528 2101 3529 5315 6738 8345
1597 2113 3584 5464 6780 8349
1607 2536 4266 5551 6827 8524
1716 2543 4457 5636 6866 8579
1745 2551 4499 5710 6909 8622

DAY - VISHNU SERIES Dr No:174
1st Prize Rs.50000/- 847720
2nd Prize Rs.7000/- 37632
3rd Prize Rs.3500/-
03291 06228 36888 42966 67801
77323 82948 83096 92706 99461
4th Prize Rs.200/-
0201 0441 1150 1298 7145 7312 8236
8416 9451 9837
5th Prize Rs.100/-
1346 2254 2412 3045 5530 5638 6037
6348 8539 8918
6th Prize Rs.50/-
0001 1738 3158 4622 5896 7389 8785
0067 1771 3349 4739 5966 7419 8920
0082 1804 3392 4803 5998 7479 8993
0212 1901 3403 4941 6250 7598 9232
0307 1948 3428 5063 6276 7630 9368
0386 2025 3511 5228 6302 7686 9539
0588 2079 3544 5283 6354 7867 9546
0664 2171 3615 5374 6545 7883 9864
0831 2178 4113 5409 6758 8002 9929
1034 2384 4220 5534 6765 8149 9938
1154 2444 4222 5575 6874 8186
1262 2564 4251 5757 6994 8361
1500 2694 4359 5804 7103 8454
1516 2777 4509 5885 7223 8608
1593 2990 4605 5889 7280 8654

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:13/02/23

DAY - SWARNALAXMI SERIES Dr No:174
1st Prize Rs.50000/- 527333
2nd Prize Rs.7000/- 62674
3rd Prize Rs.3500/-
16205 16706 27640 38831 49407
62131 73324 73914 84544 95438
4th Prize Rs.200/-
0294 1615 2675 2905 5870 6245 7042
7986 8669 8803
5th Prize Rs.100/-
0392 1143 1745 3349 6926 7382 7780
8832 9217 9992
6th Prize Rs.50/-
0091 1751 3320 4616 6425 7921 9010
0208 2062 3574 4713 6588 8079 9100
0249 2104 3626 4722 6738 8115 9231
0305 2164 3721 4791 6916 8122 9324
0379 2247 3909 4796 6936 8355 9405
0433 2320 3952 5004 7121 8356 9700
0768 2356 3984 5198 7167 8391 9727
0943 2465 4169 5245 7168 8437 9845
1165 2547 4261 5386 7280 8563 9862
1341 2751 4433 5449 7305 8605 9909
1411 2790 4436 5485 7326 8649
1466 2807 4441 5497 7369 8713
1539 2943 4504 5890 7565 8858
1547 3133 4595 6296 7657 8915
1558 3263 4606 6403 7696 8941

DAY - LION SERIES Dr No:33
1st Prize Rs.50000/- 315140
2nd Prize Rs.7000/- 48845
3rd Prize Rs.3500/-
15604 26380 26819 37379 48514
59775 61416 72211 83924 94266
4th Prize Rs.200/-
0719 1077 1526 3521 4305 4336 5351
6552 6970 9622
5th Prize Rs.100/-
0105 0620 0784 1460 1706 4249 5583
8015 8848 9621
6th Prize Rs.50/-
0013 1220 2890 4208 5732 7646 9067
0027 1306 2919 4335 5816 7942 9238
0089 1355 3038 4496 5888 8067 9259
0106 1581 3102 4574 5926 8105 9297
0140 1682 3186 4714 5948 8154 9358
0160 1770 3232 4861 6008 8462 9464
0169 1794 3332 4935 6066 8532 9492
0233 1882 3466 5099 6268 8588 9511
0245 1965 3478 5115 6325 8736 9709
0347 1978 3535 5139 6413 8764 9757
0489 1982 3571 5188 6570 8787
1041 1987 3576 5189 6653 8911
1049 2128 3705 5191 6667 8929
1158 2451 3749 5348 7068 8949
1208 2833 3843 5504 7087 9041

# 'కాటేజీ డోనర్ స్కీమ్'తో

# 13 విశ్రాంతి గృహాల పునర్నిర్మాణం!

## కొండపై వేగంగా సాగుతున్న పనులు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల పుణ్యక్షేత్రం సందర్శనకు రోజు వారీగా లక్షమందివరకు వస్తున్న భక్తులు....వసతి కోసం దాదాపు 7 వేలపైగా గదులు.. 30వేల మందిభక్తులు పైచిలుకుదాటితేనే వసతి కష్టాలు ఇదీ తిరుమలకొండపై ఇప్పుడు ఎదురవుతున్న ప్రధాన సమస్య. కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థమ్ రోజువారీగా వస్తున్న సామాన్యభక్తుల సంఖ్య అనూహ్యంగా రెట్టింపవుతోంది. భక్తుల సంఖ్యకు తగ్గట్లు తిరుమల కొండపై నూతన భవనాలు నిర్మించేందుకు ఎట్టి పరిస్థితులు అనుకూలంగా లేవు. పర్యావరణహితం కోరి కొండను కాంక్రీట్‌జంగిల్‌గా మార్చకూడదనే విషయంపై హైకోర్టు ఇచ్చిన నిబంధనలు అమలులో ఉన్నాయి. ఈ నేపధ్యంలో కొండపై సిఆర్ఓ, ఎంబిసి, కౌస్తుభం, పద్మావతి విచారణ కార్యాలయాల పరిధిలో ఉన్న కాటేజీ గదులు,విశ్రాంతి గృహాల గదులు, అతిధిగృహాలు మరమ్మతులు 116కోట్ల రూపాయలతో ఆధునీకరించారు. ఇంకా కొన్ని దాతల సహకారంతో నిర్మించిన, ప్రస్తుతం పాతబడిన కాటేజీలను, విశ్రాంతి గృహాలను ఆధునీకరించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఇందుకోసం ఇప్పటికే "కాటేజీ డోనర్ స్కీమ్" క్రింద ఆసక్తి వున్న దాతలను ఆహ్వానించారు. ప్రస్తుతం తిరుమలలో మరో 13 వరకు పాత విశ్రాంతి గృహాల పునర్నిర్మాణం పనులు చేపట్టేందుకు దాతలు టెండర్లు దాఖలు చేశారు. హెచ్‌విడిసిలోని ఒకాటేజీ నిర్మాణానికి రికార్డుస్థాయిలో దాదాపు 21కోట్లరూపాయలకు టెండర్ వేశారు.

ఇంకా కొన్ని విశ్రాంతి గృహాలకు, కాటేజీల ఆధునీకరణకు 5.50కోట్ల రూపాయల నుంచి 12కోట్ల రూపాయల వరకు పలువురు టెండర్లు వేసి టిటిడికి విరాళాల రూపంలో అంద జేశారు. హెచ్‌విడిసిలోని 493,496 కాటేజీలతో బాటు మరో ఏడు కాటేజీల పునర్నిర్మాణానికి టిటిడి టెండర్లు ఆహ్వానించింది. టెండర్లు వేసిన దాతలు మొత్తం విరాళాలను నెలరోజుల్లోపు టిటిడికి చెల్లించాలి. కాటేజీ డోనర్ స్కీమ్ క్రింద నిర్మాణం పూర్తిచేసిన భవనంలో ఓ గదిని దాతకు కేటాయి స్తామని టిటిడి ప్రకటనచేసింది. గతనెలలో తిరుమలలో ఆప్కాన్స్ సంస్థ ఓ అతిధిగృహాన్ని ఆధునీకరించి 12గదులను టిటిడికి అప్పగించింది. ఈ విశ్రాంతి గృహం భక్తులకు అందుబాటులోకి వచ్చింది. ఇప్పటికే తిరుమలలోని నారాయణగిరి విశ్రాంతి గృహాలు, ఎస్వీ విశ్రాంతి గృహం, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, ప్రజాప్రతినిధులు, ఐఎఎస్, ఐపిఎస్ కేడర్ అధికారులు వారివారి కుటుంబసభ్యులతో వచ్చినపుడు బసచేసే స్పెషల్‌టైప్ విశ్రాంతి గృహల గదులను అన్ని సదుపాయాలతో టిటిడి ఆధునీకరించింది.

ఈ విశ్రాంతి గృహల గదుల అద్దెను కూడా టిటిడి పెంపుదలచేసిన విషయం విదితమే. ఇంకా తిరుమలలో సామాన్యభక్తులేగాక విఐపిలుబసచేసే సూరాపురంతోట(ఎస్‌పిటి)విశ్రాంతి గృహాల గదులు కూడా ఆధునీకరించాలని భక్తులు కోరుతున్నారు. ఈ గదుల్లో కొన్నిట్లో మంచాలు,పడకలు బాగలేకపోవడం, కొన్ని గదుల్లో నీరు లీకేజీ అవుతున్నట్లు భక్తుల ఫిర్యాదు. ఈ నేపధ్యంలో రానున్న రెండు నెలల్లో మరో కొన్ని విశ్రాంతి గృహాలు ప్రారంభానికి నోచుకోనున్నాయి. తిరుమలలో ఉన్న గదుల్లో 2వేల వరకు ఆన్‌లైన్‌లో భక్తులు బుక్‌చేసుకునే వీలుకల్పించారు. మిగిలిన గదుల్లో కొన్ని ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు బుక్‌చేసుకున్న భక్తులకు కేటాయిస్తున్నారు. మిగిలిన గదులన్నీ అధికశాతం సామాన్యభక్తులకే కేటాయించేలా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రతిరోజూ వసతి కల్పన విభాగానికి సూచనలు ఇస్తుంటారు.

# 12 రాష్ట్రాలకు కొత్త గవర్నర్లు

## లడక్ యుటికి కూడా కొత్త గవర్నర్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** దేశంలోని 12 రాష్ట్రాలు ఒక కేంద్రపాలిత ప్రాంతానికి కొత్త గవర్నర్లను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీచేసారు. అలాగే మహారాష్ట్ర, లడక్ గవర్నర్ల రాజీనామాలను కూడా రాష్ట్రపతి ఆమోదించారు. వీరిస్థానాల్లో కొత్త గవర్నర్లను నియమిస్తూ ఆదివారం నోటిఫికేషన్ వెలువడింది. రాష్ట్రపతి సెక్రటేరియట్ విడుదలచేసిన నోటిఫికేషన్‌ప్రకారం మొత్తం 13 మంది కొత్త గవర్నర్లు నియమితులయ్యారు. లెఫ్టినెంట్ జనరల్ కైవల్య త్రివిక్రమ్ పర్నాయక్‌ను అరుణాచల్‌ప్రదేశ్‌కు లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్యను సిక్కింగ్ గవర్నర్లుగా నియమించారు. సిపి రాధాకృష్ణన్‌ను జార్ఖండ్ గవర్నర్‌గాను శివప్రతాప్ శుక్లాను హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్‌గా నియమించారు. అదేవిధంగా గులాబ్‌చంద్ కటారియాను అస్సాం గవర్నర్‌గాను, రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎస్ అబ్దుల్ నజీర్‌ను ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. రామమందిరం కేసు విచారణలో నజీర్ కూడా రాజ్యాంగ ధర్మాసనంలో ఒక న్యాయమూర్తిగా వ్యవహరించారు. అలాగే ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా ఉన్న బిశ్వభూషణ్ హరిచందన్‌ను ఛత్తీస్‌ఘర్ గవర్నర్‌గాను, సుశ్రీఅనసూయ ఉయ్‌కేను మణిపూర్ గవర్నర్‌గాను పంపించారు. ఇప్పటివరకూ అనసూయ ఛత్తీస్‌ఘర్ గవర్నర్‌గా పనిచేస్తున్నారు. అదేవిధంగా మణిపూర్ గవర్నర్ లాగనేశన్‌ను నాగాలాండ్ గవర్నర్‌గాను, మేఘాలయ గవర్నర్‌గా ప్రస్తుతం బీహార్‌లో ఉన్న ఫగుచౌహాన్‌ను నియమించారు. హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్‌గా ఉన్న రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌ను బీహార్ గవర్నర్‌గా బాధ్యతలుచేపట్టాలని ఆదేశించారు. ఇక జార్కండ్ గవర్నర్‌గా ఉన్న రమేష్‌బైస్‌ను మహారాష్ట్ర కొత్తగవర్నర్‌గా నియమితులయ్యారు. రిటైర్డ్ బ్రిగేడియర్ బిడి మిశ్రా ఇప్పటివరకూ అరుణాచల్‌ప్రదేశ్ గవర్నర్‌గా ఉన్నారు. ఇపుడు ఆయన లడక్‌కు కొత్త లెఫ్టినెంట్ గవర్నర్‌గా బాధ్యతలుచేపడతారు. వీరి నియామకాలు వారు ఆయా రాష్ట్రాల్లో బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అమలులోకి వస్తాయని రాష్ట్రపతి సెక్రటేరియట్ ప్రకటించింది.

## విజయవాడ ఆరోగ్య విశ్వవిద్యాలయం

# వైస్ ఛాన్సలర్‌గా డా.కె బాబ్జి



**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:**విజయవాడ వైఎస్సార్ హెల్త్ యూనివర్శిటీ వైఎస్ చాన్సలర్‌గా డాక్టర్ కె.బాబ్జి నియమితులయ్యారు. ఆయన కాకినాడలోని రంగరాయ మెడికల్ కాలేజీ పూర్వపు ప్రిన్సిపల్‌గా వ్యవహరించారు.ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేసారు.కె,బాబ్జి నియామకాన్ని రాష్ట్ర గవర్నర్,విశ్వవిద్యాలయం ఛాన్సలర్ గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ ఇప్పటికే ఆమోదించారు. బాబ్జీ విశ్వవిద్యాలయం ఉప సంచాలకునిగా మూడేళ్లపాటు కొనసాగుతారు.ఈ నెల 9వతేదిన ప్రభుత్వం వీసీ ఎంపిక కోసం సెర్చ్ కమిటీని ఏర్పాటు చేసింది.ముగ్గురు వైద్యవిద్యా ప్రముఖులు డాక్టర్ బాబ్జి.డాక్టర్ శివరామరెడ్డి,డాక్టర్ పెద్దిరెడ్డి వెంకటసుధాకర్‌లతో పాటు మరో 25 మంది విశ్వవిద్యాలయ ఉప సంచాలక పదవి కోసం దరఖాస్తు చేనుకున్నారు. వీరిలో డాక్టర్ బాబ్జిని సెర్చ్ కమిటీ ఎంపిక చేసింది.

బాబ్జి కాకినాడలో న్యూరో సర్జరీ విభాగంలోను పనిచేసారు.డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో అకడమిక్ డీఎంఈగా. అనంతరం పదోన్నతిపై డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌గాను పనిచేసారు.కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌గా గత ఏడాది ఫిబ్రవరి28న పదవి విరమణ చేసారు.

## జగ్గయ్యపేటలో జాతీయ మెగా లోక్ అదాలత్‌లో

## 1560 కేసులు పరిష్కారం

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్‌లో 1560 కేసులు పరిష్కారించారు. లోక్ అదాలత్ ఇన్‌ఛార్జి చైర్మన్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి శోభారాణి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు యర్ర మాసు ధనుంజయ, పలువురు న్యాయవాదులు, పోలీసు అధికారులు, బ్యాంకుల, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. 1526 క్రిమినల్ కేసులు, 7 సివిల్ కేసులు, 16 బ్యాంక్ రికవరి కేసులు, 3 ఎక్సైజ్ కేసులు, 5 చెక్‌బౌన్స్ కేసులు, 3 మనోవర్తి కేసులు పరిష్కరించి రూ.21,42,870 చెల్లింపజేసినట్లు సిబ్బంది వివరించారు.

# శివరాత్రికి సిద్ధమవుతున్న శతాబ్ది చరిత్ర గల శివాలయం



జెడ్డంగి భ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో అన్ని శైవక్షేత్రాలు మహాశివరాత్రి ఉత్సవాలకు సిద్ధమవుతున్నాయి. 18 సం.తరువాత శనివారం రోజున మహాశివరాత్రి, మాసశివరాత్రి, శనిత్రయోదశి ఒకే రోజున రావడం విశేషం. జెడ్డంగి గ్రామంలో ఏకరాతి గృహలో భూమి నుండి ఉద్భవించి స్వయంభూ వెలసిన భ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి ఆలయానికి శతాబ్ధ చరిత్ర ఉంది. ఈఆలయానికి సమీపంలో ప్రవహిస్తున్న వాగుకు మదేరు అని పిలుస్తారు. సర్‌ఆర్థర్ కాటన్ జీవిత చరిత్రపై 1975 సం.ముద్రించి పుస్తకంలో ముఖ్య దేవాలయాలు ప్రస్తావించారు. 64 దేవాలయాల్లో జెడ్డంగి ఆలయ ప్రస్తావనలో ఈప్రాంతంలో మాండవ్యముని సంచరించడం వలన వాగుకు 'మదేరు' అని పేరు వచ్చిందని స్పష్టంగాఉంది. రంపచోడవరం ఐటిడిఏద్వారా గుర్తించి ప్రముఖ పర్యాటక కేంద్రాల్లో ఈఆలయం గుర్తింపు పొందింది. సంతాన, కుటుంబ, ఆర్థిక అనేక సమస్యలుతో ఉన్నవారు ఈఆలయంలో పూజలు చేయడంతో సమస్యలు తీరుతున్నట్లు భక్తులు వెల్లడిస్తున్నారు. కోరిన కోర్కెలు తీర్చే దేవుడుగా భక్తులు ప్రగాఢ విశ్వాసం. విశాఖ శారదాపీఠం స్వామిజీ, ఎమ్మెల్యేలు, యంపిలు ఈ ఆలయానికి దర్శించి పూజలను చేయడం జరిగింది. మహాశివరాత్రి సందర్భంగా నాలుగురోజులుపాటు ఉత్సవాలు జరపడానికి ఆలయకమిటీ ఏర్పాటు చేస్తున్నారు. మొదటిరోజు రాత్రి జెడ్డంగి పురవీధులు గుండా భ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి ఊరేగింపు జరుగుతుంది. ఇప్పటివరకూ పల్లకీలో స్వామి ఊరేగింపు జరిగేది.

ఈఏడాది ఆలయ ధర్మకర్త కుటుంబీకులుచే ఊరేగింపుకు రథాన్ని సిద్ధం చేస్తున్నారని కమిటీ అన్నారు. మొదటిరోజు అన్నదానంకు ఆలయ ధర్మకర్త కొంగర బాబ్జీదొర కుటుంబీకులు ఏర్పాటు చేస్తున్నారు. రెండు రోజులు కూడా భక్తులు అన్నదానం చేయనున్నట్లు ఆలయకమిటీ తెలిపారు. ఈకార్యక్రమంలో కమిటీ పెద్దలు శింగిరెడ్డి రామకృష్ణ, కొంగర మురళీకృష్ణ, గణజాల తాతారావు, శింగిరెడ్డి రవి, బదిరెడ్డి శ్రీధర్, వాశంశెట్టి గంగాధర్, తోట దుర్గాప్రసాద్, శింగిరెడ్డి సురేష్, గుడివాడ రాజేష్, దొంగర శ్రీనివాస్, వీరమళ్ళ సత్యనారాయణ పలువురు పాల్గొన్నారు. మండలంలో వాతంగి, రాజవొమ్మంగి, గొబ్బిలమడుగు, లబ్బర్తి, కిర్రాబు, అమ్మిరేకుల, వంచంగి కుంతీదేవి ఆలయాలు మహాశివరాత్రి పూజలకు సిద్ధమవుతున్నాయి. ఆలయాల కమిటీల ఆద్వర్యంలో భక్తులకు సౌకర్యాలను ఏర్పాట్లు చేస్తున్నారు.

# మోటారు సైకిళ్ల దొంగ అరెస్టు

## రూ.6 లక్షల విలువైన 11 మోటార్ సైకిళ్లు స్వాధీనం

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** మోటార్ సైకిళ్లు చోరీచేస్తూ వాటిని అమ్ముకుని జల్సాలకు అలవాటుపడిన మోపిదేవి గ్రామానికి చెందిన నిందితుడు పులి వెంకటేశ్వరరావును ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణ పోలీసులు అరెస్ట్‌చేశారు. నిందితుడినుండి రూ.6లక్షల విలువైన 11 మోటార్ సైకిళ్లు స్వాధీనంచేసుకున్నారు. జగ్గయ్యపేట సిఐ అడపా నాగమురళి పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నేరపరిశోధన వివరాలను వెల్లడించారు. ఇటీవలి కాలంలో మోటార్‌సైకిళ్లు చోరీకి గురవుతున్న నేపథ్యంలో విజయవాడ సిటి పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా టాటా ఆదేశాలతో డిసిపి మేరిప్రశాంతి పర్యవేక్షణలో నందిగామ ఏసిపి నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో సిఐ నాగమురళి, జగ్గయ్యపేట ఎస్‌ఐబి వెంకట రామారావు, సిబ్బంది కానిస్టేబుళ్లు హరి, సురేష్, లక్ష్మీనారాయణలతో ఒక బృందంఏర్పడి నేర పరిశోధన చేశారు. జగ్గయ్యపేట, నల్గొండ, గుంటూరు, ప్రకాశం, మోపిదేవి, రొయ్యూరు తదితర ప్రాంతాల్లో నిందితుడు పులి వెంకటేశ్వరరావు మోటార్ సైకిళ్లు చోరీచేశాడు. దీంతో దర్యాప్తు విస్తృతం చెయ్యగా మొత్తం 11 మోటారు సైకిళ్లను గుర్తించి వాటిని స్వాధీనపర్చుకున్నారు. వీటి విలువ దాదాపు రూ.6 లక్షలు ఉంటుందని తెలిపారు.

# ప్రజాసేవకు అవకాశం పూర్వజన్మ సుకృతం

## సీనియర్ల సలహా సూచనలే తమకు శిరోధార్యం

## రైల్వేకార్మిక సంబంధాల ఉన్నతాధికారి చౌహాన్



రైల్వేలో సీనియర్లను గౌరవప్రదంగా సత్కరిస్తున్న సీనియర్ డిపిఒ చౌహాన్

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** మానవసేవయే-మాధవసేవగా భావించి, ఉద్యోగరూపంలో ప్రజాసేవచేసే అవకాశం రైల్వే పర్సనల్ బ్రాంచ్ సిబ్బందికి లభించడం పూర్వజన్మ సుకృతం అని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ సీనియర్ డిపిఓ జయశంకర్ చౌహాన్ పేర్కొన్నారు. స్థానిక రైల్వే ఉన్నత పాఠశాలలో ఆదివారం రైల్వే పర్సనల్ బ్రాంచి ఆడంబరంగా నిర్వహించిన పూర్వ ఉద్యోగుల సమ్మేళన కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగింది. ఈసందర్భంగా సీనియర్ డిపిఓ చౌహాన్ మాట్లాడుతూ.. గత కొన్ని దశాబ్దాలుగా గుంతకల్లు రైల్వే డివిజన్‌లో పనిచేస్తున్న సిబ్బందితో తనకు సోదరభావ సంబంధం ఉందని, ప్రస్తుతం తాను గుంతకల్లు రైల్వే డివిజన్‌లో సీనియర్ డిపిఓగా నపిచేయడం అదృష్టంగా, ఆనందంగా ఉందన్నారు. ఆనందం ఎక్కడో ఉండదని ఎక్కడో ఉండదని బంధాల్లో, స్నేహ సంబంధాలలో మాత్రమే ఉంటుందని పలకరింపులు, ఆప్యాయత, అనురాగాలు లేకపోతే మనిషి జీవితం శూన్యం అని అన్నారు.

రెండు మూడు దశాబ్దాల సుదీర్ఘ కాలం అనంతరం కలుసుకున్న అలనాటి ఉద్యోగస్తులు తమ తమ యోగ క్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. కోవిడ్-19లో ప్రాణాలు కోల్పోయిన తమ సహచారులతో గల అనుబంధాలను స్మరించుకుంటూ వేదన భరిత హృదయాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రైల్వే కార్మిక సంబంధాల విభాగంలో పనిచేసి ఉద్యోగ విరమణ గావించిన అలనాటి తన సహచర అధికారులు డి.గురుప్రసాద్‌పాటు దాదాపు 65 మంది పర్సనల్ బ్రాంచి సిబ్బందిని ఈ సందర్భంగా ఆయన ఘనంగా గౌరవప్రదంగా సత్కరించారు.

కార్యక్రమంలో పర్సనల్ బ్రాంచి అధికారులు సెల్వకుమార్, కిశోర్‌కుమార్ బరోసీ, జితేంద్ర, రైల్వే పాఠశాల ప్రిన్సిపాల్ మధుసూధనరావు, అఖిల భారత రైల్వే పెన్షనర్స్ సమాఖ్య డివిజనల్ కార్యదర్శి సుంకప్ప, ప్రస్తుత సిబ్బంది మీనాకుమారి, విజయకళ, రాజేష్; అధిక సంఖ్యలో పర్సనల్ బ్రాంచిలో పనిచేసి ఉద్యోగ విరమణ గావించిన అలనాటి సీనియర్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# జనసేనలో భగ్గుమన్న వర్గ విభేదాలు

## పోలీ స్స్టేషన్‌కు చేరిన పంచాయితీ, కేసు నమోదు

## కేతంరెడ్డిపై సస్పెన్షన్ వేటు, సాయంత్రానికి నిలుపుదల

## పార్టీ నాయకులు, కార్యకర్తల్లో నెలకొన్న గందరగోళం

**నెల్లూరు,ఫిబ్రవరి12 ప్రభాతవార్త:** విద్య జిల్లా జనసేన పార్టీలో ఇన్ని రోజులు అంతర్గతంగా ఉన్న వర్గవిభేదాలు ఒక్కసారిగా ఉన్నాయి భగ్గుమన్నాయి. నగరంలోని స్థానిక 53వ డివిజన్‌లో పార్టీ జిల్లా అధ్యక్షులు, నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిర్వహించిన ప్రచార కార్యక్రమం ఈ విభేదాలకు కేంద్రమైంది. శనివారం సాయంత్రం ప్రచారం నిర్వహిస్తున్న మనుక్రాంత్ వర్గంపై జనసేన నగర నేత కేంతంరెడ్డి వినోద్‌రెడ్డి వర్గానికి చెందిన కోందరు దాడికి పాల్పడటం, మహిళా నాయకురాలు వారించినా ఫలితం లేకపోవటం విధితమే. కాగా దీనిపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నెల్లూరు రెండవ పట్టన పోలీస్‌స్టేషన్‌లో కేసు కూడా నమోదైంది.

కేతంరెడ్డి వినోద్‌రెడ్డి వర్గానికి చెందిన హేమంత్, జాఫర్, వరప్రసాద్, పి.జీవన్‌లు మనుక్రాంత్ చెన్నారెడ్డి వర్గానికి చెందిన రేవంత్‌ను అడ్డుకుని దాడికి పాల్పడుతున్న సమయంలో అక్కడే ఉన్న మహిళా నాయకురాలు వారించినా ఫలితం లేకపోగా కేతంరెడ్డి వర్గం అమెను కూడా దుర్భాషలాడాదని బాధితుడు రేవంత్ పోలీసుకు ఫిర్యాధు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేశారు. ఇది ఇలా ఉండగా తమ పార్టీలోఉంటూ పార్టీకి నష్టంకలిగించే పనులు చేస్తున్నారని, పార్టీ నాయకులపై దాడికి పాల్పడ్డారని, గతంలో నెల్లూరు కార్పొరేషన్ ఎన్నికల్లో కేతంరెడ్డి పార్టీకి చెందిన కొందరు వ్యక్తులను బ్లాక్‌మెయిల్ చేశారని, దాడి ఘటనలో కేసు నమెదుజరిగిందని, అందువల కేతంరెడ్డి వినోద్ రెడ్డిని పార్టీనుండి సస్పెండ్ చేయటం జరిగిందని జనసేన పార్టీ జిల్లా కార్యాలయం నుండి జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి ద్వారా ఆదివారం ఓ నోట్‌ను విడుదల చేశారు.

అలాగే కేతంరెడ్డి చేస్తున్న నష్ట కార్యక్రమాలను పార్టీ పెద్దలకు వివరింటచం జరిగిందని, వారి ఉత్తర్వులు వచ్చే వరకు కేతంరెడ్డి సస్పెన్షన్ అమలులో ఉంటుందని ఆ లేఖలో ఆయన పేర్కొన్నారు. దీనిని పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా సోషల్ మీడియాలో ప్రచారం సైతం చేశారు. ఎం జరిగిందో ఏమో తెలియదు గానీ అదేజిల్లా పార్టీ కార్యాలయంనుండి జిల్లా అధ్యక్షులు ఆదివారం సాయంత్రానికి కేతంరెడ్డి సస్పెన్షన్‌ను నిలుపుదల చేస్తున్నామని మరో లేఖను విడుదల చేశారు. ౨ ౦ందురోజుల క్రితం జరిగిన గోడవ, అందుకు సంభందించిన చర్యలు తదితర విషయాలను అదినేత పవన్‌కళ్యాణ్‌కు అందిస్తామని వారు తీసుకునే నిర్ణయం వచ్చేవరకు తాము ప్రకటించిన సస్పెన్షన్ నిలిపేశామని ఆలేఖలో పేర్కొన్నారు. దీనిని చూసిన ఆపార్టీ నేతలు, కార్యకర్తలు గందరగోళానికి గురౌతున్నారు. ఉదయం సస్పెన్షన్ వేటు వేసిన జిల్లా అధ్యక్షులు, సాయంత్రానికి నిలుపుదల చేయటం ఏంటా అని విస్మృపోతున్నారు.

# రాయలసీమ నీటికోసం పోరాటం!

## త్వరలో సంతకాల సేకరణ: రాయలసీమ స్టీరింగ్ కమిటీ





**తిరుపతి, ఫిబ్రవరి12, ప్రభాతవార్త ప్రతినిధి:** రాయలసీమ ప్రాంత ప్రజలకు తాగు,సాగునీటి అవసరాలకు ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఏర్పడుతోందని, ఇందుకు సంబంధించి అన్ని రాజకీయ పార్టీలు జెండా, ఎజెండాలు పక్కనపెట్టి ముందుకు నడవాలని రాయలసీమ పోరాట సమతి కన్వీనర్, స్టీరింగ్ కమిటీ సభ్యుడు పి.నవీన్‌కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. నీటిప్రాజెక్టులకు కలుగుతున్న అడ్డంకులు, ఇతర రాష్ట్రాల్లో ఏర్పడుతున్న ఇబ్బందులపై ప్రజలనుంచి సంతకాల సేకరణతోబాటు రాష్ట్రంలోని అన్ని రాజకీయపార్టీలు తెలుగుదేశం, కాంగ్రెస్, జనసేన, సిపిఐ,సిపిఎం నాయకులతో చర్చించి ఉద్యమ కార్యాచరణను స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ప్రకటిస్తారని నవీన్ కుమార్ తెలిపారు. రాయలసీమలోని నంద్యాల జిల్లా కొత్తపల్లిమండలం సిద్ధేశ్వరంవద్ద కృష్ణా నదిపై కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తున్న ఐకానిక్(తీగల) వంతెనకు బదులు 'బ్యారేజీ కమ్‌బ్రిడ్జి' నిర్మాణం చేపట్టాలన్న డిమాండ్, కర్ణాటకరాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్న 'అపరభద్ర'ప్రాజెక్టు కారణంగా భవిష్యత్తులో రాయలసీమలోని అన్ని జిల్లాలు తాగునీరు, సాగునీరులేక ఎడారిగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై రాయలసీమ జిల్లాల్లోని అందరూ ఎమ్మెల్యేలు, ఎంపిలు, అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రజల ప్రయోజనాల కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించేందుకు తగిన చర్యలు చేపట్టేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో సీమ ప్రాంత ఎంపిలు, ఎమ్మెల్యేలు చర్చించాలని కోరారు.

రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ బైరెడ్డి రాజశేఖరరెడ్డి పిలుపుమేరకు తిరుపతి జిల్లా పరిధిలోని ఉపముఖ్యమంత్రి కె.నారాయణస్వామి, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డిని, సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలంను, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే మధుసూదనరెడ్డిని, రాజంపేట ఎమ్మెల్యే మేడ మల్లికార్జునరెడ్డిని రాయలసీమ స్టీరింగ్ కమిటీ సభ్యుడు నవీన్‌కుమార్‌రెడ్డి కలసి వినతిపత్రం అందజేశారు. తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి, చంద్రగిరి ఎమ్మెల్యేలకు ఫోన్‌ద్వారా సమాచారం తెలియజేసి మద్దతు కోరినట్లు తెలిపారు.

# భోళాశంకరుని సన్నిధిలో మహాశివరాత్రి సంబరాలు

## నేడు కన్నప్ప ధ్వజారోహణంతో శివరాత్రికి శ్రీకారం



స్వర్ణశోభితంగా కనువిందు చేస్తున్న భక్తకన్నప్ప నూతన ధ్వజస్తంభం

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందుకు అధికారులు చక్కటి ఏర్పాట్లు చేశారు. స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనంరెడ్డి చొరవతో ఈ ఏడాది ధర్మకర్తల మండలి ఉండటంతో పనులు యుద్ధ ప్రాతిపదికపై సాగాయి, అంతేకాకుండా ఈ ఏడాది గతం కన్నా భిన్నంగా నిర్వహించాలని ఎంఎల్ఏ పదే పదే ఆదేశించారు. రెండేళ్ల పాటు కోవిడ్ నిబంధనలతో భయపడుతూ భయపడుతూ ఉత్సవాలు నిర్వహించారు.

ఈ ఏడాది అలాంటి ఇబ్బంది లేనందువల్ల భారీ ఎత్తున ఉత్సవాల నిర్వహణకు నిర్ణయం తీసుకున్నారు. ఇక్కడి ఉత్సవాల్లో అగ్రతాంబూలం భోళాశంకరుడు తనకు కన్నులు అర్పించిన తిన్నడికి ఇచ్చారు.ఇది ఈ దివ్యక్షేత్రంలో ప్రసిద్ది. ఆలయానికి తూర్పున కొండపై భక్తకన్నప్ప ఆలయ నిర్మాణం గమనిస్తే మూగజీవాలకే కాకుండా తన భక్తులకు కూడా ఎంతటి ప్రాధాన్యత ఇచ్చారో మనకు అర్థమౌతుంది. ఈ ఏడాది ఉత్సవాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి.ఈఏడాది ఉత్సవాలు సోమవారం రావటంతో ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. సోమవారం సాయంత్రం భక్త కన్నప్ప ధ్వజారోహణతో ఉత్సవాలు ప్రారంభమౌతాయి. ఇందుకు అధికారులు ముస్తాబులు చేశారు. నెలరోజులనుంచి ధర్మకర్తలమండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పరుగులు తీస్తూ అధికారులు, సిబ్బందిని రేయింబవళ్లు తేడా లేకుండా కృషిచేసి ఏర్పాట్లు పూర్తి చేశారు.శివరాత్రికి అవసరమైన ఏర్పాట్లు అన్ని చేపట్టారు.

**స్వర్ణశోభిత ఆలయంలో బ్రహ్మోత్సవ సంబరం:**

దక్షిణకైలాసంగా బాలసిల్లుతున్న శ్రీకాళహస్తీశ్వరాలయం స్వర్ణశోభితంతో విరాజిల్లుతోంది.రెండేళ్ల క్రితం మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు కైలాస నాధుని ఆలయం స్వర్ణశోభితంగా మారి భక్తజనాలకు కనువిందు చేస్తుంది. ఈ ఏడాది భక్త కన్నప్ప ఆలయంలోని ధ్వజస్థంభంను శ్రీసిటి ఎండి సౌజన్యంతో బంగారు తాపటం చేయించారు. ఇదో కొత్త ఆకర్షణ. సాధారణంగా పరమేశ్వరుడు స్మశానాధీశుడుగా విష్ణుమూర్తిని లక్ష్మీనిలయుడుగా వర్ణిస్తుంటారు. శివుని ఆలయాలు సాధారణ అలంకారాలతో కనిపిస్తుంటే, వైష్ణవాలయాలు స్వర్ణకాంతులతో కనువిందు చేస్తూంటాయి. ఇక్కడి పాలకమండలి ప్రత్యేక శ్రద్ధచూపడంతో దాతలసహకారంతో కైలాస నాధున్ని నిలయాన్ని స్వర్ణమయంగా మార్చారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీకాళహస్తికి తలమానికమైన గాలిగోపురం కూడా బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక కళ సంతరించుకుంది. . ఇక ఆలయం లోపల స్వామివారి ధ్వజస్తంభానికి బంగారు తాపడం భక్తులు ఆనందపరవశులయ్యేలా చేస్తోంది. స్వామి గర్భాలయంలో స్వామివారికి పవిత్రమైన పానమట్టంకు స్వర్ణతాపడం చేయడంతో భక్తజనాన్ని విశేషంగా ఆకర్షిస్తోంది. స్వామి వారి గర్భాలయమే అత్యంత విశేష మహిమాన్వితమైనది స్వామివారి ఉచ్ఛ్వాసనిశ్వాసలకు నిలయమైన వాయుదీపం చూసి భక్తులు భక్తితత్వయత్వంలో మురిసి పోతుంటారు. అలాంటి మహాభాగ్యంతో పాటు శివరాత్రికి స్వామివారి పానమట్టం స్వర్ణతాపడం భక్తజనాన్ని మనో ఆనందాన్ని రెట్టింపుచేయనున్నది. నేటి నుంచి శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏటా బ్రహ్మోత్సవాలు భక్తకన్నప్ప ధ్వజారోహణంతో శ్రీకారం చుట్టనున్నారు. గత ఏడాది కన్నా ఈ ఏడాది రెట్టింపు భక్తులు వస్తారనే అంచనాలతో ఏర్పాట్లు చేస్తున్నారు.

మన అదృష్ట, దురదృష్టాలకు తరచు కారణమయ్యేది మన మాటలు.

-సర్.డబ్ల్యు.ర్యాలీ

# పేదరికంపై ఇదేనా పోరాటం?

ధనిక, పేదల మధ్య వ్యత్యాసంతగ్గించి సమసమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా ఎంతోకృషి చేస్తున్నామని, అందుకోసం లక్షలాది కోట్లు వెచ్చిస్తున్నట్లు పాలకపెద్దలు పదేపదే చెబుతున్నారు. రాజ్యాంగం రూపకర్తలు కూడా ఆ కోణంలోనే రాజ్యాంగాన్ని మనకు అందించారు. పాలకులు చెప్తున్నట్లుగా పేద ప్రజల అభ్యున్నతికి, సంక్షేమానికి గత ఏడున్నర దశాబ్దాలుగా లక్షలాది కోట్లు ఖర్చుపెట్టారు, ఖర్చుపెడుతూనే ఉన్నారు. అయినా ధనికులు మరింత లక్ష్మీపుత్రులుగా ఎదిగిపోతున్నారు. పేదలు మరింత పేదలుగా దిగజారిపోతున్నారు. భారతదేశపు మొత్తం సంపదలో యాభైఎనిమిది శాతంపైగా కేవలం గుప్పెడు మంది గుప్పిట్లో చిక్కుకుపోయినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఒక్క భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఈ అంతరాయం అంతకంతకు పెరుగుతున్నది. భారతదేశానికి సంబంధించినంతవరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న వివిధ సంక్షేమ పథకాల ద్వారా పేదల సంఖ్యలో కొంత మార్పుకన్పిస్తున్నా వెచ్చిస్తున్న నిధులు, చేపడుతున్న పథకాల స్థాయిలో పేదల సంఖ్య తగ్గడం లేదనే చెప్పొచ్చు.పేదరికం నిర్మూలన విషయంలో చైనా, ఇండోనేషియా, వియత్నాం తదితర దేశాలతో పోలిస్తే భారత్ చాలా వెనుకబడిపోయింది. భారత్ చెప్పుకోదగ్గ ప్రగతిని పేదరిక నిర్మూలనలో సాధించలేదని ఆర్థిక నిపుణులు కూడా అంగీకరిస్తున్నారు. ప్రభుత్వం గతంలో వెల్లడించిన లెక్కల ప్రకారమే పరిశీలించినా ఈ విషయం స్పష్టమవుతున్నది. 1990లో భారత్‌లో పేదలసంఖ్య 33.8 కోట్లు ఉండగా అది 2013 నాటికి 21.18 కోట్లకు తగ్గింది. అంటే 23ఏళ్లలో కొన్ని లక్షల కోట్లు వెచ్చించిన తర్వాత పేదల అభ్యున్నతికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన పిదప 12కోట్లు మాత్రమే తగ్గించగలిగారు. ఇదే సమయంలో పొరుగునున్న చైనాలో నిరుపేదల సంఖ్య 75.6 కోట్ల నుండి రెండున్నర కోట్లకు తగ్గిపోయింది. బ్రెజిల్, ఇండోనేషియా తదితర దేశాల్లో కూడా పేదల సంఖ్య అత్యంత గణనీయంగా తగ్గిపోతున్నది. ప్రపంచం మొత్తం పేదల్లో 30శాతంపైగా భారత్‌లోనే ఉన్నారని అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి.భారత్, ఆఫ్రికా దేశాలు ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాల్‌గా ఈ పేదరికం తయారవుతున్నది. పేదరికంతోపాటు అసమానత ఆందోళన కలిగించే అంశం. అమెరికా, ఐరోపా, లాటిన్ అమెరికా, ఆసియా దేశాలన్నింటిలోనూ అసమానతలు పెరుగుతున్నట్లు నివేదికల ద్వారా బయటపడుతున్నది. పారిశ్రామిక ఉత్పత్తిరంగంలో చైనా సాధించిన ప్రగతి నుంచే అనేక పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం ఉంది. ప్రధానంగా అతికొద్దిమంది సంపన్నుల్లో అత్యధిక పేదలతో భారత్ తీవ్ర అసమానతల దేశంగా నిలుస్తున్నదని ఇటీవల విడుదల అవుతున్న నివేదిక స్పష్టం చేస్తున్నది. 1980 నుంచి భారత్ చేపట్టిన ఆర్థిక సంస్కరణలు ఈ పరిస్థితికి కారణమనే విమర్శలను తోసిపుచ్చలేం. 1980తో పోలిస్తే భారత్‌లో ప్రైవేట్ వ్యక్తుల సంపద రెట్టింపు అయింది. పేదప్రజల సంపద మాత్రం నానాటికి దిగజారిపోయింది. అలాగే ఇటీవల కాలంలో చైనాలోనూ ప్రైవేట్ వ్యక్తుల సంపద అత్యధికంగా పెరిగింది. దానిని నియంత్రించేందుకు డ్రాగన్ ప్రభుత్వం అవినీతిపై వ్యాపార గుత్తాధిపత్యంపై పోరును ప్రకటించింది. భారత్‌లోనూ 1980లో 290 శాతం ఉన్న ప్రైవేట్‌వ్యక్తుల సంపద 2020 నాటికి 560శాతానికి పెరిగింది. కొవిడ్ కారణంగా ఈ అసమానతలు మరింతపెరిగిపోయాయి.కొవిడ్ మహమ్మారి సృష్టించిన బీభత్సంలో కోట్లాదిమంది జీవనోపాధి కోల్పోయి ఆదాయం లేక అర్థాకలితో అల్లాడిపోతుంటే మరొకపక్క కొందరు సంపన్నులు రోజు వెయ్యికోట్లు ఆదాయం సమకూర్చుకున్నారంటే పరిస్థితి ఎలాఉందో అర్థంచేసుకోవచ్చు. భారత్ ఇప్పటికైనా పేదరిక నిర్మూలనలో పటిష్టమైన విధానానికి శ్రీకారం చుట్టాలి. వ్యవసాయాభివృద్ధి, గ్రామాల్లో వ్యవసాయేతర రంగాల్లో ఉపాధికల్పన, అన్నింటి కంటే ముఖ్యంగా మౌలికవసతులతోపాటు మానవ వనరుల అభివృద్ధికి కృషిజరగాలి.అందరికి ముఖ్యంగాగ్రామీణ ప్రాంతంలో ఉపాధి కల్పించినట్లు అయితే పేదరికం, ఆదాయ అసమానతలు కొంతమేరకైనా తగ్గించవచ్చు. భారత్‌లో నేటికి 60 శాతం మందికిపైగా వ్యవసాయమే జీవనాధారం కల్పిస్తున్నది. ఈ రంగం అనుబంధ వృత్తి వ్యాపారాల్లోనూ, ఉద్యోగాల్లోనూ పెద్దసంఖ్యలో అందించగలదు. వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు, లాభసాటిగా మార్చేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు పాలకులుచెబుతున్నా ఆచరణలో కన్పించడంలేదు. రైతుల ఆదాయాన్ని 2022 నాటికి రెట్టింపు చేస్తామని కేంద్రం ప్రకటించినా గడువు దాటిపోయినారెట్టింపు సంగతి దేవుడెరుగు నష్టాలు పెరిగిపోయాయి. ఎన్ని సబ్సిడీలు ఇచ్చినా, మరెన్ని పథకాలు చేపట్టినా రైతులకు గిట్టుబాటుధర అనేది రాకపోతే వ్యవసాయమే ప్రయోజనం లేకుండాపోతున్నది.రైతులకు వ్యవసాయంలో ఆదాయం రానంతకాలం పేదరికాన్ని దేశం నుంచి పారద్రోలడం ఆచరణసాధ్యంకాదని వ్యవసాయ రంగ నిపుణులే అంగీకరిస్తున్నారు. మరొకపక్క భారతీయ కార్మికుల్లో తొంభైశాతం పైగా అసంఘటిత రంగాల్లోనే పనిచేస్తున్నారు. వారికి ఉద్యోగ భద్రత లేదనే చెప్పొచ్చు. పెరుగుతున్నధరలు,జీవన విధానానికి అనుగుణంగా వారి జీతభత్యాలు పెరగడంలేదనేది అందరికి తెలిసిందే. ఉద్యోగాల్లో మహిళలవాటా సైతం మాటల్లో కాకుండా చేతల్లో పెంచి చూపించాలి. అలాగే స్వచ్ఛమైన నీరు అందకపోవడం, పారిశుద్ధ్యలోపాలు కూడా పేదలఆరోగ్యం ఎదుగుదలను దెబ్బతీస్తున్నాయి. ఆర్థికంగా కోలుకోలేకపోతున్నారు. ఏదిఏమైనా పేదరిక నిర్మూలనకు త్రికరణశుద్ధిగా అన్ని కోణాల్లో పోరాటం చేయాల్సిన తరుణమిది.

శత్రువు బాణాన్ని ఎదుర్కోవడం సులభమే, కానీ స్నేహితుని కత్తిపోటు నుండి తప్పించుకోవడం కష్టం.



డార్సీ థామ్సన్

వ్యర్థమైన మాటలు వేలాదిగా చెప్పడం కన్నా శాంతిని, కాంతిని ప్రసాదించే ప్రయోజనకరమైన మాట ఒక్కటి చాలు.



గౌతమ బుద్ధుడు

## ప్రజావాక్కు



### అడ్డంకులు, ఆంక్షలు ఎందుకు?

లోకేష్ పాదయాత్రకు జనం స్పందన లేదంటూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారంమొదలెట్టారు.అదే నిజమైతే పోలీసుల ఆంక్షలు ఎందుకు? పాదయాత్ర, సభలు, సమావేశాలు ప్రజాస్వామ్యంలో భాగం. అది రాజకీయ పార్టీల ప్రజాస్వామ్య హక్కు. ప్రసంగం అయిదు నిమిషాల్లో ముగించాలని మైకు లాక్కోవడం ఎందుకు? విధి నిర్వహణలో ఉన్న పోలీసు కానిస్టేబుల్ గుండెపోటుతో మరణిస్తే తొక్కిసలాటలో మరణించినట్లు సొంత మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తారు? నిజానికి అన్నివర్గాల ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి తమ సమస్యలు చెప్పుకుంటున్నారు. పాలక పక్షం ప్రజాసమస్యలపై దృష్టి పెట్టకుండా అసత్యప్రచారం చేస్తే మరింత నష్టం జరుగుతుందన్న వాస్తవాన్ని గుర్తించాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ప్రభుత్వవైద్యం అందని ద్రాక్షేనా?

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో కొత్తగా అయిదు వైద్య కళాశాలలు, జిల్లాకో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను నిర్మిస్తామని నూతన ఆరోగ్య ప్రణాళికా పత్రంలో పేర్కొంది. ఆ ప్రస్తావనను క్రితం వార్షిక బడ్జెట్‌లో చేసి రెండువేల కోట్ల రూపాయల కేటాయింపులనుజరిపింది. అయితే గ్రామీణస్థాయిలో పేదలకు అందించే వైద్యంనానాటికీ విస్మరణకు గురవుతుండడంబాధాకరం. నేటికీ ఇక్కడిప్రజలు సాధారణ రోగాలకు కూడా 50-60మైళ్లు వెళ్లాల్సిన దుస్థితి నేడు నెలకొంది. ఇక అత్యవసర పరిస్థితులలో వైద్యం అనేది అందని ద్రాక్షగానే ఉంది. దేశానికి స్వాతంత్య్రం వచ్చి 75 ఏళ్లు దాటినా ఇంకా అంబులెన్స్ సౌకర్యం లేని ప్రాంతాలు, ఇంజెక్షన్లు, మందులు లేని ఆస్పత్రులు 60 శాతం దాకా ఉన్నాయన్న జాతీయ ఆరోగ్య మిషన్ వారి వార్షిక నివేదిక బట్టి తెలుస్తోంది. దీనిని బట్టి మన ప్రజారోగ్య వ్యవస్థ ఎలాంటి దుస్థితిలో కొట్టుమిట్టాడుతున్నదో విదితమవుతుంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఇ-రేస్‌తో పెరిగిన హైదరాబాద్ కీర్తి

హుస్సేన్‌సాగర్ తీరాన రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ కో సంయుక్తంగా వరల్డ్ ఛాంపియన్ షిప్ ఇ-రేస్ పోటీలను విజయవంతంగా నిర్వహించడంతో హైదరాబాద్ కీర్తి అంతర్జాతీయంగా మరింత పెరిగింది. ప్రపంచస్థాయికి ఏమాత్రం తీసిపోకుండా నిర్వహించిన ఇ-రేస్ పోటీలకు దేశంలోనే తొలిసారిగా భాగ్యనగరం అతిథ్యం ఇవ్వడం తెలుగువారందరికీ గర్వకారణం.ఎలక్ట్రిక్ కార్లతో ఈ పోటీలను చూసేందుకు సినీతారలు, ఇతర సెలబ్రేటీలు తరలివచ్చి పోటీలకు వన్నె తెచ్చారు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### న్యాయవ్యవస్థ బలోపేతం కావాలి

ఎట్టకేలకు సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ఖాళీలు పూర్తిగా భర్తీ కావడం సంతోషదాయకం.ఇందుకు గతకొంత కాలంగా సుప్రీం కోర్టు కొలీజియం చూపిస్తున్న చొరవ ఫలితమేనని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఇందుకు వారిని అభినందించాలి. అలాగే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా రాష్ట్రాల హైకోర్టులు, ఆ కింది కోర్టులలో న్యాయమూర్తులు, ఇతర సిబ్బంది ఖాళీలను యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేయాలి. కేంద్రంలోని వివిధ ట్రిబ్యునళ్లు, నేరపరిశోధన విభాగాల్లోని ఖాళీలను కూడా భర్తీ చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా గట్టి కృషి జరగాలి. దశాబ్దాల తరబడి లక్షల సంఖ్యలో కేసులు పరిష్కారం కావడం లేదు. నేరగాళ్లకు శిక్షపడటం లేదు.దీంతో ఘరానాపెద్దలు, మోసగాళ్లు మరింత రెచ్చిపోతున్నారు.న్యాయవ్యవస్థకు సవాళ్లు విసురుతున్నారు. కేంద్రంలో పూర్తిమెజారిటీతో అధికారంలో ఉన్న పాలకులు ఎటువంటి సంకుచిత ఆలోచనలకు,అనుమానాలకు తావివ్వకుండాన్యాయవ్యవస్థ బలోపేతానికి చిత్తశుద్ధితో పనిచేయాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ధాన్యం డబ్బులేవి?

రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు దాదాపు నిలిచిపోయాయి. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యం కొనే నాథుడు లేక కల్లాల్లోనే సగం ధాన్యం ఉండిపోయింది. ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోవడంతో ఇంకా నూర్చవలసిన కుప్పలు కూడా రైతులు అలాగే ఉంచేశారు. రోజులు గడచిన కొద్దీ ధాన్యమంతా ఎలుకలపాలు అవుతోంది.మరోవైపు అమ్మిన ధాన్యానికి నెలలు గడుస్తున్నా డబ్బురాని దుస్థితి నెలకొంది. తీసుకువచ్చిన రుణాలకు రోజురోజుకువడ్డీ భారం పెరిగిపోతున్నాయి. ఈ పాలకుల అసమర్థ పాలనతో రైతులపరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

-ఉప్పలపాటి రాజా, గంగన్నపాడెం, ఏలూరుజిల్లా

### భాషా పండితుల సమస్యలు తీర్చండి!

దశాబ్దాల నుండి ద్వితీయశ్రేణి భాషాపండితులుగా పనిచేస్తున్న పండితులను స్కూల్ అసిస్టెంట్ స్థాయికి పెంచాలనే సంకల్పంతో,వారి సమస్యలను అర్థంచేసుకున్న మాతృభాషాభిమాని, కవి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 2018 ప్రపంచతెలుగు మహాసభల సందర్భంగా హామీ ఇవ్వడం భాషాపండితులకు సంతోషాన్నిఇచ్చింది.అందుకు అనుగుణంగా చర్యలకు పూనుకున్నది.జీవో2,3లను కూడా జారీచేసింది. ఎలాంటి పదోన్నతులు లేక పదవీవిరమణ చేస్తున్న భాషాపండితుల కలను సాకారంచేసేదిశగా తెలంగాణప్రభుత్వంచర్యలు చేపట్టాలి.

-యాడవరం చంద్రకాంత్‌గౌడ్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రభుత్వ బడుల్లో డిజిటల్ విద్య

**రాష్ట్రంలోని 26,065 ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో చదువుతున్న 18,84,169 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య, నమోదు, హాజరు, కొన సాగింపుతోపాటు దశలవారీగా డిజిటల్ విద్యావిధానాన్ని ప్రవేశ పెట్టి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపర్చేందుకు మౌలికవసతుల ఏర్పాటుకై ఈ పథకం రూపొందించబడింది. ఇందుకోసం 7,289 కోట్ల రూపాయలతో 'మన ఊరు-మ బడి' ప్రణాళికకు రాష్ట్రమంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2021-22 విద్యాసంవత్సరంలో మొదటి దశలో 65 శాతం (సుమారు 13 లక్షల మంది) విద్యార్థులను కవర్ చేసేలా మొత్తం పాఠశాలల్లో ప్రస్తుత విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమోదు ఎక్కువగా ఉన్న 9,123 (35 శాతం) పాఠశాలల్లో ఈ పథకం ప్రారంభించనుంది.**



డా.సంగని మల్లేశ్వర్

ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలు రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమ పథకాలు, వైద్యం, విద్యావ్యాప్తి, ఇతర వేటి పరిష్కారానికి ఉమ్మడి రాష్ట్రంలో ప్రయారిటీ కాలేదు. మిలిదశ ఉద్యమ సమయంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన కేజి టు పిజి హామీకి కట్టుబడి నిర్మించిన 'మన ఊరు-మన బడి' తొలి దశలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 700 పాఠశాలలను ఒకేరోజు ప్రారంభించడం సంతోషకరం. విద్యార్థులు పకలతో వచ్చి పట్టాతో ఇంటికి వెళ్లే విధంగా నాడు మహాత్మాజ్యోతిరావు పూలే బహుజనులకు విద్య లేకపోవడం ప్రధాన కారణం అనే సత్యాన్ని గుర్తించి విద్యాభివృద్ధికి కృషి చేస్తే నేడు ముఖ్యమంత్రి భావితరానికి బతుకునిచ్చే గురుకులాలు స్థాపించి తరతరాలు గుర్తించే బీజమై అక్షరజ్యోతిని వెలిగించేందుకు అధునాతన హంగులతో ఒకే చోట జ్ఞాననిధి ఏర్పాటుచేశారు. రాష్ట్రప్రభుత్వం చేపట్టిన 'మన ఊరు- మన బడి' బుడిబుడి అడుగులు వేస్తున్నది. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటలో రూ.11.50 కోట్ల వ్యయంతో నిర్మించారు. గుణాత్మక మార్పుకు ఒడిగట్టి భావిభారత సరస్వతి పుత్రులకు వెలుతురునిచ్చే విధంగా ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ, బాలికల గురుకులాలు తీర్చిదిద్ది, జీవితగమ్యానికి దారిచూపిన కేజీ టు పిజి సత్ఫలితాలు ఇస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత విద్యాప్రమాణాలకు ప్రభుత్వం పెద్దపీట వేయడం వల్ల సర్కారు బడి వద్దు అనే రోజులు పోయి సర్కారు బడి ముద్దు అనే రోజులొచ్చాయి. విద్యారంగంలో కేసిఆర్ సమూల మార్పులు తెచ్చారు. ఒకతరం చదివితే ఇక ఆ సమాజానికి తిరుగులేదని నమ్మి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలను పెంచేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీనితో తెలంగాణ సర్కారు బడులకు ప్రాధాన్యం పెరిగింది. ప్రభుత్వ గురుకులాల్లో అడ్మిషన్ల కోసం పెరుగుతున్న పోటీ ఇందుకు నిదర్శనం. మన ఊరు- మన బడి కోసం తొలివిడతలో భాగంగా ఎంపికచేసిన పాఠశాలలు 2023 ఫిబ్రవరి 1న ప్రారంభించబడ్డాయి. అందులో భాగంగా ఇటీవల ఆరెకరాల విస్తీర్ణంలో ప్రారంభించిన గంభీరావు పేట కేజి టు పీజి క్యాంపస్ కార్పొరేట్ విద్యాసంస్థలను అధిగమించింది. మొత్తం 70 తరగతి గదుల్లో 3500 మంది తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మీడియంలో అభ్యసించేందుకు ఆధునిక హంగులతో



ఎడ్యుకేషన్ హబ్‌లా ఈ సముదాయం నిర్మించబడింది. 'మన ఊరు- మనబడి' అనేది కేవలం ఒక ప్రభుత్వ కార్యక్రమం లాగా కాకుండా ప్రజలు కూడా భాగస్వాములై ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ముందుకు రావాలని కెటిఆర్ 'గిఫ్ట్ ఏ స్మైల్'లో భాగంగా పిలుపునిచ్చారు. భాగస్వాములను చేసేందుకు ఆకర్షితమైన ఆఫర్ ఇచ్చింది. ఒక ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేసేందుకు రూ. ఒక కోటి, అంతకుమించి ఆర్థిక సహాయంచేస్తే దాతలు సూచించిన పేరును ఆ పాఠశాలకు, రూ.10 లక్షలకుపైగా సహాయం అందిస్తే దాతలు సూచించిన పేరును ఒక తరగతి గదికి పెట్టుకొని సార్థకం చేసుకోవాలని తెలంగాణప్రభుత్వం ఆహ్వానించింది. నిన్న,మొన్నటి దాకా శిథిలావస్థలో కునారిల్లిన పాఠశాలలు సైతం నేడు అధునాతన హంగులతో కొత్త సొగసును సంతరించుకుంటూ, రాష్ట్రం అంతటా అసలు, సిసలైన సరస్వతీ నిలయాలుగా మారుతున్నాయి. విద్యాప్రమాణాలు పెంచేందుకే రాష్ట్ర ప్రభుత్వం తొలిగా గురుకులాలకు శ్రీకారం చుట్టింది. మన ఊరు- మన బడి అనేది తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన అద్భుతమైన పథకం. వచ్చిన ఆదరణతో కొత్త ఒరవడి 'మన ఊరు-మనబడి' కార్యక్రమంతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలలను ఆధునీకరించి విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేయడమే సర్కారు ఉద్దేశం. మానవ జన్మకు ఇంకేం కావాలి. తనకు జన్మనిచ్చిన ఊరుకు ఏమైనా చేద్దామనే ఆలోచన అందరికి రాదు. ఒకవేళ జన్మసార్థకత చేసుకోవడానికి కొన్నిసార్లు ప్రయత్నం చేసినా అవకాశం దొరకదు. బతుకు తెరువు కోసం విదేశాలకు వెళ్లి నాలుగు పైసలు కూడపెట్టుకున్నాకా తనకు ఓనమాలు నేర్పిన బడి అనే దేవాలయంలో పూజలు చేద్దామంటే సమయం కుదరదు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో రూపురేఖలు మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం 2021 బడ్జెట్ సమావేశాల్లో కొత్త పథకాన్ని ప్రకటించింది. రాష్ట్రంలోని 26,065 ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో చదువుతున్న 18,84,169 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య, నమోదు, హాజరు, కొన సాగింపుతోపాటు దశలవారీగా డిజిటల్ విద్యావిధానాన్ని ప్రవేశ పెట్టి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపర్చేందుకు మౌలికవసతుల ఏర్పాటుకై ఈ పథకం రూపొందించబడింది. ఇందుకోసం 7,289 కోట్ల రూపాయలతో 'మన ఊరు-మ బడి' ప్రణాళికకు రాష్ట్రమంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2021-22 విద్యాసంవత్సరంలో మొదటి దశలో 65 శాతం (సుమారు 13 లక్షల మంది) విద్యార్థులను కవర్ చేసేలా మొత్తం పాఠశాలల్లో ప్రస్తుత విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమోదు ఎక్కువగా ఉన్న 9,123 (35 శాతం) పాఠశాలల్లో ఈ పథకం ప్రారంభించనుంది. ఇందుకోసం మొదటి దశలో దాదాపు రూ.3,497.62 కోట్లుఖర్చు చేయనున్నారు. పిల్లల చదువులకు సరికొత్త భరోసాను కెసిఆర్ ప్రభుత్వం కల్పించింది. 2023-24 వార్షిక బడ్జెట్ మొత్తంలో విద్యారంగానికి 10.2 శాతం నిధులు, 29,616 కోట్లు కేటాయించి కెసిఆర్ చిత్తశుద్ధిని చాటుకున్నారు. ●

# కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు ప్రజానుకూలమేనా?



శ్రీనివాస్ గుండోజు

ప్రజాస్వామ్యంలో పాలకులు ప్రజలకు సేవకులు మాత్రమే. రాజులు కారనే అక్షర సత్యాలను నేటి పాలకులు మరచిపోతున్నట్టు కనిపిస్తోంది. కేంద్రంలోని సర్కార్ తీరు చూస్తుంటే ప్రభుత్వరంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణ, వాటాల అమ్మకాలు, ఒకరిద్దరు కార్పొరేట్ బడాబాబుల అర్హతలేని కంపెనీలకు ప్రభుత్వ కాంట్రాక్టులు అప్పగింత, అంబానీ, అదానీలకు అప్పనంగా జాతి సంపదను దోచిపెట్టడాలు, కార్పొరేట్ శక్తులకు లబ్ధిచేకూరేలా వ్యవసాయ సాగుచట్టాల రూపకల్పన, పెట్రోల్, డీజిల్, నిత్యావసర సరుకుల ధరల పెరుగుదల, ఆహార పదార్థాలపై అంత్యక్రియలపై జిఎస్టీ వడ్డింపులు లాంటి నిర్ణయాలపై ఎన్నో విమర్శలు, ఆరోపణలు కేంద్ర ప్రభుత్వంపై గత కొన్ని సంవత్సరాలుగా వస్తున్నప్పటికీ ప్రజాక్షేత్రంలో ప్రజాస్వామ్య ప్రభుత్వంలో అధికారంలో ఉన్న పాలకులు ఆయా ప్రభుత్వ నిర్ణయాలపై, చట్టాలపై ఆరోపణలకు, విమర్శలకు స్పందించకపోవడం నిజంగా శోచనీయం. ఈ తీరుతో కేంద్రప్రభుత్వానికి సామాన్య ప్రజలు, విద్యావంతులు, మేధావులు దూరం అయ్యే అవకాశాలు లేకపోలేదు. ఇక అదానీ షేర్లపై హిండెన్‌బర్గ్ సంస్థ వెల్లడించిన సంచలన నివేదిక ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నప్పటికీ,అదానీ నష్టపోతే దేశంలోని ప్రజలు ఇన్వెస్ట్ చేసిన ఎల్ఐసి, ఎసిబిఐ లాంటి సంస్థలు నష్టపోవాల్సిన విధంగా పరిస్థితులు తయారయ్యాయనే విషయాలపై సైతం కేంద్రం ఇప్పటివరకు స్పందించకపోవడం, అదానీ చేస్తున్న ఆర్థిక కుంభకోణాలకు కేంద్రం ఫుల్ సపోర్టు ఉందనే ఆరోపణలకు బలం చేకూరుస్తోంది. 2009 నాటి సత్యం కుంభకోణాన్ని ఒసారి పరిశీలిస్తే లేని లాభాలు ఉన్నట్లు చూపించి 8వేల కోట్ల మోసానికి పాల్పడ్డ సత్యం రామలింగరాజుకు కోర్టు ఏడుయేళ్ల జైలు శిక్ష వేసి 14 ఏళ్లపాటు సెక్యూరిటీస్ మార్కెట్‌లోకి అడుగు పెట్టకుండా రామలింగరాజుపై నిషేధాజ్ఞలు విధించింది. అప్పట్లో సత్యం స్కాం మాత్రమే దేశంలో అతిపెద్ద ఆర్థిక కుంభకోణం. కానీ ఇప్పుడు ప్రపంచ కార్పొరేట్ చరిత్రలోనే అతిపెద్ద ఆర్థిక కుంభకోణంగా హిండెన్‌బర్గ్ రీసెర్చ్ అదానీ స్కామ్‌ను బయటపెట్టింది. సమన్యాయం పాటించి కోర్టులు శిక్షవేస్తే అదానీకి 700 ఏళ్ల శిక్ష పడుతుందని ఆర్థిక విశ్లేషకుల అంచనా. మరి కేంద్ర ప్రభుత్వం అదానీ చేసిన అతిపెద్ద ఆర్థిక కుంభకోణంపై విచారణ చేపట్టి శిక్షించగలదా? అంటే ఖచ్చితంగా 'నో' అనే చెప్పాలి. ఎందుకంటే కేంద్రప్రభుత్వం అదానికీ ఎలా సహకరిస్తూ వస్తోందో అదానీ కోసం చట్టాలను, నిబంధనలను మారుస్తూ జాతి సంపదను అదానీకి దోచిపెడుతోందో పలువురు ఆర్థిక నిపుణులు పలు సందర్భాల్లో చేసిన విమర్శలకు కేంద్రం జవాబు ఇవ్వని పరిస్థితులను పరిశీలిస్తే అర్థమవుతుంది. అదానీ వ్యవహారానికి సంబంధించి అదానీకి కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఫలితంగా అదానీ అక్రమంగా ప్రభుత్వ కాంట్రాక్టులు, ప్రభుత్వ రంగ సంస్థలు పొందడం,కేవలం గడచిన మూడేళ్లలోనే ప్రపంచ కుబేరుల పంచన అదానీ చేరడం జరిగిందని పలువురు మేధావులు, విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ మేరకు ఆయా మేధావులు, విశ్లేషకులు వెలువరుస్తున్న విషయాలను చూస్తే వారి ఆరోపణల్లో నిజాలు ఉన్నాయనే భావన కలుగుతుంది. 2018లో అహ్మదాబాద్, మంగుళూరు, లక్నో, జైపూర్, గౌహతి, తిరువనంతపురం లాంటి ఆరు విమానాశ్రయాలను కేంద్రం ప్రైవేట్‌పరం చేయాలని నిర్ణయించినప్పుడు ఇందులో నాలుగు విమానాశ్రయాలు మంచి లాభాల్లో ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం అమ్మకానికి పెట్టడం జరిగింది. ఆయా నిబంధనలతో ముఖ్యంగా విమానాశ్రయం బిడ్డింగ్‌లో పాల్గొనే సంస్థ గతంలో విమానాశ్రయాలను నిర్వహించిన అనుభవం కలిగి ఉండాలి. ఒకే సంస్థకు రెండు విమానాశ్రయాలను కేటాయించకూడదు. అలాగే 30 ఏళ్లకు మించి విమానాశ్రయాలను లీజుకు ఇవ్వకూడదు. కేంద్రం నీతి ఆయోగ్ నిబంధనలను పాటించినట్లయితే అదానీ కంపెనీకి ఒక్క విమానాశ్రయాన్ని సైతం కట్టబెట్టే అవకాశమే లేదని విశ్లేషకులు తెలుపుతున్నారు. కానీ 2019లో ఒకటికాదు, రెండు కాదు ఏకంగా ఆరు విమానాశ్రయాలను, 30 ఏళ్లు కాదు ఏకంగా 50 ఏళ్లపాటు నిర్వహించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం అప్పచెప్పేసింది. గత విమానాశ్రయాల బిడ్డింగ్‌ల విషయాలను తరచిచూస్తే, విమానాశ్రయాలను నిర్వహించడంలో విశేష అనుభవం కలిగిన జిఎంఆర్ కంపెనీ తాము ఢిల్లీ, ముంబై రెండు ఎయిర్‌పోర్ట్‌లను నిర్వహిస్తామని అడిగినప్పటికీ ఒకే కంపెనీకి రెండు ఎయిర్‌పోర్టులు ఇవ్వరాదనే డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్ అఫైర్స్ నిబంధనలను అనుసరించి జిఎంఆర్ ప్రపోజల్‌ను తిరస్కరించిన సందర్భాలున్నాయి.ఒక్క విమానాశ్రాయలే కాదు అదానీ సొంతం చేసుకున్న ఏ ప్రభుత్వరంగ సంస్థ అమ్మకం, కొనుగోలు తీరును పరిశీలించినా అదానీ కోసం కేంద్రం చట్టాలను, నిబంధనలను సవరించి, తుంగలోతొక్కేసి ఏవిధంగా జాతి సంపదను అదానీకి కట్టబెడుతూ వెళుతున్నాదో అర్థమవుతుంది. సామాన్యులపై పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలను భారం వేస్తూ, దేశంకోసం దేశభక్తి పేరుతో తన తప్పిదాలను ఏవిధంగా సమర్థించుకోగలదో కేంద్రం దేశ ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉంది. ●

# ఆర్థిక సవాళ్లతో సతమతమవుతున్న పాకిస్థాన్

డా.ఎ.కుమారస్వామి

పాకిస్థాన్‌లో రోజురోజుకు దిగజారిపోతున్న ఆర్థిక వ్యవస్థ ఒకవైపు, వరదల కారణంగా మూడోవంతు భూభాగం తీవ్రంగా దెబ్బతిని పంట ఉత్పత్తి చేసే భూ కమతాలు, ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. మతతత్వ, ఉగ్రవాదంతో ప్రపంచ దేశాలను భయభ్రాంతులకు గురిచేసిన పాకిస్థాన్ నేడు అదే ఉగ్రవాద చర్యలతో ఆర్థికవ్యవస్థ క్షీణించి అస్థిరపాలన పర్యవసానంగా కనీసం ప్రజలకు తినడానికి తిండి కూడా అందించలేని దౌర్భాగ్యమైన స్థితి. మరోవైపు బెలూచిస్థాన్ ప్రాంత ప్రజలు భారత్‌లో చేరతామని పాక్‌కి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారు. ప్రస్తుతం పాకిస్థాన్ పరిస్థితి శ్రీలంకలో ఉన్న సంక్షోభాన్ని తలపిస్తుంది. వీటన్నింటికితోడుగా అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ నుండి రుణం పొందే అవకాశం కష్టతరంగా మారింది. అణ్వస్త్ర దేశంగా విర్రవీగే పాకిస్థాన్ నేడు అప్పులకోసం విదేశాల ముందు మోకరిల్లాల్సిన పరిస్థితి దాపురించింది అంటూ ఏకంగా పాకిస్థాన్ ప్రధాన మంత్రి షహబాజ్ షరీఫ్ చేసిన వ్యాఖ్యలు పాక్ దుస్థితికి తార్కాణం. దక్షిణాసియా దేశమైన పాకిస్థాన్ భారతదేశం కంటే ఒక రోజు ముందు స్వాతంత్య్రం సాధించింది. పాకిస్థాన్ సారవంతమైన నేలను కలిగిన దేశం. స్వాతంత్య్రానంతరం రాజ్యాంగాన్ని, పాలన వ్యవస్థను, ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిర్వీర్యం చేస్తూ వచ్చింది. పాకిస్థాన్ ఆర్థిక సంక్షోభంతో బియ్యం,గోధుమలు, వంట గ్యాస్ వంటి కనీస అవసరాల కోసం ప్రజలు ఘర్షణ పడుతున్న సంఘటనలు ప్రసార మాధ్యమాల్లో సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పాకిస్థాన్‌లో 2022తో పోలిస్తే 2023 జనవరి నాటికి విపరీతంగా ధరలపెరుగుదలతో ప్రజలకు పూటగడవడమే కష్టంగా మారి,నిత్యావసరాల సరుకుల లేమితో కొట్టుమిట్టాడుతోంది. గత సంవత్సరం గ్యాస్ సిలిండర్ ధర రూ. 2373 ఉండగా, ఈ సంవత్సరం జనవరి నాటికి రూ.2680కి చేరింది. పెసరపప్పు కిలో రూ.172 ఉండగా నేడు రూ.260, కిలో చికెన్ రూ.203 ఉండగా, నేడు రూ.366కు పెరిగింది. గత సంవత్సరం డజన్ అరటిపండ్లు రూ.83 దగా ఈ సంవత్సరం రూ.120కి పెరిగింది. 20కిలోల గోధుమపిండి ధర రూ.1112 ఉండగా ఈ ఏడాదికి రూ.1812కు చేరింది. ప్రస్తుతం విదేశీ మారక నిల్వలు 10.19 బిలియన్ అమెరికన్ డాలర్లకు చేరడంతో మూడు వారాలకు సరిపడా దిగుమతులను మాత్రమే కొనుగోలు చేసే అవకాశం ఉంది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 50 శాతానికిపైగా క్షీణించాయి. పాకిస్థాన్ ప్రభుత్వం తన ఆదాయంలో ఎక్కువ శాతం రక్షణ రంగానికి ఖర్చు చేస్తోంది. దీంతో ప్రస్తుతం పాకిస్థాన్ ద్రవ్యోల్బణం రేటు 28.7 శాతంగా ఉంది. దీంతో పాకిస్థాన్ ఆర్థిక సహాయం కోసం యూఏఈ, సౌదీ అరేబియా లాంటి దేశాల వైపు చూస్తోంది. పాకిస్థాన్‌లో 2010నుంచి 2020 వరకు ఎకనామిక్ గ్రోత్ కేవలం 1.5శాతం మాత్రమేఉంది.పాకిస్థాన్‌కు అప్పులు కూడా పుట్టడం లేదు. తమది చెప్పుకోవడానికి అణ్వస్త్ర దేశమైనా అప్పుల కోసం అడుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్వయంగా పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ వాపోయారు.దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సమయంలో మిత్రదేశాల నుంచి మరిన్ని రుణాలను అడగాల్సి రావడం ఇబ్బందికరంగా మారింది. గత 70ఏళ్ల కాలంలో ప్రభుత్వాలు ఆర్థికపరమైన సవాళ్లను ఎదుర్కోలేకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితి ఏర్పడింది. విదేశాల



నుంచి అప్పులు తీసుకోవడం పరిష్కారం కాదన్న షహబాజ్ షరీఫ్ ఆ తర్వాత రుణాలు చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. ప్రస్తుతం సౌదీ అరేబియా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్,పాకిస్థాన్‌కు రుణాలను మంజూరు చేస్తూ ఆదుకుంటున్నాయి. పాకిస్థాన్ పెంచి పోషించిన తెహ్రీక్ ఇ తాలిబాన్ పాకిస్థాన్‌కు కొత్త తలనొప్పిగా మారారు. తాలిబన్లు పాకిస్థాన్‌కు అత్యంత కీలక ప్రాంతాలైన ఖైబర్ ఫక్తున్‌ఖ్వా, బెలూచిస్థాన్, పంజాబ్ లాంటి ప్రదేశాల్లో సైన్యం, పోలీసు టార్గెట్‌గా పనిచేస్తూ అనేక ఉగ్రవాద సంస్థలను తమలో కలుపుకుని పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా పనిచేస్తున్నారు. ఇక్కడ చెప్పుకోవలసిన మరో అంశం ఏంటంటే పాకిస్థాన్‌లో బెలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీలను తాలిబన్లు తమ సంస్థలో విలీనం చేసుకున్నట్లు కూడా పాకిస్థాన్ నిఘావర్గాలు పేర్కొన్నాయి. పాకిస్థాన్ స్థానిక యువకులను తాలిబన్లు సైన్యంలో చేర్చుకుంటూ, ఆయుధ శిక్షణ కూడా అందిస్తుంది. దీంతో పాకిస్థాన్ ప్రభుత్వం తాలిబన్లు తమను కఠినంగా అణచివేస్తారని భయాందోళనకు గురి అవుతుంది. ఒకవేళ తాలిబన్ల మీద పాకిస్థాన్ యుద్ధం చేయాల్సి వస్తే ఎదుర్కోలేని దుస్థితి నెలకొంది. అఫ్ఘనిస్థాన్ దగ్గర నాటో దళాలకు చెందిన సుమారుగా 22వేల వాహనాలు, వీటితోపాటుగా అమెరికా సైన్యం దాదాపు 64వేల మిషన్ గన్స్‌ను అఫ్ఘాన్‌లోనే వదిలివెళ్లారు.ఎం16,ఏ47 రకానికి చెందిన ఆయుధాలు సమారుగా మూడు లక్షలకుపైగా అఫ్ఘాన్‌లో ఉన్నట్లుగా సమాచారం. కాబట్టి ఇంత ఆధునికమైన ఆయుధాలు, కమ్యూనికేషన్ వ్యవస్థ కలిగిన తాలిబన్ల మీద పాకిస్థాన్ సైన్యం ఏవిధంగా విజయం సాధించగలదు? తినడానికి తిండి లేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎదిరించగలరా? అనే ప్రశ్న తలెత్తుతోంది. గణాంకాల ప్రకారం కేవలం 68శాతం మంది పిల్లలుమాత్రమే ప్రాథమిక విద్యను పూర్తి చేసినట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. వీటితోపాటుగా ప్రపంచంలోనే అతి తక్కువగా అక్షరాస్యత కలిగినదేశం.అక్కడ 34.8శాతం మిలిటెంట్లవైపు ఆకర్షిస్తున్న హక్కానీ యూనివర్సిటీలు కాకుండా పూర్వవైభవం తీసుకొచ్చి యువతను దేశాభివృద్ధికి పాల్పడేవారిలా విద్యావ్యవస్థను తీసుకొచ్చి అందరికీ విద్యను అందించాలి. విద్యవైపు మళ్లించి వారిని అత్యున్నత పౌరులుగా తీర్చిదిద్ది ఆ దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడినట్లయితే ప్రపంచమంతా కూడా సంతోషిస్తుంది. భారత్‌తో సత్సంబంధాలు ఏర్పరచుకోవటమే పాక్‌కి మేలు అంటూ పాకిస్థాన్ రక్షణనిపుణులు ప్రభుత్వానికి సలహాఇస్తున్నారు. దీంతోనే పాకిస్థాన్ శ్రేయస్సు ముడిపడి ఉంది అంటున్నారు. స్వాతంత్య్ర కాలం నుంచి కాశ్మీర్ విషయంలో కాశ్మీర్ పాకిస్థాన్‌దే అంటూ నానా యాగి చేసిన పాకిస్థాన్ కాశ్మీర్ అంశంపైనా సామరస్యపూర్వకంగా ఒక నిర్ణయానికి రావాలి. తద్వారా రెండుదేశాలు అభివృద్ధి సాధిస్తాయని పాక్ ఉపదేశించే వచనం అందుకుంది. భారత్‌తో మూడుయుద్ధాల్లో తలపడ్డ వాటివల్ల కష్టాలు, పేదరికం, నిరుద్యోగం మిగిలాయి. మూడు యుద్ధాలతో ఇప్పుడు తాము పాఠాలు నేర్చుకున్నాం అన్నారు.ఇప్పుడు శాంతియుతంగా జీవించాలని అనుకుంటున్నామని కాశ్మీర్‌వంటి సమస్యలపై భారత ప్రధాని మోదీ నిజాయితీగా చర్చలు జరపాలని పాక్ ప్రధాని పిలుపునిచ్చారు. పాకిస్థాన్‌లోని ఆర్థిక సంక్షోభానికి అనేక కారణాలున్నాయి. ముఖ్యంగా రాజకీయ అనిశ్చితి కారణంగా ఏ ప్రభుత్వం కూడా సంవత్సరాలు కొనసాగే పరిస్థితి లేదు. పైగా ఆర్మీ జనరల్స్ పాలనలో జోక్యం పాకిస్థాన్ పాలనా వైఫల్యానికి ఒక కారణంగా భావించవచ్చు. ఇమ్రాన్‌ఖాన్ పాలన కాలంలోనే ఆర్థిక వ్యవస్థ కట్టడి కోసం ప్రభుత్వం అనేక చర్యలను ప్రారంభించింది. ఏకంగా ప్రభుత్వం వాహనాలను, అమెరికాలోని పాకిస్థాన్‌కు చెందిన విలువైన భవనాన్ని అమ్ముకోవడం ఈపరిస్థితికి పరాకాష్ఠగా చెప్పవచ్చు. 1971 సంవత్సరంలో ఏకంగా బంగ్లాదేశ్ స్వాతంత్ర కోసమే కృషి చేసిన దేశం మనది. భారతదేశం సర్వేజనా సుఖినోభవంతు కోరుకుంటోంది. ప్రపంచ శాంతికి కృషి చేస్తోంది. కాబట్టి ఇప్పటికైనా పాకిస్థాన్ గుణపాఠం నేర్చుకుని నిజంగా నేర్చుకున్నట్లయితే కాశ్మీర్ విషయాన్ని ముందుకు వచ్చి ఖచ్చితంగా అది భారత భూభాగానికి అందించాల్సిన అవసరం ఉంది. ●

# భక్తిశ్రద్ధలతో ప్రథమ ఫలాల పండుగ

## --సెయిరట్ పాల్ దేవాలయంలో ఘనంగా ఉత్సవాలు

మంగళగిరి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : స్థానిక సెయింట్ పాల్ లూథరన్ దేవాలయంలో ఆదివారం ప్రథమ ఫలాల పండుగ అట్టహాసంగా జరిగింది. ఈ పండుగ వేడుకల్లో దేవాలయ నిర్వాహకులు దేవాలయాన్ని సుందరంగా అలంకరించారు. కూరగాయలు, పండ్లు, పూలతో సర్వాంగ



సుందరంగా దేవాలయాన్ని తీర్చిదిద్దారు. దేవాలయం మొత్తం కళకళ లాడింది. ప్యారిష్ పాస్టర్ బి.జోసెఫ్ అదనపు పాస్టర్ భక్తులను ఉద్దేశించి వాక్యోపదేశం చేశారు. క్రైస్తవుల ఆరాధ్యంగా భావించే పరిశుద్ధ గ్రంథం బైబిల్‌లో ఉన్న ప్రథమ ఫలాల పండుగ ఉద్దేశ్యాలను భక్తులకు



వినిపించారు. ఈ సందర్భంగా నాటి రోజుల్లో ప్రథమ ఫలాలు పండుగను ఎలాగ జరుపుకుంటారు నేటి పరిస్థితుల్లో ఆ పండుగ నిర్వహించుకునే తీరు తెన్నులను వివరించారు. భక్తులు యేసు చూపిన మార్గంలో నడవాలంటే మారుమనసును పొంది ఆత్మీయంగా బలపడాలన్నారు. క్రీస్తుమార్గం అనుసరణీయమని క్రైస్తవ్యం ఒక జీవన విధానమని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో సంఘ పెద్దలు వెండి పాత్రను దేవాలయానికి బహుకరించారు. అనంతరం దేవాలయంలో ఏర్పాటుచేసిన కూరగాయలు, పండ్లు ఇతర వస్తువులను దేవాలయ నిబంధనల మేరకు భక్తులకు కేటాయించారు.

## అమరావతిని రాజధానిగా కేంద్రం పార్లమెంట్‌లో పేర్కొనటం అభినందనీయం

గుంటూరు విద్య, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : అమరావతి ఉద్యమ సమన్వయ కమిటీ, రాజధాని రైతుల పరిరక్షణ సమితి, లీగల్ మరియు ఫైనాన్స్ కమిటీ సభ్యుల పత్రికా విలేకరుల సమావేశం స్థానిక రింగురోడ్డులోని మౌర్యఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాదల శ్రీనివాసు మాట్లాడుతూ అమరావతి ఉద్యమం భవిష్యత్తు కార్యాచరణ, న్యాయపోరాటంపై చర్చ




జరిపామన్నారు. రాజధాని అమరావతి విషయంలో విజయసాయిరెడ్డి రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో లేవనెత్తిన ప్రశ్నకు రాజధానిగా అమరావతి అని స్పష్టంచేశారు. విజయసాయిరెడ్డి పార్లమెంట్‌లో ప్రశ్న అడిగి మాకు మేలు చేశారన్నారు. రాజధానిగా అమరావతిని కేంద్రం ఆమోదించిందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు కేంద్రం కూడా సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిందన్నారు. 2019 తర్వాత పరిణామాల నేపథ్యంలో హైకోర్టు తీర్పును సవాల్‌చేస్తూ రాష్ట్రప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్ళిన సంగతి తెలిసిందే... శివరామకృష్ణన్ కమిటీ నివేదిక అమలు చేయలేదని సజ్జల కొత్తపల్లవి అందుకున్నారన్నారు. అసెంబ్లీ సాక్షిగా అమరావతికి అంగీకరించి మళ్ళీ విశాఖ రాజధాని అన్నది మీరు. కేంద్రప్రభుత్వ కార్యాలయాలు త్వరగా ఏర్పాటయ్యేలా చూడాలన్నారు. వాటి నిర్మాణానికి అవసరమైన రోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.

-అమరావతి ఐకాస నేత ధనేకుల రామారావు మాట్లాడుతూ.. ఫిబ్రవరి 23న రాజధాని కేసులు సుప్రీంకోర్టులో విచారణకు రానున్నాయి. కేంద్ర ప్రభుత్వం వేసిన అఫిడవిట్ అమరావతికి అనుకూలంగా ఉంది. విభజన చట్టం ప్రకారమే అమరావతి రాజధానిగా ఏర్పాడైంది. విభజన హామీల అమలుపై ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి చేయకపోవడం దారుణమన్నారు. రాజధానికి అమరావతి భూములిచ్చిన రైతులు నిరంతరం పోరాటం చేస్తూనే ఉన్నారు, మాకు 151మంది సభ్యుల బలం ఉందని రాజధాని మారుస్తామంటే కుదరదన్నారు.

--ఐకాస నేత కళ్ళం రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ విజయసాయిరెడ్డి ఒకటి అనుకుంటే మరోకటి జరిగింది. వివేకానందరెడ్డి హత్యకేసు నుంచి దృష్టి మరల్చడానికి సజ్జల శివరామకృష్ణన్ కమిటీ ప్రస్తావన తెచ్చారు. ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్దిపొందాలని వైసీపీ ప్రభుత్వం చూస్తోందన్నారు. అమరావతిపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. పత్రికా విలేకరుల సమావేశంలో ధనేకుల రామారావు, కళ్ళం రాజశేఖరరెడ్డి, భాగ్యరావు, ఆకుల ఉమామహేశ్వరరావు, బ్రహ్మయ్య, కొరకల్లు రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కేశా గ్యామా తండాల రహదారి అభివృద్ధిపై పాలకుల నిర్లక్ష్యం

ఎ కొండూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం కృష్ణారావుపాలెం జాతీయ రహదారి-30 ఎన్‌ఎస్‌పి వంతెన నుండి కేశా, గ్యామా తండా గ్రామ పంచాయతీకి వెళ్లే సుమారు 2.5 కి.మీ తారు రోడ్డు పూర్తిగా ధ్వంసమై తారులేచి రాళ్లు బైటపడి, గుంతలు పడటంతో సుమారు 10 సంవత్సరాలు కావస్తున్నా సంబంధిత



అధికారులు గాని, ప్రజా ప్రతినిధులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని గిరిజన లంబాడాలు ఆరోపించారు. ఈ ధ్వంసమైన 2.5 కి.మీ రహదారి విషయమై తిరువూరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొనివెళ్లి 8 సంవత్సరాలు కావస్తున్నా ఏ మాత్రం రోడ్డు అభివృద్ధి గురించి పట్టించుకోవడం లేదని, ఎన్నికల సమయంలో ఓట్లకోసం వస్తారు తప్ప మిగతా సమయాల్లో తమ తండా గ్రామాలకు కన్నెత్తి చూడరని ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్య వైఖరిని గిరిజనులు ఆక్షేపించారు. ఈ రహదారి పూర్తిగా ధ్వంసం కావడం వల్ల రాత్రి సమయాల్లో ద్విచక్ర వాహనాలు ఢీకొని ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ రహదారిపై ఉన్న వాగు వరద పొంగి ప్రవహించడంతో గత వర్షాకాలంలో రహదారిపై వరద నీరు చేరడంతో ముఖ్యంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు వాగు దాటి వెళ్లడానికి సాహసించక వరద తగ్గుముఖం పట్టేవరకు తండా గ్రామాల్లోనే పడిగాపులు కాశారు. ఇకనైనా ఈ గిరిజన తండా రహదారిని వెంటనే బాగు చేసి సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేసి తమ కష్టాలను గట్టెకించాలని కేశా, గ్యామా తండా నూతన ఎస్టీ (మహిళ) గ్రామ పంచాయతీ ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

# విజయవాడ వార్త



## ప్రయాణీకుల భద్రత కోసమే టూరిస్ట్ అవుట్ పోస్ట్‌లు : సిపి


విజయవాడ క్రైం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త: పర్యాటకుల భద్రత, వారు ఎటువంటి ఇబ్బందులకు గురి కాకుండా ప్రశాంతంటా పర్యటనలు పూర్తి చేసుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ పోలీస్ టూరిస్ట్ అవుట్ పోస్ట్‌లను ఏర్పాటు చేసామని సిపి క్రాంతి రాణా టాటా పేర్కొన్నారు. విహారయాత్రలకు వచ్చిన పర్యాటకుల భద్రతా సౌకర్యార్థం, టూరిస్ట్‌లకు అవసరమైన సమాచారాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో ఇంద్రకీలాద్రి, భవానీ ఐలాండ్, పవిత్ర సంగమం వద్ద ఏర్పాటు చేసిన మూడు టూరిస్ట్ పోలీస్ అవుట్ పోస్టులను ఈ నెల 14న సిఎం జగన్మోహనరెడ్డి, డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డిలు వర్చువల్‌గా



ప్రారంభించనున్న దృష్ట్యా వాటిని ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటకులకు పూర్తి సమాచారాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర పోలీస్ శాఖ అధ్వర్యంలో వీటిని ఏర్పాటు చేసామన్నారు. అనంతరం అడిషనల్ డిజి లా అండ్ ఆర్డర్, రవి శంకర్ అయ్యన్నార్ అధ్వర్యంలో నిర్వహించిన వచ్చువల్ ట్రయిల్ రన్‌లో టూరిస్ట్ పోలీస్ అవుట్ పోస్ట్ ఇంద్రకీలాద్రి వద్ద నుండి పాల్గొని విజయవాడ నగరంలో ఏర్పాటు చేసిన టూరిస్ట్ పోలీస్ అవుట్ పోస్టుల వివరాలను క్షుణ్ణంగా ఆయనకు వివరించారు. ఈ అవుట్ పోస్ట్‌లలో మూడు షిఫ్ట్‌లలో షిఫ్ట్‌కి ఇద్దరు సిబ్బంది చొప్పున 24 గంటలు సమాచారాన్ని పర్యాటకులకు అందించడం జరుగుతుందని, సిబ్బంది విజయవాడ నగరంలో, చుట్టుపక్కల లోని అన్ని ముఖ్య పర్యాటక ప్రదేశాల గురించి, హాస్పటల్స్, హోటల్స్ తదితర సమాచారంపై పూర్తి అవగాహన కల్గి ఉంటారని ఆయన పేర్కొన్నారు. పూర్తి సమాచారం అందించే విధంగా వారికి శిక్షణనివ్వడం జరిగిందని తెలిపారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ టూరిస్ట్ పోలీస్ అవుట్ పోస్ట్ వద్దకు వచ్చిన ప్రతి ఒక్కరితో మర్యాదగా మాట్లాడుతూ వారికి కావల్సిన సమాచారాన్ని అందించాలని, విధులు నిర్వహించే సమయంలో వచ్చిన ప్రతి వ్యక్తికి పూర్తి సహాయసహకారాలందించి, పోలీస్ వ్యవస్థకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో పశ్చిమ జోన్ డిసిపి కె.శ్రీనివాసరావు, ఏసిపి డాక్టర్ కె.హనుమంతరావు, సిఐలు, ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిత్యాన్నదాన పథకానికి విరాళం

ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో దుర్గమ్మ సన్నిధిలోని నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్, కూకట్‌పల్లికి చెందిన జి.పవిత్ర



రూ.1,00,000/-లు విరాళాన్ని ఆలయ పాలకమండలి చైర్మన్ కర్నాటి రాంబాబుకు అందజేశారు. వారికి స్వామి అమ్మవార్ల దర్శనానంతరం, వేద పండితులు ఆశీర్వచనం చేయగా, అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మొమెంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

## అలరించిన సూపర్‌స్టార్ కృష్ణ సినీ సంగీత విభావరి

గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : స్థానిక అమరావతిరోడ్డులోని అన్నదాన సమాజం ఆడిటోరియం వేదికగా కళాసౌదా కార్యదర్శి బిల్లా అశోక్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం సూపర్‌స్టార్ కృష్ణ జ్ఞాపకార్థం సూపర్‌స్టార్ కృష్ణ సినీ సంగీత విభావరి ఉత్సాహంగా నిర్వహించారు. గాయనీ, గాయకులు సుధీర్, స్టాలిన్‌బాబు, సుబ్బారావు, బొల్లేపల్లి సుబ్బారావు, పద్మశ్రీ, కృష్ణశ్రీలు కృష్ణ నటించిన సినిమాల్లోని అనేక గీతాలను ఉత్సాహంగా గానం చేసి ఆహుతులను అలరించారు. కార్యక్రమంలో కళాసౌధ అధ్యక్షులు కళాభూషణ్ బి.వేదయ్య రచించిన వేదనా నాదం పుస్తకాన్ని ముఖ్యఅతిధిగా ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ ఆవిష్కరించారు. ఆత్మీయ అతిధులుగా




గౌరవాధ్యక్షులు కళాసౌద నూతలపాటి తిరుపతయ్య, దాసరి హనుమంతరావు, కన్నా విద్యాసంస్థల అధినేత కన్నామాస్టారు, సంగీత కళాకారుల సంఘం అధ్యక్షులు ఎం.వెంకటస్వామి పాల్గొన్నారు. చైర్మన్ అన్నదాన సమాజం పోకల వసంతకుమార్, ఈఓజీ ప్రమీలారాణి ఆశీస్సులు అందించారు. ముఖ్యఅతిధి మాట్లాడుతూ కళాభూషణ్ వేదయ్య రచించిన అనేక రచనల్లో ఒకటి వేదనా నాదం అన్నారు. ఈ పుస్తకంలో విశేషాలు ఈ కాలంలోని సామాజిక విశేషాలను తెలిపారన్నారు. ఆయన కళాకారులకు చేస్తున్న సేవలను అభినందనీయమన్నారు. కార్యక్రమాలను మూర్తి నిర్వహించారు. జాస్తి వీరాంజనేయులు, తల్లపురెడ్డి శ్రీనివాసరెడ్డి, పప్పుల దేవదాస్, మిరియాల ప్రసాద్ పాల్గొన్నారు.

## సిటీలో కన్నడ నటుడు సందడి



విజయవాడ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : గాయత్రీనగర్‌లో 'మానోలూసె' సెలూన్ ప్రారంభోత్సవానికి ప్రముఖ కన్నడ నటుడు 'డాని' విచ్చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ తాను హీరోగా నటించిన "రాక్షసుడు" చిత్రం త్వరలో విడుదల కానున్నదని, అందులో సాయికుమార్ కూడా నటించారని , ఈ చిత్రం చూసి జయప్రదం చేయాల్సిదిగా కోరారు. ఈ సెలూన్‌లో వివిధ రకాల స్టైల్స్‌కు సంబంధించిన సదుపాయలున్నాయని, తనను అతిధిగా పిలిచిన సెలూన్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త నిడమానూరు హేమమాలిని, దూపాటి శ్రీదేవి పాల్గొన్నారు.

## స్వావలంబి భారత్ అభియాన్ జిల్లా కార్యాలయం ప్రారంభం

గుంటూరు విద్య, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : స్థానిక అరండల్‌పేటలోని వావిలాల గ్రంథాలయంలో స్వావలంబి భారత్ అభియాన్ గుంటూరు జిల్లా కార్యాలయం డొక్కా మాణిక్యవరప్రసాద్, సుందరం చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమానికి లక్ష్మీపతి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధిగా డొక్కా మాణిక్య వరప్రసాద్, ముఖ్యవక్తగా సుందరం, జి.ఆర్.చింతల్ నాబార్డు మాజీ సీఎండి వావిలాల సంస్థ జనరల్ మేనేజర్ సోడేకర్, సంస్థ చైర్మన్ ఉమామహేశ్వరీ, వావిలాల సంస్థ అధ్యక్షులు వావిలాల



సత్యం, స్వావలంబి భారత్ అభియాన్ ప్రాంత మార్గదర్శకులు కాకాని పృద్వీరాజ్, కుమారస్వామి, భారతీయ కిసాన్ సంగ్ అఖిలభారత సంఘటన కార్యదర్శి మునిపల్లి కృష్ణమోహన్ సేవా భారతి, గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర్యోధ్యమంలో స్వదేశీ ఎంతగా ఉపయోగపడిందో నేడు స్వావలంబి భారత్ అభియాన్ కూడా అంతే అవసరమని చిరు పరిశ్రమల ద్వారా భారతదేశం యొక్క ఆర్థిక స్థితిగతులు బాగా మెరుగుపడతాయని వివరించారు. సుందరం మాట్లాడుతూ వికేంద్రీకరణ ద్వారా ఆర్థిక స్వాతంత్ర్య కింద నుండి పైకి యోజన జరగాలని, గ్రామాల నుండి రైతులు తమ పంటలను తక్కువ ధరలకు పట్టణాలకు అమ్మి ఎక్కువ ధరకు కూల్‌డ్రింకులు, విలాసాల సౌకర్యాలను కొనుక్కొని అప్పుల పాలవుతున్నారని గ్రామాల్లో తమకు కావలసిన వస్తువులను తయారు చేసే వ్యవస్థ ఏర్పడాలని దానికి స్వావలంబి భారత్ యువతకు మార్గదర్శనం చేస్తుందని చిరు పరిశ్రమల ద్వారా దేశాభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. పృద్వీరాజ్ మాట్లాడుతూ కార్యాలయం ప్రతిరోజు ఉదయం 10నుండి 12గంటల వరకు సాయంత్రం 4నుంచి 6గంటల వరకు పనిచేస్తుందన్నారు. రవి కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ అందరిని పరిచయం చేశారు. రామచంద్రరావు ధన్యవాదాలు తెలిపారు.

## ముగిసిన ఉరుసు మహోత్సవాలు

గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : హజరత్ కాలే మస్తాన్ షా అవులియా 131వ ఉరుసు మహోత్సవాలు వైభవంగా ముగిశాయి. 4రోజులపాటు జరిగిన ఈ ఉరుసు ఉత్సవాలకు పలు ప్రాంతాలనుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి మస్తానయ్య దర్గా వద్ద పూజలు జరిపారు. భక్తులకు అన్నసంతర్పణ జరిగింది. ఆదివారం బాబా కుర్చీని యధాస్థానంలో ఉంచడంతో ఉత్సవాలు ముగిసినట్లు ధర్మకర్త రావి రామ్మోహనరావు, దూండేశ్వరీ దంపతులు తెలిపారు.

## అగ్నిబాధితులకు 'అట్లూరి' చేయూత

చాట్రాయి, ఫిబ్రవరి12, ప్రభాతవార్త: అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబాలకు అండగా నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీనాయకులు పర్వతనేని గంగాధర్ నిలిచారు. చాట్రాయి మండలం, తుమ్మగూడెం గ్రామంలో సాయల నాగేశ్వరారవుకు చెందిన అగ్నికి ఆహుతి అయినందున ఆదివారం పర్వతనేని స్వయంగా పరిశీలించి 15వేలు నగదును అందచేశారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ దురదృష్టవశాస్తూ కరెంట్ షార్టు సర్క్యూట్ వల్ల అగ్నికి ఇళ్లు ఆహుతి కావటం వల్ల నిలువనీడలేని పరిస్దితి వచ్చిందని చెప్పారు. నూజివీడు నియోజకవర్గంలో ఈ విధంగా అగ్ని ప్రమాదాల వల్ల నష్టపోయిన వారికి తనవంతు సహాయ సహకారాలు అందచేస్తున్నట్లు ఆయన వివరించారు. ఇంట్లో అప్పుతెచ్చుకొని దాచిన 30వేలు పైకం కూడా కాలి బూడిద కావటం దురదృష్టకరమని ఆయన అన్నారు. ఇందిరా ఆవాస యోజన పదకం కింద ఇళ్లు మంజూరు చేయించటంతోపాటు అధికారుల ద్వారా ప్రభుత్వం నుండి రావల్సిన పైకాన్ని కూడా ఇప్పించేందుకు కృషి చేస్తానని చెప్పారు. బాధితులకు అండగా ఉంటానని ఇంకా ఎటువంటి సహయం కావాలన్నా చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ నాయకులు మందలపు రాజారావు, యర్రా కొండయ్య, బాల నర్శింహరావు, మందలపు భాస్కరరావు, ఏలూరి సాంబశివరావు, చళ్లగురళ్ల శ్రీనివాసరావు, సుబ్బారావు, కంచర్ల రమేష్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గత రహదారులకు మహర్దశ

### 'గడప గడపకు మనప్రభుత్వం' కార్యక్రమంలో నిధుల మంజూరు

చాట్రాయి, ఫిబ్రవరి12, ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాలలోని అంతర్గత రహదారులకు మహర్దశ కలగనుంది. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో ఉన్న సమస్యలు పరిష్కారానికి గడగడపకు కార్యక్రమం క్రింద ప్రతి సచివాలాయానికి 20 లక్షలు మంజూరు చేయటంతో మండలంలో చిన్నంపేట గ్రామంలో అంతర్గత రహదారులన్నింటినీ సిమెంట్ రొడ్డులుగా మార్చేందుకు ఆ గ్రామ సరపంచ్ పర్సా



ధనలక్ష్మి, చిన్నంపేట సహకార సంఘ అద్యక్షులు పర్సా చెన్నారావులు నిర్ణయం తీసుకోవటమేకాక పనులు ప్రారంభించటంతో శరవేగంగా జరుగుతున్నాయి. నేటి వరకు బురదమయంగా ఉన్న రహదారులు సిమెంట్ రొడ్డులుగా మారుతుండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నూజివీడు శాసన సభ్యులు మేకా ప్రతాప్ అప్పారావు కేటాయించిన 20 లక్షలలో 15 లక్షలు సిమెంట్ రొడ్డులకు మరో 5 లక్షలు డ్రైనేజీ నిర్మాణానికి వెచ్చిస్తున్నట్లు పర్సా చెన్నారావు చెప్పారు. గ్రామంలో మరిన్ని మట్టి రొడ్డులు ఉన్నాయని వాటిని కూడా సిమెంట్ రొడ్లుగా మార్చేందుకు ఎమ్మెల్యే ప్రతాప్ విజ్ఞాపన పత్రం అందించామని త్వరలోనే గ్రామంలో అన్ని రొడ్లు సిమెంట్ రొడ్లుగా మార్చేందుకు కృషి చేస్తామని చెప్పారు. వర్షం వచ్చినప్పుడల్లా బురద రహదారులలో ఇబ్బందులు పడుతున్నామని సిమెంట్ రొడ్డు వల్ల మా కష్టాలు తీరాయని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## శిథిలావస్థలో పశువుల ఆసుపత్రి భవనం



ఎ కొండూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామంలోని పశువుల ఆసుపత్రి పాడై కూలడానికి సిద్దంగా ఉంది. ఈ ఆసుపత్రిని సుమారు 25 సంవత్సరాల క్రిందట నిర్మించారు. ప్రస్తుతం ఈ ఆసుపత్రి పై కప్పు పూర్తిగా పెచ్చులూడి వర్షాకాలంలో శ్లాబు కారుతుండటంతో వెటర్నరీ సిబ్బంది వర్షాకాలంలో కూర్చోడానికి భయపడుతున్నారు. శ్లాబు పెచ్చులూడి సిబ్బందిపై పడటమే కాకుండా వైద్యం కోసం వచ్చే పశు సంరక్షకులు, పాడి రైతులపై సైతం పెచ్చులూడి పడుతుండటం, ఆసుపత్రి రికార్డులు చెక్క బీరువాల్లో తడిసి పూర్తిగా పాడైపోయాయి. ప్రస్తుతం ఈ ఆసుపత్రిపై శ్లాబు, గోడలు, తలుపులు, దర్వాజాలు, కిటికీలు పూర్తిగా తడిసి పోవడంతో సిబ్బంది తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఇకనైనా ఈ పశువుల ఆసుపత్రిని వెంటనే పడగొట్టి నూతన ఆసుపత్రిని వెంటనే పడగొట్టి నూతన ఆసుపత్రిని వెంటనే పడగొట్టి నూతన ఆసుపత్రిని నిర్మించి ఇబ్బందులు తొలగించాలని చీమలపాడు, రామచంద్రాపురం, కృష్ణారావుపాలెం, గిరిజన తండా గ్రామాల ప్రజలు, రైతులు ప్రభుత్వాన్ని కోరారు.

## ఉపాధ్యాయుల సమస్యలపై యుటిఎఫ్ రాజీలేని పోరాటం

### - యూటిఎఫ్ ప్రధాన కార్యదర్శి వెల్లడి

**అద్దంకి , ఫిబ్రవరి, 12 ప్రభాతవార్త**




ఉపాధ్యాయుల సమస్యలపై యుటిఎఫ్ రాజీలేని పోరాటం చేస్తుందని, యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ పేర్కొన్నారు. బాపట్ల జిల్లా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కౌన్సిల్ సమావేశాలు ఆదివారం అద్దంకి పట్టణంలోని శ్రీనివాస కళ్యాణమండపంలో జరిగింది. సంఘ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జండా వందనంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ నేటి ప్రభుత్వంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ సమస్యలపై యూనియన్ రాజీపోరాటాన్ని చేస్తుందని వివరించారు. తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఎం. వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ చరిత్రలో యుటిఎఫ్‌కి ఒక ప్రత్యేక వుందని నేటి ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల వివక్షత చూపిస్తుందని అన్నారు. ఉపాధ్యాయులను యాప్‌లతో ఇబ్బంది పాలు చేస్తున్నారని అన్నారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు జె. వినయ్‌కుమార్ ఈ సభకు అధ్యక్షత వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. శ్రీనివాసరావు, పి. హరిబాబు, ఆడిట్ కమిటీ కన్వీనర్ బాబురావు, యూనియున్ అద్దంకి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇ. రామారావు, బి. పూర్ణచంద్రరరావు, డి. శ్రీధర్, డి. రామాంజనేయులు, మస్తాన్‌వలి, ఎస్. హనుమంతరావు, చంద్రశేఖర్, సర్వేశ్వరరావు, పీరుసాహెబ్‌తోపాటు జిల్లాలోని అన్నీ మండలాల కార్యవర్గ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



## ప్రశాంతతకు ధ్యానం ఎంతో అవసరం

**సంతనూతలపాడు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**



మానవుడి ప్రశాంత వాతావరణానికి ధ్యానం ఎంతో అవసరమని ప్రిసిప్టర్ ఎస్.బాలయ్య పేర్కొన్నారు. సంతనూతలపాడులో మండల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు నీలిశెట్టి వెంకట సుబ్బారావు గృహ ఆవరణలో ఆదివారం ముగిసిన ధ్యానం శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడారు. ఉదయం మీద ధ్యానం మానసిక ఒత్తిడిలు తొలగి ప్రశాంతత నెలకొనగలదని అన్నారు. ధ్యానం, నిర్మూలికరణ, ప్రార్థనల గురించి ఆయన వివరించారు. ప్రతి రోజు ఉదయం సాయంత్రం వేళల్లో ప్రతి ఒక్కరూ ధ్యానం నిర్మూలికరణ ప్రార్థనలు చేయాలని ప్రిసిప్టర్ బాలయ్య వెల్లడించారు. ప్రపంచంలో 120 దేశాల్లో ఈధ్యానం కలదని ఆయన తెలిపారు. మూడు రోజుల పాటు ఈ కేంద్రంలో శిక్షణా తరగతులు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఎటువంటి రుసుము లేకుండా అభ్యసకులకు ధ్యానంపై శిక్షణా తరగతులు ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. శ్రీరామచంద్రమిషన్ ఒంగోలు వారి ఆధ్వర్యంలో ధ్యానంపై శిక్షణిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తి గల వారు 8712258056ను సంప్రదించాలన్నారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న చైతన్య





**అద్దంకి , ఫిబ్రవరి, 12 ప్రభాతవార్త**

అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య ఆదివారం పలు శుభకార్యాలలో పాల్గొన్నారు. సింగరకొండలోని వేమారెడ్డి సేవా సమితి కళ్యాణమండపంలో కసిరెడ్డి వారి వివాహా కార్యక్రమంలో పాల్గొన్ని నూతన దంపతులను ఆశ్వీరదించారు. పట్టణంలోని 19వ వార్డులో ఆకుల కోటేశ్వరరావు కుమారుని వివాహా రిసెప్షన్ వేడుకలలోపాల్గొన్ని నూతన వధువరులను ఆశ్వీరదించారు. కామేపల్లి కళ్యాణమండపంలో మక్కెన వారి వివాహా వేడుకలకు హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కెబి ఫంక్షన్ హాలులో ఆళ్ళవారి పంచెల వేడుకలలో పాల్గొన్ని చిన్నారులను ఆశ్వీరదించారు.





## మోడల్ పరీక్ష గోడపత్రిక అవిష్కరణ

**అద్దంకి , ఫిబ్రవరి, 12 ప్రభాతవార్త**




భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ.) ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యు.టి.ఎఫ్) జన విజ్ఞాన వేదిక (జెవివి ) ఆధ్వర్యంలో 10వ తరగతి మోడల్ పరీక్ష గోడపత్రికను అదివారం అద్దంకి జరిగిన యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆవిష్కరించారు. మోడల్ పరీక్ష ఈనెల 16,17తేదిలలో జిల్లా వ్యాప్తంగా నిర్వహించ నున్నట్లు యుటిఎఫ్ బాపట్ల కార్యదర్శి ఎస్ఎఫ్ఐ కార్యదర్శి బి.ఆర్ శ్రీనిసరావు వెల్లడించారు. విద్యార్థులను చదువులలో ప్రోత్సహించేందుకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ అవిష్కరణ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. శ్రీనివాసరావు, జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్రా రామారావు, పిడిఎఫ్ ఎమ్మెల్సి అభ్యర్థి ఎం. వెంకటేశ్వరరెడ్డి, ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ బాపట్ల జిల్లా అద్యక్షులు పి. మనోజ్‌కుమార్, జె. వినయ్‌కుమార్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు బిక్షాలు, శాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## గొట్టిపాటి పరామర్శ, నివాళులు

**కొరిశపాడు ఫిబ్రవరి, 12 ప్రభాతవార్త**



అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్‌అదివారం మండలంలోని రావినూతల గ్రామములో కారుసాల నాగేశ్వరరావు 5వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్ని పూలమాలవేసి నివాళులర్పించారు. మేదరమెట్ల గ్రామములో పి. చిరంజీవి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించి సానుభూతిని తెలియజేశారు. మేదరమెట్ల గ్రామములో కె. చినగురువులు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



## బస్సు షెల్టరు లేక ప్రయాణికుల ఇక్కట్లు

**కొనకనమిట్ల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**

మండలంలోని కొనకనమిట్ల, పెద్దారికట్ల బస్టాండ్ కూడలిలో బస్ షెల్టర్లు లేకపోవడంతో బస్సు కోసం వేచిఉంటే ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. జాతీయ రహదారిగా రూపుదిద్దు కోవడంతో గతంలో ఉన్న బస్సు షెల్టర్లను తొలగించారు. దూరంగా తాత్కాలిక బస్సు షెల్టరును ఏర్పాటు చేయడంతో ప్రయాణికులు వేచిఉండేందుకు అనుకూలంగా లేకపోవడంతో ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ బండి కొట్టుల పక్కన అత్యవసరంగా వేచి ఉండాల్సిన పరిస్థితి దాపురించిందని ఆయా గ్రామాల ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొనకనమిట్ల బస్టాండ కూడలిలో బస్సు షెల్టరు లేకపోవడం, దూరంలో సిద్దవరం రోడ్డు సమీపంలో తాత్కాలిక బస్సు షెల్టరును ఏర్పాటు చేయడంతో ఇబ్బంది పడుతున్నారు. అదే విధంగా పెద్దారికట్ల గ్రామంలోని బస్టాండ్ కూడలిలో బస్సు షెల్టరు లేక వివిధ గ్రామాల నుంచి బస్సుల కోసం వేయిఉండే ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆయా గ్రామాల్లో ప్రయాణికులకు సౌకర్యంగా ఉండే విధంగా బస్సు షెల్టరును ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభ్యర్థిస్తున్నారు.

## శ్లాబ్ నిర్మాణ పనులకు చైతన్య పూజలు



**అద్దంకి , ఫిబ్రవరి, 12 ప్రభాతవార్త**

మండలంలోని సింగరకొండ గ్రామములో రామమందిరం సంబంధించి శ్లాబ్ నిర్మాణ పనుల కొరకు అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగరకొండపాలెంకు చెందిన నేతలతోపాటు పూజారి సర్ణవెంకట సుబ్బారావు, సందిరెడ్డి రమేష్, వైఎస్ చైర్మన్ దేషు పద్మేష్, కాకాని రాధాకృష్ణమూర్తి, ఊటుకూరి రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న గొట్టిపాటి





**అద్దంకి , ఫిబ్రవరి, 12 ప్రభాతవార్త**

అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అదివారం అద్దంకి మండలంలో జరిగిన పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. మండలంలోని రామాయపాలెంకు చెందిన విక్రమ్ నరేంద్ర విజయలక్ష్మి దంపతుల కుమారుని వివాహా రిసెప్షెన్ కార్యక్రమంలో పాల్గొన్ని సత్యకిరణ్, వెంకటనాగలక్ష్మి ప్రసన్న నూతన దంపతులను ఆశ్వీరదించి శుభాకాంక్షలు తెలిపారు. 6వ వార్డుకు చెందిన మక్కెన హనుమంతరావు శైలజ దంపతుల కుమారుని వివాహా వేడుకలలో పాల్గొన్ని లోకేష్, మానసవీణ దంపతులను ఆశ్వీరదించారు.

### గొట్టిపాటి పరామర్శ, నివాళులు

**అద్దంకి , ఫిబ్రవరి, 12 ప్రభాతవార్త**



అద్దంకిశాసనసభ్యులు గొట్టిపాటి రవి కుమార్అదివారంపర్యటించారు. తిమ్మాయిపాలెం గ్రామములో ఇటీవలతొట్టెంపూడి సౌజన్య మృతి చెందింది. వారి నివాసానికి వెళ్లి కుటుంబసభ్యులను ఎమ్మెల్యే రవికుమార్ పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గ్రామములో క్రిష్ణాంజనేయులు సోదరి అడుసుమల్లి రంగమ్మ లివర్ సమస్యతోబాధపడుతుండగా వారినికూడ రవికుమార్‌పరామర్శించి ఆరోగ్యవిషయాలను తెలుసుకున్నారు.





## పంచెల వేడుకలలో గొట్టిపాటి



**కొరిశపాడు ఫిబ్రవరి, 12 ప్రభాతవార్త**

మండలంలోని దైవాలరావూరి గ్రామానికి చెందిన అళ్ల శ్రీనివాస్ రజనీ కుమారి దంపతులు కుమారులు పార్థుశ్రీవాస్తవ, హేమచంద్ర లక్ష్మీనారాయణ లకు పంచెల బహుకరణ వేడుకలలో అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్ని చిన్నారులకు తన అశీస్సులను అందజేశారు.

## మెగా కంటి వైద్యశిబిరం




**మార్కాపురం టౌన్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**

మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్‌లో శంకర కంటి ఆసుపత్రి, పెద్దకాకాని గుంటూరు వారి సౌజన్యంతో మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని తొలుతగా మార్కాపరం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ వైద్యశిబిరంలో 600మంది పేషెంట్లకు కంటి పరీక్షలు నిర్వహించగా 160మంది పేషెంట్లకు ఆపరేషన్లకు వైద్యులు రిఫర్ చేశారు. తొలుతగా ఆదివారం 50మంది పేషెంట్లు బస్సులో కంటి ఆసుపత్రికి తీసుకెళ్ళి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయుచున్నారు. ఈ సదర్భంగాపేషెంట్లకు భోజన వసతి మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కల్పించారు. ఈ సందర్భంగా పేషెంట్ల మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కందుల రామిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వక్కలగడ్డ మల్లిఖార్జున, కౌన్సిలర్ మల్లయ్య, పట్టణ అధ్యక్షులు షేక్ మౌలాలి, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దొనకొండ రైల్వేస్టేషన్‌కు కొత్త హంగులు రానున్నాయి

**దొనకొండ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**




అమృత్ భారత్ స్టేషన్ల కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 72 స్టేషన్లను అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో రైల్వే స్టేషన్లలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి అమృత భారత స్టేషన్స్ పథకాన్ని ప్రకటించింది. ఈ పథకంతో దొనకొండలో రైల్వే స్టేషన్‌కు కొత్త హంగులు రానున్నాయి. వాటిలో ఉచిత 5జీ వైఫై, స్టేషన్లో ఎస్కలేటర్ నిర్మాణం, రెండు వైపులా అప్రోచ్ రోడ్లు, పార్కింగ్ ఏరియా, స్టాల్స్ నిర్మాణం, సమావేశ మందిరాలు, కొత్తగా వెయిటింగ్ హాల్స్, రైల్వే న్యూట్రాక్స్, క్లీనింగ్, దివ్యాంగుల కొరకు వీల్ చైర్స్, ప్లాట్ ఫామ్ పొడవు పెంపు, సరికొత్త లైటింగ్ వంటి ఎన్నో సదుపాయాలకు దొనకొండ రైల్వే స్టేషన్‌కు రానున్నాయి.

## హాజీపురంలో ఆంజనేయుని విగ్రహం ఏర్పాటుకు ఎమ్మెల్యే భూమిపూజ

### - ప్రతి ఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలి - ఎమ్మెల్యే బుర్రా

**హనుమంతునిపాడు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**



మండల పరిధిలోని హాజీపురం అడ్డరోడ్డు దగ్గర నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయస్వామి వారి 21 అడుగుల విగ్రహం నిర్మాణానికి ఆదివారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ పాలక మండలి సభ్యులు, కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తిభావంతో మెలగాలని శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం విగ్రహం కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ పూజా కార్యక్రమంలో వైసీపీ మండల నాయకులు, వైసీపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఎంపాడు మండల వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్లకు అభినందనలు తెలిపిన మండల మహిళా అధ్యక్షురాలు కస్తాల బేబి

**హనుమంతునిపాడు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**



హనుమంతునిపాడు మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్‌గా రెండో సారి చక్కా రామకృష్ణ, కోకన్వీనర్లుగా కస్తాల బాలయ్య, నాగూర్ మీరా, సానికొమ్ము రమణారెడ్డి, కత్తి అజయ్, కత్తి డేవిడ్, సీహెచ్ రాములను కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ ఆదేశాల మేరకు ఎంపీపీ గాయం సావిత్రి, మండల నాయకులు ఆధ్వర్యంలో నియమించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా కన్వీనర్లు మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జననేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, వైసీపీ రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ సజ్జల భార్గవరెడ్డికి, ప్రకాశం జిల్లా వైసీపీ అధ్యక్షులు జంకే వెంకటరెడ్డికి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డికి, కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యులు బుర్రా మధుసూదన్‌యాదవ్‌కి, ఎంపీపీ గాయం సావిత్రికి, నియోజకవర్గ వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ రాజుకి, హెచ్ఎంపాడు మండల స్థానిక ప్రజా ప్రతినిధులకు, వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వైసీపీ పార్టీ ప్రతిష్ఠతకు తోడ్పడతామని, పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు ఈ సందర్భంగా మండల మహిళా అధ్యక్షురాలు కస్తాల బేబిరాణి వారిని అభినందించారు.

## భక్తిశ్రద్ధలతో శివదీక్షాపరుల ఇరుముడి కార్యక్రమం

**కొనకనమిట్ల, ఫిబ్రవరి 12,ప్రభాతవార్త**




మండల కేంద్రమైన కొనకనమిట్ల శివాలయంలో శివదీక్షా పరుల ఇరుముడి కార్యక్రమం ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. 41 రోజుల కఠిన దీక్షలు చేసి సామూహిక భజనలు నిర్వహించి అనంతరం ఇరుముడి కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. 30 మంది దీక్షపరులు ఇరుముడికార్యక్రమంలో పాల్గొన్నారు. శివనామ స్మరణను జపిస్తూ శివదీక్ష పరులు ఆలయం చుట్టు ప్రదక్షిణలతో మార్మోగింది. గురుస్వాములు బొగ్గవరపు ప్రసాదరావు, ఎస్.వీరనారాయణ స్వాముల ఆధ్వర్యంలో శివ దీక్షపరులకు ఇరుముడి కట్టే కార్యక్రమాలను నిర్వహించారు. శివదీక్ష పరులను సాగనంపేందుకు శివాలయానికి వచ్చిన బంధువులు, మిత్రులతో శివాలయం ప్రాంగణం సందడి నెలకొంది. ఓం నమశివాలయ అంటూ దీక్షా పరులు శివనామస్మరన జపించారు. ఇరుముడి కార్యక్రమం అనంతరం గ్రామంలో బ్రహ్మంగారి ఆలయం, పోలేరమ్మ ఆలయాన్ని సందర్శించి అనంతరం కాలినడకన శ్రీశైలానికి శివదీక్షా పరులు బయలుదేరారు.

## ఈశ్వరయ్య మృతి తీరనిలోటు

**మార్కాపురం టౌన్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**



పెద్దారవీడు మండలంలోని తమ్మడపల్లి గ్రామానికిచెందిన వైసీపీ నాయకుడు సచివాలయం కన్వీనర్ పిన్నెబోయిన ఈశ్వరయ్య (38) శనివారంరాత్రి గుండెపోటుతో మృతిచెందారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు ఈశ్వరయ్య కుటుంబాన్ని మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, జడ్పీటీసీ యేర్వచలమారెడ్డి, ఎంపీటీసీ పెద్ద కాశయ్య, తడికమల్ల బాలుడు, సర్పంచ్‌లు చినోడు, ఆదినారాయణ యాదవ , వైసీపీనాయకులు భాస్కర్, రామచంద్ర యాదవ్, వైసీపీ నాయకులు, మిగతా పార్టీ నాయకులు పరామర్శించి ఈశ్వరయ్య మృతికి పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. ఆ కుటుంబానికిఅన్నివిధాలుగా అండగా ఉంటామని తెలియజేశారు. ఈశ్వరయ్య మరణం జీర్ణించుకోలేనిదని, తంగిరాలపల్లి గ్రామ సర్పంచ్‌కి కుడి భుజంగా ఉన్న వ్యక్తి ఈశ్వరయ్య అని పలువురు అన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన తాటిపర్తి

**సింగరాయకొండ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**



సింగరాయకొండ మాజీ ఎంపీటీసీ సలీం భాష కుమారుడు వివాహానికి కొండపి సీనియర్ వైసీపీ నేత తాటిపర్తి చంద్రశేఖర్ హాజరై నవ వధూవరులను ఆశీర్వదించారు. తాటిపర్తి వెంట మండల వైసీపీ పార్టీ నాయకులు సలీం భాష, పటేల్, అల్లాభక్షు, సబలం కోటేశ్వరరావు, రాజమౌళి ఖాదర్, ప్రణయ్ తదితరులు ఉన్నారు.

## శ్రీరుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామిని దరి ్శంచుకున్న ఎమ్మెల్యే కుందురు



**తర్లుపాడు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**

శ్రీరుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి తర్లుపాడు గ్రామంలో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవా లలో భాగంగా ఆదివారం మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డిని మేళతాళాలతో స్వాగతం పలికారు. ఆలయ అనువంశిక ధర్మకర్త జవ్వాజి విజయభాస్కరరావు పూలమాలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కారంపూడి సాయి మోహన్ ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మీ సుబ్బారెడ్డి, తర్లుపాడు సర్పంచ్ పల్లెపోగు వరాలు, ఎంపీటీసీ అంకమ్మ, రాగసముద్రం సర్పంచ్ రమణారెడ్డి, గొల్లపల్లి సర్పంచ్ ఎక్కంటి రామిరెడ్డి, మీర్జాపేట ఎంపీటీసీదేవిరెడ్డి పార్వతిరమేష్‌రెడ్డి,కుందురు శ్రీకాంత్‌రెడ్డి,కోఆప్షన్ అక్బర్‌వలి పాల్గొన్నారు.



ఆరోగ్యం, ట్రెండ్.. కారణమేదైనా వంట కోసం చెక్కతో తయారుచేసిన పాత్రలు, గరిటెలు ఉపయోగించడం ఇప్పుడు కామనైపోయింది. అయితే వీటి వాడకం ఎంత సులువో.. వీటిని శుభ్రం చేయడం అంత కష్టం. ఎందుకంటే ఈ పాత్రలపై ఉండే అతి సూక్ష్మ రంధ్రాల్లోకి చేరిన నూనె క్రమంగా జిడ్డుగా మారి బ్యాక్టీరియాను సులభంగా ఆకర్షిస్తుంది. తద్వారా మన ఆరోగ్యానికి నష్టం. మరోవైపు పాత్రల నాణ్యత

# చెక్క పాత్రల శుభ్రత

తగ్గిపోతుంది. మరి, అలా జరగకుండా ఉండాలంటే.. చెక్కతో తయారుచేసిన పాత్రలు, గరిటెల్ని శుభ్రం చేసేటప్పుడు కొన్ని చిన్న చిన్న చిట్కాలు పాటించాలంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం రండి..



- పాత్రలపై పేరుకున్న జిడ్డైనా, మరికైనా త్వరగా వదలగొట్టాలంటే.. వాటిని కాసేపు వేడి నీళ్లలో నానబెడతాం. చెక్క పాత్రల్ని శుభ్రం చేయడానికీ ఈ చిట్కాను పాటించచ్చంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో వేడి నీళ్లలో డిష్‌వాషింగ్ లిక్విడ్/సోప్ వేసి తయారుచేసిన మిశ్రమంలో వీటిని కాసేపు నానబెట్టాలి. ఆ తర్వాత కడిగేస్తే జిడ్డుదనంతో పాటు దుర్వాసనలు కూడా తొలగిపోతాయి.
- చెక్క పాత్రలపై పదార్థాల అవశేషాలకు సంబంధించిన మరకలు పడితే అంత సులభంగా పోవు. ఇలాంటప్పుడు వెనిగర్, నీళ్లు. ఈ రెండూ సమపాళ్లలో తీసుకొని.. ఆయా పాత్రల్ని రాత్రంతా నానబెట్టాలి. ఉదయాన్నే శుభ్రం చేసి పొడిగా తుడిచేస్తే సరిపోతుంది.
- బేకింగ్ సోడా కూడా చెక్క పాత్రల్ని శుభ్రం చేయడంలో సమర్థంగా పనిచేస్తుంది. ఈ క్రమంలో వాటిపై కాస్త బేకింగ్ సోడా చల్లి.. కొద్దిగా నిమ్మరసం పిండాలి. ఆపై మృదువుగా ఉండే స్క్రబ్బర్‌తో రుద్దితే.. అవి సులభంగా శుభ్రమవుతాయి.



- కొన్నిసార్లు చెక్క పాత్రలు శుభ్రం చేశాక కూడా జిడ్డుగా కనిపిస్తాయి. అలాగని వాటిని వదిలేస్తే వాతావరణంలోని దుమ్ము, బ్యాక్టీరియా చేరి అనారోగ్యపూరితంగా తయారవుతాయి. ఇలాంటప్పుడు వాటిపై కాస్త బరకగా ఉన్న ఉప్పు చల్లి.. సగానికి కట్‌చేసిన నిమ్మ ఎక్కతో రుద్దాలి. తద్వారా నిమ్మలోని ఆమ్ల గుణాలు చెక్క పాత్రల్లోని జిడ్డుదనాన్ని తొలగించడంతోపాటు.. సువాసననూ వెదజల్లుతాయి.
- నిమ్మరసం కలిపిన వేడి నీళ్లలో చెక్క పాత్రల్ని అరగంట పాటు నానబెట్టినా చక్కటి ఫలితం ఉంటుంది. తద్వారా పదార్థాల అవశేషాల కారణంగా వాటి నుంచి వచ్చే దుర్వాసనలు తొలగిపోతాయి. అలాగే అవి ఎక్కువ కాలం మన్నుతాయి కూడా.
- శాండ్ పేపర్‌తో చెక్క పాత్రల్ని మరింత సమర్థంగా శుభ్రం చేయవచ్చంటున్నారు నిపుణులు. దీంతో పాత్ర లపై రుద్దడం వల్ల.. వాటిపై ఉండే అతి సూక్ష్మమైన రంధ్రాల్లో ఇరుక్కున్న పదార్థాల అవశేషాలు సులభంగా తొలగి పోతాయి. అలాగే పాత్రలు మరింత మృదువుగానూ తయారవుతాయి.
- చెక్క పాత్రల్ని శుభ్రం చేశాక.. వాటిపై కాస్త హైడ్రోజెన్ పెరాక్సైడ్ చల్లడం వల్ల వాతావరణంలోని బ్యాక్టీరియా, క్రిములు చేరకుండా జాగ్రత్తపడచ్చు. అయితే తిరిగి వాటిని వాడే ముందు శుభ్రం చేసుకోవడం మర్చిపోవద్దు.
- చెక్క పాత్రలు/గరిటెలు ఎక్కువ కాలం మన్నాలంటే.. శుభ్రం చేశాక వాటిపై కాస్త నూనె రాయడం మంచిది.
- వీటిని చేత్తోనే శుభ్రం చేయాలి. డిష్‌వాషర్లో వేయడం వల్ల అవి విరిగిపోయే అవకాశం ఎక్కువ.
- అలాగే వీటిని తడిగా ఉన్నప్పు ర్యాక్‌లో భద్రపరచం వల్ల వాటిపై ఫంగస్ పెరిగే ప్రమాదం ఉంటుంది. కాబట్టి పొడిగా తుడిచి.. గాలికి పూర్తిగా ఆరాకే అల్మరాలో సర్దేయడం ఉత్తమం. ❑



# శ్రీలంక రుచులతో 'శరణార్థి' వంటకాలు

జననీ జన్మభూమిశ్చ అంటారు.. అలాంటి పుట్టిన ఊరిని, నేలని విడిచి.. ప్రాణాలు గుప్పిట పట్టుకుని, పసి పిల్లలతో, ఖాళీ కడుపుతో శ్రీలంక నుంచి వచ్చిన శరణార్థులు వారంతా! ఆకలి విలువ వీళ్లకంటే ఎవరికి ఎక్కువ తెలుసు? అందుకేనేమో నోరూరించే తమ శ్రీలంక రుచులతో అందరి కడుపు నింపే ప్రయత్నం చేస్తున్నారీ మహిళలు. దేశంలో తొలి 'రెఫ్యూజీ రెస్టరెంట్'ని నిర్వహిస్తున్న మహిళల విశేషాలివీ..

వేడివేడి ఇడియాప్పం.. జోడీగా మటన్‌కూర పుట్టు, కొబ్బరిపాలు, ఉల్లిపాయలు, నిమ్మరసంతో చేసిన సోధి వంటకం, ఆ పక్కనే కొబ్బరిపాలతో హల్వా ఇలా చెప్పుకొంటూపోతే సీఫుడ్, చికెన్ వెరైటీలూ కలిపి 30 రకాల వంటకాలు ఉంటాయి. వేటి ఘుమఘుమలు వాటివే. ఎర్ర బియ్యంతో చేసిన వంటకాలు మరీ ప్రత్యేకం. ఇంతకీ ఈ రెస్టరంట్ ఎక్కడా అంటారా? తమిళనాడు తూత్తుకుడి నగర పరిధిలోని శరణార్థుల శిబిరాల ప్రాంతంలో ఉంటుందీ 'ఓలై పుట్టు' రెస్టరంట్. శ్రీలంక సంప్రదాయ వంటకం పేరిది. పొరుగుదేశం శ్రీలంక నుంచి పొట్టచేత పట్టుకుని, ఖాళీ కడుపులతో వచ్చి.. 11 మంది మహిళలు చేసిన చక్కని ప్రయత్నం ఇది.



**వలస జీవితాల్లో వెలుగు...** కొన్ని నెలల క్రితం తూత్తుకుడి సముద్రతీరంలో ఓ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. అందులో ఓ స్టాల్‌ని శరణార్థ మహిళలకు ఇచ్చారు. వాళ్ల చేసిన వంటకాల రుచులకు ఫిదా అయిన సిఎం స్టాలిన్ సోదరి, ఎంపి కనిమొళి.. 'ఈ రుచులు భలే ఉన్నాయి. శిబిరాల్లో వీరిచేతే రెస్టరంట్ తెరిపిస్తే బాగుంటుంది' అన్నారు. అనుకుందే తడవు ఓ భవనం నిర్మితమైంది. రెస్టరంట్ పెట్టడానికి కావాల్సిన నిధులని యునైటెడ్ నేషన్స్ హై కమిషనర్ ఫర్ రెఫ్యూజీ (యూఎన్‌హెచ్‌సిఆర్) అందించింది. శరణార్థుల హక్కుల కోసం పోరాడే 'ఆర్గనైజేషన్ ఫర్ ఈలం రెఫ్యూ జీస్ రిహాబిలిటేషన్ (ఆఫర్)' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎంపికలు నిర్వహించి.. ప్రతిభ చూపిన 11మందిని రెస్టరంట్ నిర్వహణ కోసం తీసుకున్నారు. ప్రముఖ చెఫ్‌లతో ప్రత్యేక శిక్షణ ఇప్పించారు.

**తెగించారు.. సాధించారు...** .. ఉదయం 8.30 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకూ క్షణం తీరిక లేకుండా ఉంటారు. ఓలైపుట్టు నిర్వహించే మహిళలు. వంటలు, వడ్డింపు, నిర్వహణ వ్యవహారాలన్నీ సమర్థంగా చూస్తూ, అతిథులకు ఏ లోటూ రాకుండా చేస్తున్నారు వీరికి నాయకత్వం వహిస్తున్న వాసంతీ కోకిలాదాసన్. '1990లో తప్పనిసరి పరిస్థితుల్లో మాదేశం విడిచి రావాల్సి వచ్చింది. ఇక్కడికొచ్చాకే పెళ్లి చేసుకున్నా. ముగ్గురు పిల్లలు. వాళ్ల పోషణ కోసం శరణార్థుల శిబిరంలోనే ట్యూషన్లు చెప్పేదాన్ని. వచ్చే రూ.5 వేలు సరిపడక ఇబ్బంది పడుతున్నప్పుడే మాకీ అవకాశం వచ్చింది. మా సత్తా నిరూపించుకోగలుగుతున్నాం' అంటారామె సంతోషంగా. 'శ్రీలంక నుంచి వచ్చేటప్పుడు నా ఒడిలో 9నెలల బిడ్డ ఉంది. పడవ సముద్రం మధ్యలో ఉండగా తోటివారు మమ్మల్ని వదిలేసి పారిపోయారు. ఆ తర్వాత భద్రతా దళాలు మమ్మల్ని రామేశ్వరం సమీపంలోని శిబిరానికి తరలించాయి. ఆకలితో, భయంతో.. పసిబిడ్డని ఎత్తుకుని బిక్కుబిక్కుమంటూ వచ్చా. ఎన్నో రోజులు అన్నమే దొరకలేదు' అంటూ గతాన్ని గుర్తు చేసుకున్న రోహిణి ఇప్పుడెంతో మందికి ఆకలి తీరుస్తున్నారు. ఇంచుమించు ఇలాంటి గాథలే కృష్ణవేణి, కావేరీ, గౌరి, భువనవి కూడా.



'రాష్ట్రవ్యాప్తంగా.. 102 క్యాంపుల్లో 59వేల మంది శరణార్థులు ఆశ్రయం పొందుతున్నారు. వీళ్లని చూసిన చాలామంది మాకూ అటువంటి అవకాశం ఇవ్వమని అడుగుతున్నారు. వారికి అండగా ఉండేందుకు అన్ని క్యాంపుల్లోనూ ఇలాంటి రెస్టరంట్లను మహిళలతోనే తెరిపించ నున్నాం' అంటున్నారు శరణార్థుల కోసం పనిచేస్తున్న ఆఫర్ సంస్థకు చెందిన రత్నరాజసింగం.

**ఇదీ ప్రత్యేకం..** ఇక్కడ ఎర్రబియ్యంతో చేసిన శ్రీలంక, భారతీయ వంటకాలని ప్రత్యేకంగా వండి వారుస్తారు. ప్రభుత్వ ధరలకే టిఫిన్, రెండుపూటలా భోజనాలు అందిస్తున్నారు. నాణ్యత, రుచి కోసం.. మిరపపొడి, మసాలాలు వంటివి బయట నుంచి కొనకుండా స్వయంగా తయారు చేస్తున్నారు. స్వయం సహాయ బృంద సభ్యులుగా ఉన్న వీరంతా రోజుకు రూ.15వేల దాకా సంపాదిస్తున్నారు. ❑

## చెలి చిట్కా

ఇడ్లీలకి మినపప్పు రుబ్బుతున్నప్పుడు పావుకిలో పప్పుకి అరచెంచా మెంతులు వేసి రుబ్బితే ఇడ్లీలు మృదువుగా వస్తాయి. ❑

# హెయిర్ వాష్ జాగ్రత్త



ఈ తరహా సిండ్రోమ్ పార్లర్‌లో హెయిర్ వాష్ చేయించుకునే టప్పుడు మాత్రమే కాదు.. దంత పరీక్షలు చేయించుకునేటప్పుడు, టెన్నిస్ ఆడే క్రమంలో, కొన్ని రకాల యోగాసనాలు చేసేటప్పుడు, మధుమేహం-హైపర్‌టెన్షన్.. వంటి అనారోగ్యాలున్నప్పుడు, వంశపారంపర్యంగా.. ఇలాంటి సందర్భాల్లో కూడా ఈ సమస్య తలెత్తచ్చంటున్నారు నిపుణులు. అందుకే ముందు నుంచే కొన్ని జాగ్రత్తలు పాటించడం ఉత్తమం అని చెబుతున్నారు. అవేంటంటే..

- మెడను ఎక్కువ సమయం వెనక్కి వంచే పనులు, హెయిర్ వాష్‌లు, మసాజ్‌లకు దూరంగా ఉండడం మంచిది.
- ఒకవేళ పార్లర్లో హెయిర్ వాష్, ఇతర సౌందర్య చికిత్సలు చేసేటప్పుడు మెడను ఎక్కువసేపు వంచాల్సి వస్తే.. దాన్ని సౌకర్యవంతమైన సపోర్ట్‌ని అందించడం, మధ్యమధ్యలో సాధారణ స్థితికి వచ్చి రిలాక్స్ వడం.. వంటివి చేయడం తప్పనిసరి.
- తలస్నానానికి మరీ వేడిగా, మరీ చల్లగా కాకుండా.. గోరువెచ్చగా ఉండే నీళ్లను ఉపయోగించాలి.
- పైనపేర్కొన్న అనా రోగ్యాలున్న వారు ఈ విషయంలో మరింత జాగ్రత్తపడడం మంచిది. ❑

# పిల్లల కోసం తీర్మానాలు !

కొత్త సంవత్సరం వస్తోందనగానే.. ఈ ఏడాది కారు కొనాలని, ఇల్లు కొనాలని, వేరే ఉద్యోగానికి మారాలని ఏదైనా చెడు అలవాటు మానేయాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని.. ఇలా ఎన్నో తీర్మానాలు చేసుకోవడం మామూలే. ఈ క్రమంలో పేరెంట్స్ తమ కోసమే కాదు.. పిల్లల కోసం కూడా కొన్ని తీర్మానాలు తీసుకుని, వాటిని వారి చేత అమలు చేయించాలంటున్నా నిపుణులు.

**ఆరోగ్యం కోసం....** మీ కొత్తేడాది తీర్మానాల జాబితాలో ఆరోగ్యాన్ని చేర్చుకునే ఉంటారు కదూ..! మరి మీరు ఎంతగానో ప్రేమించే మీ చిన్నారుల ఆరోగ్యం కోసం కూడా ఈ ఏడాది కొన్ని తీర్మానాలు చేయాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా వారికి అర్థమయ్యేలా కొన్ని విషయాలను చెప్పాలి.

- ప్రతి రోజూ ఆహారంలో పండ్లను తీసుకోవడం అలవాటు చేయాలి.
- బయట దొరికే చిరు తిండ్లను తినకుండా కంట్రోల్ చేయాలి.
- ఉదయం బ్రేక్‌ఫాస్ట్ చేయడం వారికి ఇప్పటి నుంచే అలవాటు చేయాలి.
- ఫోను, టివి చూసే సమయాన్ని తగ్గించాలి. ఒక నిర్ణీత సమయంలో మాత్రమే వివిధ గ్యాడ్జెట్స్‌ను వాడేలా ప్రోత్సమించాలి.



**కొత్తవి నేర్పించాలి....** ఈ ఏడాది చిన్నారుల కోసం పెద్దలు తీసుకోవాల్సిన తీర్మానాల్లో ఇదీ ఒకటి. మనిషి నిత్యం ఏదో ఒకటి నేర్చుకుంటూ నే ఉండాలి. ఇది పెద్దలకే కాకుండా చిన్నారులకు కూడా వర్తిస్తుంది. మరీ ముఖ్యంగా చిన్న తనంలో వారు ఏదైనా కొత్తది నేర్చు కోవడానికి ఎక్కువగా ఆసక్తి చూపిస్తుంటారు. కాబట్టి వారికి ఏదో ఒక ఒకత్త నైపుణ్యాన్ని నేర్పించండి. మీకు నేర్పించే సమయం లేకుంటే ఆన్‌లైన్‌లో అయినా ట్రై చేయండి.

**నైతిక విలువలు....** కేవలం స్కూల్, హోం వర్క్, హాబీలు అనే కాకుండా మీ చిన్నారులకు నైతిక విలువలను కూడా నేర్పించండి. దానికి ఈ కొత్త సంవత్సరాన్నే నాందిగా భావించండి. అంతేకాదు.. వారిలో కాస్త సేవ గుణాన్ని కూడా ఇప్పటి నుంచే అలవాటు చేయండి. ఏదైనా ఇతరులతో పంచుకునే గుణాన్ని అలవాటు చేయండి. భవిష్యత్తులో ఇది వారికి ఎంతో ఉపయోగపడుతుందని గుర్తించండి. అలాగే వారికి ఇప్పటి నుంచే కొన్ని విలువల గురించి అర్థమయ్యేలా విడమరిచి చెప్పండి.

**మంచి అలవాట్లు...** ఇదేవిధంగా కొత్తేడాదిలో మీ చిన్నారులకు కొన్ని మంచి అలవాట్లను నేర్పించడాన్ని కూడా ఒక తీర్మానంగా తీసుకోండి. ఉదాహరణకు ఎక్కడ చూసినా కాలుష్యం పెరుగుతోన్న క్రమంలో మీ చిన్నారులకు మొక్కల పెంపకాన్ని అలవాటు చేయండి. ఒక మొక్కను నాటి దాని బాధ్యతను వారికే అప్పగించండి. ప్రతి రోజూ నీళ్ల పోయడం అలవాటు చేయండి.ఆ మొక్క ఎదిగే తీరు చూసే చిన్నారి సంతోషానికి అవధులు లేకుండా పోతాయి. ఇది వారి ఆలోచనలలోనూ మంచి మార్పునకు దారి తీస్తుంది. కాబట్టి ఇలాంటి ఏదో ఒక మంచి అలవాటును కొత్త సంవత్సరంలో వారికి పరిచయం చేయండి.

**ఇది మీ కోసమే !** బిజీబిజీ పరుగుల జీవితంలో పక్కవారిని పట్టించుకునే తీరిక కూడా లేకుండా పోతోంది. భార్యాభర్తలిద్దరూ ఉద్యోగం చేసే కుటుంబాల్లో ఇది మరీ ఎక్కువగా కనిపిస్తోంది. ఇక కాస్త సమయం దొరికిందంటే చాలు.. ఫోన్లు, ల్యాప్‌టాప్‌లతో గడిపేస్తున్నారు. ఈ సంవత్సరం నుండి మీ చిన్నారితో సాధ్యమైనంత ఎక్కువ సమయం కేటాయించాలనే తీర్మానాన్ని తీసుకోండి. ❑

# పనస హల్వా

**కావాల్సినవి :** పనస తొనలు-పది, బెల్లం తురుము-అర కప్పు, కొబ్బరి తురుము - ముప్పావు కప్పు, నెయ్యి-రెండు పెద్ద చెంచాలు, డ్రైఫ్రూట్స్-గుప్పెడు, యలకుల పొడి - చెంచా.

**తయారీ :** పనస తొనలను మిక్సీలో వేసి గుజ్జు చేసి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు బాణలిలో



నెయ్యి వేడిచేసి డ్రైఫ్రూట్స్‌ను వేయించి పక్కన పెట్టుకోవాలి. ఇందులోనే పనస తొనల గుజ్జును వేసి చిన్నమటపై కాసేపు వేయించాలి. మరో గిన్నెలో బెల్లం తురుము వేసి కొద్దిగా నీళ్ల పోసి కరిగించాలి. ఈ నీటిని వడకట్టి ఉడికించిన గుజ్జులో పోసి కలపాలి. దీనికి కొబ్బరి తురుము జత చేయాలి. మిశ్రమ దగ్గరగా అయ్యేవరకు కలుపుతూనే ఉండాలి. చివరగా డ్రైఫ్రూట్స్, యలకుల పొడి వేస్తే సరి. ❑

# బ్రిస్క్ వాక్‌లో జాగ్రత్తలు

బ్రిస్క్ వాకింగ్ చేసేటప్పుడు ఎలా నడుస్తున్నారన్నది చాలా ముఖ్యం. 'సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్' (సిడిసి) నిబంధన ప్రకారం నిమిషానికి 100 అడుగులు ఉండేలా బ్రిస్క్ వాక్ చేయాలి. దీన్ని కన్నా ఎక్కువ అడుగులతో బ్రిస్క్ వాక్ చేస్తే తప్పుగా బ్రిస్క్ వాకింగ్ చేస్తున్నారని గమనించుకోవాలి.

- నడిచేటప్పుడు చేతులను ఎక్కువగా ఊపుతూ నడుస్తుంటారు. అలా చేస్తే బ్రిస్క్ వాకింగ్ సరిగా చేయడం లేదని అర్థం. చేతులను ఎక్కువగా ఊపడం వల్ల నడక వేగం ఏమీ పెరగదు. అందుకే మీ శరీరం సెంటర్ లైన్‌ని చేతుల కదలికలు



దాటకుండా చూసుకోవాలి.బ్రిస్క్ వాకింగ్ చేసేటప్పుడు మోచేతులను 90 డిగ్రీల పొజిషన్‌లో ఉంచాలి. చేతులను బిగదీసినట్టు ఉంచకుండా రిలాక్సింగ్‌గా ఉంచాలి.

- బ్రిస్క్ వాకింగ్ చేసేటప్పుడు నడుమును అటు ఇటు తప్పుతుంటారు. ఫాస్ట్ రన్నింగ్ చేసేటప్పుడు అలా సహజంగా జరుగుతుంది. కానీ బ్రిస్క్ వాకింగ్ చేసేటప్పుడు మాత్రం అలా నడుమును ఇష్టమొచ్చినట్టు అటు ఇటు ట్విస్టు చేయకూడదు.
- బ్రిస్క్ వాకింగ్ చేసేటప్పుడు తల వంచుకుని నడిస్తే అటు ఇటు ట్విస్టు చేయకూడదు.
- బ్రిస్క్ వాకింగ్ చేసేటప్పుడు వెన్నుముకను నిటారుగా ఉంచామా లేదా అన్న దానిపై దృష్టిపెట్టాలి. వీపుగూనిగా పెట్టి ముందుకు వంగుతూ నడవొద్దు.
- బ్రిస్క్ వాక్‌లో కాళ్ల కదలికలు కూడా ముఖ్యమే. బొటనవేళ్లు ముందుకుపడేలా అడుగులు వేయాలి. కాలుపైకి ఎత్తి ముందుకు వేస్తూ హిప్ భాగం వద్ద తొడలు ఫ్లెక్సిబుల్‌గా పెట్టుకోవాలి.
- ఏటవాలు ప్రాంతంలో బ్రిస్క్ వాక్ చేసేటప్పుడు పాదాలను బ్యాలెన్స్ చేసుకోవాలి. వీపు భాగం నిటారుగా ఉంచాలి. చిన్న చిన్న అడుగులు వేస్తూ నడక వేగం తగ్గించాలి. మోకాళ్లను కొద్దిగా ముందుకు వంచాలి. ఇలా చేయడం వల్ల కీళ్లపై తక్కువ ప్రభావం పడుతుంది. బ్రిస్క్ వాకింగ్ చేసేటప్పుడు ఈ విషయాలను గుర్తు పెట్టుకుంటే మంచి ఫలితాలు పొందవచ్చు. ❑

# ఆరోగ్యానికి లెమన్ గ్రాస్

మనచుట్టూ కనపించే మొక్కల్లో చాలావరకు మేలు చేసేవే ఉంటాయి. అలాంటి మొక్కల్లో ఒకటి లెమన్ గ్రాస్. ఇది ఎసెన్షియల్ ఆయిల్ రూపంలో దీన్ని తీసుకుంటారు చాలామంది. ఈ నిమ్మగడ్డిలో సీజనల్ జబ్బులతోపాటు హైబిపి, కేన్సర్ వంటి వాటిని కంట్రోల్ చేసే గుణాలు ఎన్నో ఉన్నాయంటారు. అందుకే రెగ్యులర్ డైట్ దీన్ని చేర్చుకోవాలంటున్నా న్యూట్రిషనిస్టులు..



ప్రయోజనాలెన్నో...

- లెమన్‌గ్రాస్‌లో విటమిన్ ఎ,బి,సి, ఫోలిక్ యాసిడ్, మెగ్నీషియం,ఐరన్, పొటాషియం, ఫాస్పరస్ కాల్షియం, మెగ్నీషియం, కాపర్‌వంటి ఎన్నో పోషకాలున్నాయి.
- రెగ్యులర్ దీన్ని తీసుకుంటే సీజనల్ వ్యాధులు నుంచి కాపాడుతుంది. జలుబు, దగ్గులని తగ్గిస్తుంది.
- డిప్రెషన్, ఒత్తిళ్ల నుంచి బయట పడేస్తుంది మూడ్ స్వింగ్స్‌ను మారుస్తుంది.
- కొలెస్ట్రాల్ తగ్గించడంలో కీ రోల్ పోషిస్తుంది.
- హైబీపిని కంట్రోల్‌లో ఉంచుతుంది.
- నిద్రలేమిని నివారించి బ్రెయిన్‌ను షార్ప్‌గా చేస్తుంది.
- నీటిని రెగ్యులర్ తాగితే మతిమరుపు తగ్గుతుంది. కాళ్ల, చేతుల కండరాలు బలంగా తయారవు తాయి.
- గ్యాస్ పెరిపోకుండా కంట్రోల్ చేస్తుంది.
- డైజేషన్ సిస్టమ్‌ను మెరుగు పరుస్తుంది.
- నిమ్మగడ్డి నూనె నొప్పుల నివారణకు బాగా పనిచేస్తుంది.
- పీరియడ్స్ రెగ్యులర్ వచ్చే నొప్పుల నుంచి రిలీఫ్ కలిగించడం లోనూ లెమన్ గ్రాస్ బాగా ఉపయోగపడుతుంది.
- గర్భిణీల్లో ఒత్తిడిని తగ్గ్గిస్తుంది. తల్లీబిడ్డలను హెల్దీగా ఉంచడంలోనూ దోహదపడుతుంది.

**లెమన్ గ్రాస్ టీ తయారీ...** ఒక గిన్నెలో రెండు కప్పుల నీళ్ల పోసి, టీ పొడివేసి మరిగించాలి. ఈ నీళ్ల మరుగుతున్న టైంలోనే లెమన్ గ్రాస్ ముక్కలను (గ్రాస్‌ను పొడవుగా ఉంటే ముడిలా చుట్టి) టీ గిన్నెలో వేసి మరిగించాలి. ఈ నీళ్ల బాగా మరిగిన తర్వాత కప్పులోకి వడకట్టి తేనె కలపాలి. తేనె వద్దనుకుంటే నీళ్ల మరుగుతున్న టైంలోనే ఒక టీ స్పూన్ చక్కెర వేసుకోవచ్చు.ఈ నీళ్లకు అల్లాన్ని కూడా కలుపుకోవచ్చు. ❑

# పంచారామాలు..

శివకేశవులకి భేదం లేదు. శివుడే విష్ణువు, విష్ణువే శివుడు. శివుడు ఎక్కడ ఉంటాడో విష్ణువు అక్కడే ఉంటాడు. విష్ణువు అక్కడే ఉంటాడు. విష్ణువు ఉన్నచోటే శివుడూ కొలువవుతాడు. శివకేశవుల్లోని ఆ ఏకత్వాన్ని తెలిపే క్షేత్రాలే పంచారామాలు.. శివాయ విష్ణు రూపాయ శివరూపాయ విష్ణవే శివస్య హృదయం విష్ణుర్వ్యోర్ణోశ్చ హృదయం శివ:, అంటే శివుని రూపమే విష్ణువు, విష్ణువు రూపమే శివుడు. శివుడి గుండెల్లో కొలువైనది విష్ణువే. విష్ణువు హృదయమే శివుడి ఆవాసం. అన్న అర్థాన్ని చాటే ఈ శ్లోకం యజుర్వేదంలోనిది.



పంచారామాలుగా మనం పిలిచే ఆ ఐదు క్షేత్రాల్లోనూ కొలువున్నది శివుడే. క్షేత్రపాలకుడు విష్ణువు. పైగా ఆ శివలింగాలన్నీ ఒకే లింగం నుంచి ఉద్భవించినవే. తారకాసురుడు పరమశివభక్తుడు. తపస్సు చేసి శివుడి ప్రాణలింగాన్ని వరంగా పొందిన గర్వంతో దేవలోకం పైకి దండెత్తి, ఇంద్రుణ్ణి ఓడిస్తాడు. దాంతో దేవతలంతా తారకాసురుణ్ణి సంహరించమని ఆ శ్రీమహావిష్ణువుని కోరగా, ఆ శ్రీహరి 'తారకుడు శివభక్తుడు. శివుడి ప్రాణలింగాన్ని పొందినవాడు. నేను వధించలేను. శివుణ్ణే ఆశ్రయించండి' అని చెప్పాడు. అప్పుడు దేవతలు శివుణ్ణి శరణు కోరగా 'నా ప్రియభక్తుడైన తారకుణ్ణి నేను చంపలేను. మిమ్మల్నీ కాదనలేను. కుమారస్వామి వధిస్తాడు' అని చెబుతాడు. అంతట ఆ షణ్ముకుడి దేవసేనకు సారధ్యం వహించి తారుడితో యుద్ధం చేశాడు. శక్తి ఆయుధంతో ఎన్నిసార్లు ఆ అసురుడి శరీరాన్ని ముక్కలుగా చేసినా మళ్లీ అతుక్కుపోతున్నాయి. ఏం చేయాలో తెలియని స్థితిలో ఉన్న కుమార స్వామికి శివుడు ప్రత్యక్షమై. 'కుమారా ఆందోళన చెందకు. తారకుడి కంఠంలో నా ప్రాణలింగం ఉన్నంతవరకూ అతను చనిపోడు. దాన్ని ముక్కలుచేయాలి' అని చెబుతాడు. అప్పుడు కుమారస్వామి ఆగ్నేయాస్త్రంతో ఆ లింగాన్ని ఐదు ముక్కలు చేయగా అవి కృష్ణా, గోదావరీ తీరాల్లో పడ్డాయి. ఓంకార నాదంతో అవి మళ్లీ ఏకమవబోతుండగా విష్ణు మూర్తి ఆదేశం మేరకు పడ్డ చోటే ఆ లింగ శకలాలను దేవతలు వెంటనే ప్రతిష్ఠించి ఆలయాలు నిర్మించారన్నది పౌరాణిక కథనం. అవే ద్రాక్షారామం, అమరారామం, క్షీరారామం, సోమారామం, కుమారారామాలు. ❑



ఆధ్యాత్మికం

# రవితేజ...రావణాసుర. లిరికల్ వీడియో ...



వరుస బ్లాక్‌బస్టర్లతో ఫుల్‌స్వింగ్‌లో ఉన్న మాస్ మహారాజా రవితేజ, క్రియేటివ్ డైరెక్టర్ సుధీర్‌వర్మ దర్శకత్వంలో అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టి టీమ్ వర్క్స్‌పై రూపొందుతున్న ఎంగేజింగ్ యాక్షన్‌థ్రిల్లర్ రావణాసుర.తో ఈ సారి థ్రిల్ చేయటానికి సిద్ధంఆ ఉన్నారు. అభిషేక్ నామా, రవితేజ ఈచిత్రానికి నిర్మాతలు. రవితేజ పుట్టినరోజున రావణాసుర అనే డిఫరెంట్ షేడ్స్ చూపించే ఒక గ్లింప్స్ విడుదల చేయటం ద్వారా ప్రమోషన్లను ప్రారంభించారు. ఇటీవల హర్షవర్ధనన రామేశ్వర్ స్వరపరిచిన టీం సాంగ్‌ను విడుదల చేయటం ద్వారా మ్యూజిక్ ప్రమోషన్స్‌ను స్టార్ట్‌చేశారు. హర్షవర్ధన్‌రామేశ్వర్‌తోపాటు భీమ్స్ సిసిరోలియో ఈచిత్రానికి సంగీతం అందించారు. సోమవారం మేకర్స్ రెండో సింగిల్ ప్యార్‌లోన పాగల్ లిరికల్ వీడియోను ఫిబ్రవరి 18న విడుదల చేయనున్నట్టు అనౌన్స్‌చేశారు. షేడ్స్‌తో బ్లాక్ అవుడ్ ఫిట్ ధరించిన రవితేజ పోస్టర్‌లో అల్ట్రా స్టైలిష్‌గా కన్పిస్తే గ్రేస్‌ఫుల్ డ్యాన్స్ మూమెంట్‌తో ఆకట్టుకున్నారు.. సుధీర్‌వర్మ ఈ సినిమాలో రవితేజను లాయర్ పాత్రలో మునుపెన్నడూ చూడని విధంగా హైయాక్షన్‌లో ప్రజెంట్ చేస్తున్నారు. శ్రీకాంత్ విస్సా ఈచిత్రానికి సరికొత్త కథను అందించారు. సుధీర్‌వర్మ తన మార్క్ టేకింగ్‌తో ఈచిత్రాన్ని కథనంలో ఊహించని మలుపులతో స్టైలిష్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్నారు. సుశాంత్ కీలకపాత్రలో నటిస్తున్నారు. అనుఇమ్మాన్యుయేల్, మేఘా ఆకాష్, ఫరియా అబ్దుల్లా, దక్షా నగర్కర్, పూజిత పొన్నాడ, హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఏప్రిల్ 7న ఈచిత్రం గ్రాండ్‌గా విడుదలకానుంది.



న్యూఫొటోలుక్ : ఆషికా రంగనాథ్

# షారూఖ్ 'జవాన్'లో బన్నీ





బాలీవుడ్ బాద్షా షారూఖ్‌ఖాన్ ప్రస్తుతం సిద్ధార్థ్ ఆనంద్ డైరెక్షన్ వహించిన తాజా చిత్రం 'పఠాన్' భారీ విజయంతో దూసుకుపోతున్నారు.. ఈచిత్రంలో దీపికా పడుకొనే హీరోయిన్‌గా నటించారు.. ఈచిత్రంలో జాన్ అబ్రహం ప్రతినాయకుడిగా నటించారు.. అట్లీ దర్శకత్వంలో కింగ్ ఖాన్ తన తదుపరి భారీ చిత్రం జవాన్ షూటింగ్‌ను తాజాగా పునఃప్రారంభించారు.. తాజాగా ఈచిత్రంలో అతిథి పాత్రలో నటించటానికి దర్శకుడు అట్లీ టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్‌ను సంప్రదించినట్టు సోషల్‌మీడియాలో రూమర్స్ విన్పిస్తున్నాయి అయితే పాన్‌ఇండియన్ మూవీలో

# కథ వినగానే చేయాలని అనుకున్నా

**ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్‌తో కలిసి తెలుగు, తమిళ భాషల్లో నిర్మించిన ద్విభాషా చిత్రం సార్ (తెలుగు), వాతి (తమిళం)'.. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్న ఈచిత్రానికి సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మాతలు.. స్టార్ యాక్టర్ ధనుష్, సంయుక్త మీనన్ జంటగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈచిత్రం ఫిబ్రవరి 17న ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో థియేట్లలో విడుదల కానుంది. ధనుష్ నటించిన తొలి తెలుగు సినిమా కావటంతో తెలుగులో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు ప్రేక్షకుల నుంచి మంచి అద్భుతమైన స్పందన లభించింది. ప్రచార కార్యక్రమాల్లో భాగంగా తాజాగా హీరోయిన్ సంయుక్త మీనన్ మీడియాతో మాట్లాడారు.**



**మీ సినీ ప్రయాణం గురించి చెప్పండి?**
2015లో మొదటి సినిమా చేశాను. అప్పటికి సినిమానే కెరీర్‌గా ఎంచుకోవాలి అనుకోలేదు. నేను కేరళలోని ఒక గ్రామానికి చెందిన అమ్మాయిని., చుట్టు పక్కల వాళ్లకి ఏదో ఒక సినిమా చేశానని చెప్పుకోవాలి అనుకున్నాను. మొదటి సినిమా తర్వాత చదువు కోసం ఒక ఏడాది విరామం తీసుకున్నాను. కానీ విధి మళ్లీ సినిమాల్లోకి తీసుకొచ్చింది.. నటిగా సంతృప్తినిచ్చే ఒక్క సినిమా చేస్తే చాలు అనుకుని సినిమాలు చేయటం మొదలుపెట్టాను. ఈక్రమంలో సినిమాతోప్రేమలో పడ్డాను.. ఇపుడు సినిమానే జీవితం అయిపోయింది. నటగా విభిన్న పాత్రలు పోషించి మెప్పించాలని అనుకుంటున్నారు. తెలుగులో సినిమాలు చేయటం మొదలుపెట్టాక ఇది నా కెరీర్‌లోఉత్తమ దశ అన్పించింది..

**సార్ గురించి చెప్పండి?**
నేను తెలుగులో మొదట బింబిసార ఆ తర్వాత విరూపాక్ష సినిమా అంగీకరించాను. ఈసినిమాలు విడుదలయ్యాక కొత్త సినిమాల గురించి ఆలోచించాలని అనుకున్నాను. కానీ ఇంతలో సితార బ్యానర్‌లో బీమ్లా నాయక్‌లో నటించే అవకాశం వచ్చింది.. ఒరిజినల్‌తో పోలిస్తే తెలుగులో నేను పోషించిన పాత్రలో చేసిన మార్పులు నచ్చి. వెంటనే ఆ సినిమా అంగీకరించటం జరిగింది.. బీమ్లా నాయక్ షూటింగ్ సమయంలోనే నా నటన నచ్చి సితారలో మరో సినిమా అవకాశమిచ్చారు.. అదేసార్ చిత్రం డైరెక్టర్ వెంకీ గారు కథ చెప్పగానే ఈసినిమాకచ్చితంగా చేయాలి అనుకున్నాను.. కథ చాలా బాగుంది.. అందులో నా పాత్ర కూడ నచ్చటంతో వెంటనే అంగీకరించాను.. ఈ తర్వాత లుక్ టెసన్ట చేసి ఫైనల్ చేశారు.

**ధనుష్‌తో కలిసి నటించే అవకాశం రావటం ఎలా అన్పించింది?**
చాలా సంతోషంగా అన్పించింది.. ఎప్పటి నుంచో ఆయన సినిమాలు చూస్తున్నాను. ఆయనకు అభిమానిని ఆయన మంచి నటుడు, అలాగే పెద్ద స్టార్ కూడ అలాంటి నటుడితో కలిసి నటించటం చాలా ఆనందాన్ని ఇచ్చింది.

**కెరీర్‌ప్రారంభంలోనే పెద్ద హీరోలతో కలిసి పనిచేయటం ఎలా ఉంది?**
ముందుగా కథ ఎలా ఉంది? పాత్ర ఎలా ఉంది? అని చూస్తాను. కథ బాగుంటే చిన్న సినిమాలు కూడ పెద్ద విజయాలు సాధిస్తాయి.. ఇంకా దానికి స్టార్ తోడైతే ఎక్కువ మందికి రీచ్ అవుతుంది.. అలాగే ఆ హీరో అభిమానుల ప్రేమ కూడ దక్కుతుంది.. బీమ్లానాయక్ సమయంలో పవన్‌కల్యాణ్ గారి అభిమానులు ఎంతో ప్రేమ చూపించారు.

**ఈ చిత్రంలో మీపాత్ర ఎలా ఉండబోతుంది?**
డైరెక్టర్ వెంకీగారి గత సినిమాల్లో మాదిరిగానే ఇందులో కూడ హీరోయిన్ పాత్రకు ప్రాధాన్యత ఉంటుంది. ఇందులో నేను మీనాక్షి అనే బయాలజీ టీజర్ పాత్రలో కన్పిస్తాను. ఈ సినిమాలో కథానాయకుడి పాత్రతో పాటు నా పాత్రకూడ బలంగా ఉంటుంది. సినిమా ప్రధాన కథలోకి వెళ్లినపుడు హీరో పాత్రతోపాటు నా పాత్ర ప్రయాణం సాగుతుంది.

**సినిమా ఎలా ఉండబోతుంది?**
ఇందులో విద్యావ్యవస్థ గురించి సందేశం ఇవ్వటమే కాదు. ఎంటర్‌టైన్‌మెంట్ కూడ ఉంటుంది. అన్నివర్గాల ప్రేక్షకులను మెప్పించే అంశాలు ఉన్నాయి..

**డైరెక్టర్ వెంకీ అట్లూరి గురించి చెప్పండి?**
ఆయనలో మంచి రచయిత, దర్శకుడు ఇద్దరూ ఉన్నారు. నటీనటుల నుంచి ఎమోషన్స్‌రాబట్టుకుంటారు .ఆయన సెట్‌లోచాలా సరదాగా ఉంటారు. దర్శకుడిగా తన పనిని వందశాతం చేస్తారు

**డబ్బిర్ మీరే చెప్పారా?**
ఈసినిమాకు డబ్బింగన చెప్పలేకపోయాను. అదే సమయంలో ఇతర సినిమాల షూటింగ్‌లు ఉండటం వల్ల ఎక్కువ టైం కేటాయించలేకపోయాను.. ఈసినిమాకు డబ్బింగ్ చెప్పలేకపోయాననే బాధ ఇప్పటికీ ఉంది.

**ధనుష్ నుంచి ఏం నేర్చుకున్నారు?**
ఆయన అద్భుతమైన నటుడు. ఎక్కువ తక్కువ కాకుండా పాత్రకు ఏం కావాలో అది చేస్తారు.. ఆయన నుంచి నటనలో మెలకువలు నేర్చుకున్నాను.

**మీ తెలుగు గురువు ఎవరు?**
నా తెలుగు ట్యూటర్ ఆశ.. నాకు తెలుగు బాగా నేర్పించారు. షూటింగ్ సమయంలో నేను తెలుగు బాగా మాట్లాడటం చూసి అందరూ ఎంతో సంతోషించారు.

**ఇతర సినిమాలు?**
విరూపాక్ష షూటింగ్ చివరి దశలో ఉంది. బింబిసార2 ప్లాన్‌చేస్తున్నాం.

# 10 రోజుల్లో రూ.10కోట్లు

యంగ్ టాలెంటెడ్ నటుడు సుహాస్ నటించిన తాజా చిత్రం 'రైటర్ పద్మభూషణ్'.. ఈనెల 3న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చంది. ఈచిత్రానికి షణ్ముఖ ప్రశాంత్ దర్శకుడిగా పరిచయం అయ్యారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం అన్ని కేంద్రాల్లో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది.. ఈ మూవీలో సుహాస్‌కు జోడీగా టీనా శిల్పరాజ్ నటించింది.. విడుదలైన మొదటివారంలో మంచి వసూళ్లను రాబట్టుకుంది.. ఈసినిమా రెండో వారంలో కూడ అదే విధంగా మంచి వసూళ్లు సాధించింది.. మంచి కంటెంట్‌తో తెరకెక్కిన ఈమూవీ ప్రపంచ వ్యాప్తంగా 10 రోజుల్లో రూ.10.01 కోట్ల వసూళ్లు సాధించినట్టు మేకర్స్ ప్రకటించారు.. చిన్న బడ్జెట్‌తో తీసిన చిత్రానికి ఇదిచాలా పెద్దమొత్తం అని చెప్పాలి.. ఇప్పటి వరకు విడుదలన ఏ సుహాస్ సినిమాకు అయినా ఇది అత్యధి కంగా చెబుతున్నారు. ఈచిత్రం నాన్ థియేట్రికల్ డేట్స్ ద్వారా నిర్మాతలు భారీ లాభాలను అర్జించి నట్టు తెలుస్తోంది. ఈచిత్రం లో రోహిణి మొల్లేటి, ఆశిష్ విద్యార్థి, శ్రీ గౌరి ప్రియారెడ్డి, గోపరాజు, ప్రవీణ్ కటారియా కీలకపాత్రల్లో నటించారు.. ఈచిత్రాన్ని లహరి ఫిలిమ్స్‌తో కలిసి ఛాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ నిర్మించింది.. శేఖర్‌చంద్ర సంగీతం సమకూర్చారు.




# తిరుపతిలో ఆడియో ఆవిష్కరణ

మెగాప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ జీఎ2 పిక్చర్స్ బ్యార్‌పై తెరకెక్కతున్న సినిమా వినరోభాగ్యము విష్ణు కథ.. సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్ బన్నీవాసు, నిర్మాతగా వ్యవహరి స్తున్నారు. ఈసినిమానుంచి రిలీజైన సాంగ్స్, టీజర్ అన్ని మంచి అంచనాలను క్రియేట్ చేశాయి.. అలాగే డీసెంట్‌గా రిలీజ్ చేసిన ట్రైలర్ ఈ సినిమాపై మరింత అంచనాలను పెంచింది.. నెంబర్ నైబరింగ్ కాన్సప్ట్‌తో



# నాని 'దసరా' నుంచి సాంగ్

నాచురల్ స్టార్ నాని మోస్ట్ ఎవైటెడ్ పాన్‌ఇండియా మూవీ దసరా.. శ్రీలక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి భారీఎత్తున నిర్మిస్తున్నారు. ఈసినిమాతో శ్రీకాంత్ ఓదెల దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కీర్తిసురేష్ హీరోయిన్‌గా నటిస్తోంది. మాస్ అపీలింగ్ ప్రమోషనల్ మెటీరియల్‌తో భారీ అంచనాలను నెలకొల్పింది.. నాని మాసియెస్ట్ ఫస్ట్‌లుక్‌తో పాటు ఫస్ట్‌సాంగ్‌ప ధూమ్ దామ్‌కు మంచి స్పందన వచ్చింది.. ఇటీవలే విడుదలైన దసరా టీజర్ నేషనల్ సెన్సేషనల్‌గా నిలిచింది.. అన్నివర్గాల ప్రేక్షకులను అలరింఇచ అన్ని భాషల్లో టాప్‌ట్రెండింగ్‌లో కొనసాగుతోంది.. తాజాగా మేకర్స్ దసరా నుంచి సెకండ్ సింగిల్ ఓరి వారి.. పాటను విడుదల



చేశారు. మళ్లీ మళ్లీ వినాలనిపించేలా ఉంది.. సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో నాచురల్‌స్టార్ నాని మాట్లాడారు.. దసరాలో నాకు చాలా ఇష్టమైన పాట ఓరి వారి అన్నారు. నా పర్సనల్ ఫిలాసఫీకి దగ్గర ఉన్న పాటిది అన్నారు ఒకసారి అమ్మాయి మనది కాదన్న తర్వాత కాసేపు బాధపడాలి.. ఇలాంటి పాటలు వినాలు.. ఇంటికెళ్లి అవ్వ ఒడిలో దూరి చంటి బిడ్డలా పడుకోవాలి (నవ్వుతూ) అదే ఈ పాట లిరిక్స్.. శ్రీమణి చాలా అద్భుతంగా రాశారన్నారు. సంతోష్ నారాయణ్ బ్రిలియంట్ మ్యూజిక్ ఇచ్చారన్నారు.. విజువల్‌గా ఈపాట నా కెరీర్‌లోనే బెస్ట్‌సాంగ్ అన్నారు. మార్చి 30న స్క్రీన్‌మీద చూస్తున్నపుడు స్టన్ అయిపోతారన్నారు. వినే కొద్దీ నచ్చేపాట అన్నారు. నెలల తరబడి నా చెవిలో మ్రోగుతూనే ఉందన్నారు. దసరా అందరం సెలబ్రేట్ చేసుకునే సినిమా అన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్ ఓదెల మాట్లాడుతూ, ఇది నాచురల్‌గా ఉండే కథ అన్నారు. మా ఊర్లో జరిగిన కొన్ని పాత్రల నుంచి తీసుకుని రాసుకున్న డ్రామా అన్నారు. నానిగారు చాలా హార్డ్‌వర్క్ చేశారని అన్నారు. దీక్షిత్‌శెట్టి, సముద్రఖని, సాయికుమార్, జరీనా వహాబ్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. దసరా చిత్రాన్ని మార్చి 30న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల చేస్తున్నారు.

# వారితో నటిస్తానని ఊహించలేదు: తమన్నా



టాప్ హీరోలతో నటిస్తున్నానని తాను ఎన్నడూ ఊహించలేదని సీనియర్ హీరోయిన్ తమన్నా సంచలన వ్యాఖ్యలు చేశారు.. తాజాగా ఆమె మాటల్లోనే.. చిరంజీవి, రజనీకాంత్ వంటి స్టార్ హీరోలతో నటిస్తానని ఎపుడూ ఊహించలేదన్నారు. చిరంజీవితో తాను 'సైరా నరసింహారెడ్డి' లో నటించానని అన్నారు. అలాగే ఇపుడు 'జైలర్' చిత్రంలో రజనీసార్‌తోచేస్తున్నానని పేర్కొన్నారు.. రజనీసార్‌తో నటించటంతో నా జీవిత కల నిజమైందన్నారు. ఇదిలా ఉండగా తమన్నా పెళ్లిపై రూమర్స్ వస్తున్న సంగతి తెలిసిందే..

# 29 వేలు దాటిన భూకంప మృతులు

● 50 వేలు దాటుతుందని ఐరాస అంచనా ● శిథిలాల నుంచి సజీవంగా బయటపడ్డ 2నెలల పసిపాప






**ఇస్తాంబుల్, ఫిబ్రవరి 12:** టర్కీ, సిరియాల్లో భూకంపం వల్ల మరణించినవారి సంఖ్య ఆదివారానికి 29 వేలు దాటింది. టర్కీలో 24,617మంది, సిరియాలో 4500 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. మరణాల సంఖ్య 50వేలకుపైగా ఉండే అవకాశముందని ఐక్యరాజ్యసమితి రిలీఫ్ చీఫ్ మార్టిన్ గ్రిఫిత్స్ అంచనా వేశారు. రెస్క్యూ బృందాలు చేపట్టిన సహాయక చర్యల్లో కొన్ని అద్భుతాలు నమోదవుతున్నాయి. టర్కీలోని హతేలో 128 గంటల తర్వాత రెండు నెలల పసిపాపను రెస్క్యూ బృందాలు శిథిలాల నుంచి ప్రాణాలతో బయటకు తీశాయి. మరోచోట 70 యేళ్ల వృద్ధురాలిని, ఆరు నెలల గర్భిణిని రెస్క్యూ బృందాలు కాపాడాయి. గడ్డకట్టే చలిలోనూ రెస్క్యూ బృందాలు సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. సిరియాలో జబ్లేహకు చెందిన సెల్‌ఫోన్ షాప్ ఉద్యోగి జఖారియా(23) మురికినీరు తాగి ప్రాణాలు దక్కించుకున్నాడు. తాను బతుకుతానని అనుకోలేదంటూ శిథిలాల నుంచి బయటపడ్డ అనంతరం కన్నీటిపర్యంతమయ్యాడు. సహాయక బృందాలు కాపాడినవారిలో ఏడు నెలల బాలుడు, ఏడేళ్ల బాలిక, 12 ఏళ్ల బాలిక ఉన్నారు.

**సాయమందిస్తున్న పలు దేశాలు:** తమ దేశంలోని బంధువుల ఇళ్లలో టర్కీ భూకంప బాధితులు తాత్కాలికంగా తలదాచుకోవచ్చని జర్మనీ తెలిపింది. బాధితులకు తమ వంతు సాయమందిస్తామని పేర్కొంది. చైనా 53 టన్నుల టెంట్లను టర్కీకి పంపించింది. ఇప్పటికే భారత బృందాలు టర్కీకి చేరుకొని సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయి. దాంతోపాటు బాధితులకు అవసరమైన ఔషధాలు, ఇతర సామగ్రిని కూడా భారత్ అక్కడికి పంపించింది. రెండు దేశాల భూకంప బాధితులకు అమెరికా 85 మిలియన్ డాలర్ల సాయాన్ని ప్రకటించింది.

**దొంగల చేతివాటం, 48మంది అరెస్ట్:** ఇళ్లు కాలి ఒకడేడుస్తుంటే..చూరుల చుట్ట కాలక మరొకడేడ్చినట్లు..టర్కీలో కొందరు దొంగతనాలకు ఇదే అదనుగా భావిస్తున్నారు. భూకంపం ధాటికి పెద్దపెద్ద భవనాలు కూలి శిథిలాల దిబ్బలుగా మారిన ప్రాంతాలను టార్గెట్‌గా చేసుకొని కొందరు దొంగలు చేతివాటం ప్రదర్శిస్తున్నట్లుగా టర్కీ అధికారులు గుర్తించారు. అలాంటివారిలో 48మందిని ఇప్పటికే అరెస్ట్ చేసినట్లు వారు వెల్లడించారు. హటే ప్రావిన్స్‌లో దోపిడీలకు పాల్పడిన 42మందిని, గజియాటెంప్‌లో ఆరుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. దోపిడీదారులు కూలిన భవనాల నుంచి నగదుతోపాటు, మరణించిన వారిపై ఉన్న విలువైన ఆభరణాలను ఎత్తుకెళుతున్నట్లు అధికారులు తెలిపారు. దోపిడీలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్ హెచ్చరించారు. ఇప్పటికే భూకంపం సంభవించిన 10 ప్రావిన్సుల్లో 3 నెలలపాటు టర్కీ ప్రభుత్వం అత్యవసర పరిస్థితి విధించింది. అత్యవసర పరిస్థితుల్లో గతంలో దోపిడీలకు పాల్పడినట్లు పోలీస్ రికార్డుల్లో ఉన్నవారిని 4 రోజులపాటు నిర్బంధించే అవకాశం ఉంది. ఇప్పుడు ఆ సమయాన్ని వారం రోజులకు పెంచారు.

**భారత్ నుంచి అపూర్వ సాయం:కృతజ్ఞతలు తెలుపుతున్న టర్కీ ప్రజలు:** భూకంప బాధితులకు సాయపడేందుకు భారత్ నుంచి రెస్క్యూ బృందాలతోపాటు వైద్య బృందాలు కూడా వెళ్లాయన్నది గమనార్హం. టర్కీలోని హటాయ్ ప్రావిన్స్ ఇస్కెండెరున్‌లో ఏర్పాటు చేసిన 60 పారాఫీల్డ్ ఆస్పత్రిలో భారత ఆర్మీతోపాటు 96మంది భారత వైద్య సిబ్బంది పని చేస్తున్నారు. కష్టకాలంలో ఉన్న తమకు భారత్ అన్ని విధాల సాయపడటం చూసి టర్కీ ప్రజలు కృతజ్ఞతలు చెబుతున్నారు. భారత ఆర్మీ ఏర్పాటు చేసిన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఓ బాధితుడు మాట్లాడుతూ భారతకు ధన్యవాదాలు. కష్టకాలంలో ఉన్న మాకు తోడుగా వచ్చినందుకు అభినందనలు. భారత ఆర్మీ సేవలు పొందుతున్నందుకు సంతోషిస్తున్నా' అన్నారు.

ఇటీవల ఓ టర్కీ మహిళ మనం అందిస్తున్న సాయానికి మెచ్చి భారత సైనికురాలిని ముద్దాడిన చిత్రం సోషల్ మీడియాలో వైరల్ అయింది.

హటాయ్ ప్రావిన్స్‌లో భారత సైన్యం తాత్కాలిక ఆస్పత్రిని ఏర్పాటు చేసింది. భూకంపం సంభవించిన ఆరు గంటల్లోనే అక్కడ సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేసి, నిరంతర సేవలు అందిస్తోంది. ఈ తాత్కాలిక ఆస్పత్రిలో ఎక్స్‌రే పరికరాలు, వెంటిలేటర్లు, ఆపరేషన్ థియేటర్లు కూడా ఉన్నాయి.

అక్కడ దాదాపు 800మందికి చికిత్స అందించి కాపాడినట్లు భారత లెఫ్టినెంట్ కల్నల్ యదువీర్‌సింగ్ తెలిపారు. అవసరం ఉన్నన్ని రోజులు వైద్య సేవలు కొనసాగిస్తామని తెలిపారు. భూకంప బాధితుల్లో 10మందికి క్లిష్టమైన శస్త్ర చికిత్సలు కూడా చేసినట్లు మరో అధికారి తెలిపారు.

## మరో గుర్తు తెలియని వస్తువును కూల్చేసిన అమెరికా

### వారంలో మూడో కూల్చివేత

**వాషింగ్టన్, ఫిబ్రవరి 12:** ఇటీవల తమ దేశంపై చైనా నిఘా బెలూన్లు తిరుగుతున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో తాజాగా మరో గుర్తుతెలియని వస్తువును కూల్చివేసినట్లు అమెరికా ప్రకటించింది. కెనడా గగనతలంపై ఎగురుతున్న గుర్తు తెలియని వస్తువును తమ యుద్ధ విమానం కూల్చివేసిందని అమెరికా తెలిపింది. కెనడా ప్రధాని జస్టిన్‌ట్రూడో అనుమతితోనే ఈ కూల్చివేత జరిపినట్లు పేర్కొంది. ఈ ఘటనకన్నా ముందు శుక్రవారం ఉత్తర అలస్కా తీరప్రాంత గగనతలంపై ఎగురుతున్న గుర్తుతెలియని వస్తువును కూల్చివేసినట్లు అమెరికా రక్షణశాఖ ప్రధాన కార్యాలయం పెంటగాన్ ప్రకటించింది. రెండురోజుల వ్యవధిలో రెండు గుర్తు తెలియని వస్తువులను అమెరికా యుద్ధ విమానాలు కూల్చివేశాయి. వీటి కన్నాముందు, వారం రోజుల క్రితం చైనాకు చెందిన గూఢచారి బెలూన్‌ను అమెరికా కూల్చి వేసిందన్నది గమనార్హం. దీంతో, మొత్తంగా మూడు వస్తువుల్ని అమెరికా కూల్చి వేసింది. తమ రక్షణ నిపుణులు కూలిన శకలాలను సేకరించి విశ్లేషిస్తున్నారని కెనడా ప్రధాని ట్రూడో వెల్లడించారు. ఈ అంశంపై ఎప్పటి కప్పుడు అమెరికా అధ్యక్షుడు జోబిడెన్ తోపాటు ఆ దేశ రక్షణశాఖతో సంప్రదింపులు జరుపుతున్నామని ట్రూడో తెలిపారు.

## 16న ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక సమావేశం

### మేయర్, డిప్యూటీల ఎన్నికకు ఎల్జీ ఆమోదం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** వాయిదాలు పడుతూ వచ్చిన ఢిల్లీ మేయర్ ఎన్నికకు నిర్వహించే సమావేశం ఎట్టకేలకు ఈనెల 16వ తేదీ నిర్వహించేందుకు గవర్నర్ వికె సక్సేనా ఆమోదం తెలిపారు. ఢిల్లీమున్సిపల్‌కార్పొరేషన్ ప్రత్యేకసమావేశం ఈనెల 16వ తేదీ నిర్వహించేందుకు ఆమ్ ఆద్మీపార్టీ గవర్నర్‌కు లేఖను పంపించింది. మేయర్ ఎన్నికపై ఇప్పటివరకూ సందిగ్ధం నెలకొంది. రెండు మూడు పర్యాయాలు వాయిదాలుపడుతూ వచ్చింది. న్యూఢిల్లీమేయర్ ఎన్నిక కోసం ఈనెల 16వ తేదీ ఉదయం 11గంటలకు డా.ఎస్‌పి ముఖర్జీ సివిక్‌సెంటర్ నాలుగో అంతస్తులో ఈప్రత్యేక సమావేశం నిర్వహిస్తారు. మేయర్ డిప్యూటీ మేయర్ల ఎన్నికతోపాటు స్థాయీసంఘానికి ఆరుగురుసభ్యుల ఎన్నిక కూడా అదేరోజు నిర్వహిస్తారు. అంతకుముందు ఈనెల 9వ తేదీ మున్సిపల్ కార్పొరేషన్‌కు ఢిల్లీ ప్రభుత్వం నుంచి ఈ తేదీపై ఆమోదం తెలుపుతూ లేఖ ఇచ్చింది. అయితే తుది విడతగా లెఫ్టినెంట్ గవర్నర్ ఖరారుచేయాల్సి రావడంతో ఆదివారం 16వ తేదీ నిర్వహించేందుకు ఎల్జీ ఆమోదం తెలిపారు. అంతకుముందు జనవరి ఆరు, జనవరి 24, ఫిబ్రవరి ఆరవ తేదీల్లో మూడు సార్లు ఎన్నికలు వాయిదా పడ్డాయి. చివరకు ఆరవ తేదీ ఢిల్లీమున్సిపల్ కార్పొరేషన్ సమావేశం కార్యకలాపాలను తదుపరి నోటీసు వచ్చేంతవరకూ వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. వరుసగా మూడుసార్లు వాయిదాపడిన తర్వాత ఇపుడు నాలుగోసారి అయినా మేయర్, డిప్యూటిమేయర్ల ఎన్నికలు జరిగేందుకు విపక్షాలు సహకరిస్తాయన్న ఆశాభావంతో అధికారపక్ష సభ్యులున్నారు.



## గవర్నర్ మార్పిడిని స్వాగతించిన శివసేన,ఎన్సీపీ


**ముంబయి, ఫిబ్రవరి 12:** మహారాష్ట్ర గవర్నర్ మార్పును శరద్‌పవార్ నేతృత్వంలోని ఎన్‌సిపి, ఉద్ధవ్‌థాకరే శివసేనలు స్వాగతించాయి. భగత్‌సింగ్ కోష్యారీ రాజీనామా చేయడం ఆస్థానంలో కొత్తగవర్నర్‌ను నియమిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు జారీచేసిన సంగతి తెలిసిందే. ఈ నియామకంపై ఎన్‌సిపి, థాకరే శివసేనలు స్వాగతిస్తూ కొత్త గవర్నర్ రాజ్‌భవన్ హుందాతనాన్ని పరిరక్షిస్తారని అకాంక్షిస్తూ బిజెపికి కీలుబొమ్మగా మారవద్దంటూ సూచనలు చేసారు. జార్ఖండ్ గవర్నర్ రమేష్ బైస్ మహారాష్ట్ర కొత్తగవర్నర్‌గా నియమితులయిన సంగతి తెలిసిందే. ఎన్‌సిపినేత జయంత్‌పాటిల్ మాట్లాడుతూ వచ్చే గవర్నర్ బిజెపికి కీలుబొమ్మగా ఉండరనే ఆశిస్తున్నామని, కేంద్ర ప్రభుత్వం మహారాష్ట్ర గవర్నర్‌ను మార్చిన నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు వెల్లడించారు. మహావికాస్ అగాఢి ఎప్పటినుంచో గవర్నర్‌ను మార్చాలని డిమాండ్‌చేస్తోంది. ముందున్న గవర్నర్ ఆయన హోదాను సైతం కించపరుచుకన్నారని, రాష్ట్రంలో ఉన్న సామాజిక నేతలను సైతం కించపరిచేవిధంగా వివాదాస్పద వ్యాఖ్యలుచేసారన్నారు. అలాగే ప్రస్తుతం రాజ్యాంగ విరుద్ధమైన రాష్ట్రప్రభుత్వ ప్రమాణస్వీకారానికి ఆయన ప్రోత్సాహం ఇచ్చారని పేర్కొన్నారు. అలాగే థాకరేవర్గం నేత ఆదిత్య థాకరే కూడా గవర్నర్ రాకను స్వాగతించారు. మహారాష్ట్రకు ఇదొక గొప్ప విజయమని పేర్కొన్నారు. కోష్యారీ ఛత్రపతి శివాజీ మహరాజ్‌ను, మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రిబాయిపూలేలను అవమానించారని, మన రాజ్యాంగం, అసెంబ్లీ, ప్రజాస్వామ్య సిద్ధాంతాలను కూడా ఇప్పటిగవర్నర్ విస్మరించి వ్యవహరించారని ఆదిత్యథాకరే పేర్కొన్నారు. కోష్యారికి ఎంవిఎ ప్రభుత్వానికి మధ్య తీవ్ర యుద్ధమే నడిచింది. రాష్ట్రప్రభుత్వం పంపించిన ప్రతిపాదనలకు విరుద్ధంగా కోష్యారి 12 ఖాళీ ఎమ్మెల్సీ పదవులను భర్తీచేయడం అప్పట్లో రాద్ధాంతం అయింది. గవర్నర్‌గా పరిధిని మించి వ్యవహరించారని థాకరేవర్గం ఆరోపణలుచేసింది. 2019 నవంబరులో కోష్యారి గవర్నర్‌గా అప్పటి బిజెపినేత దేవేంద్ర ఫడ్నవిస్, ఎన్‌సిపి అజిత్‌పవార్‌లను ముఖ్యమంత్రి, ఉపముఖ్య మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయించారు. బిజెపి, శివసేనల మధ్యనే అప్పట్లో ముఖ్యమంత్రి పదవిపై తీవ్ర రాద్ధాంతం జరిగిన సంగతి తెలిసిందే.

## పెళ్లి దుస్తుల్లోనే పరీక్ష హాల్‌కు..

### ఓ నవ వధువు సాహసం

**తిరువనంతపురం, ఫిబ్రవరి 12:** పెళ్లిరోజే పరీక్ష ఉండటంతో ఓ నవవధువు పెళ్లి దుస్తుల్లోనే పరీక్షా హాల్‌కు వెళ్లిన ఘటన కేరళలో జరిగింది. అందుకు సంబంధించిన వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. కేరళకు చెందిన శ్రీలక్ష్మి బేథని నవజీవన్ కళాశాలలో ఫిజియోథెరపీ చదువుతోంది. ఆమెకు ఇంట్లో పెద్దలు పెళ్లి నిశ్చయించారు. సరీగ్గా అదేరోజు కాలేజీకి వెళ్లి ఓ పరీక్ష రాయాల్సి ఉంది. దాంతో, ఆమె పెళ్లి కూతురిగా ముస్తాబైన దుస్తులతో నేరుగా పరీక్ష హాల్‌కు వెళ్లాల్సి వచ్చింది. తన తల్లిదండ్రులతోపాటు వరుడి కుటుంబీకులు కూడా ఆమెను పరీక్ష రాయడానికి ప్రోత్సహించారు.

స్నేహితులు కూడా ఆమెకు పలు విధాల సాయపడ్డారు. దాంతో, ఆమె పట్టుచీర, మెరిసే నగలు ధరించి కళాశాలకు వెళ్లింది. శ్రీలక్ష్మి మిగతా విద్యార్థుల వలె ల్యాబ్ కోట్ ధరించి పరీక్ష రాసింది. ఈ ఘటన సోషల్ మీడియాలో వైరల్ అయింది. నవ వధువుగా ఆమె తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ నెటిజన్లు అభినందిస్తున్నారు. పెళ్లి తర్వాత కూడా ఆసక్తి ఉంటే



చదువుకు ఆటంకం కలగకూడదన్న అభిప్రాయానికి ఈ చర్య ఓ ప్రోత్సాహంగా ఉంటుందని పలువురు కామెంట్ చేశారు.

## హనీట్రాప్‌లో చిక్కుకొని సమాచారం లీక్

### ఇద్దరు హెచ్‌ఏసిఎల్ ఉద్యోగుల అరెస్ట్

**సిమిలిగుడ, ఫిబ్రవరి 12:** వలపు వల(హనీట్రాప్)లో చిక్కుకొని ముఖ్యమైన సమాచారాన్ని లీక్ చేసిన ఆరోపణలపై హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్(హెచ్‌ఏసిఎల్)కు చెందిన ఇద్దరు ఉద్యోగుల్ని సిబిఐ అధికారులు అరెస్ట్ చేశారు. అరెస్టయిన ఇద్దరు ఒడిశా కొరాపుట్ జిల్లా సునాబెడలోని హెచ్‌ఏసిఎల్‌లో పనిచేస్తున్నారు. సంస్థలో సీనియర్ అధికారిగా పని చేస్తున్న సత్యజిత్ ఖడంగా, మరో ఉద్యోగి దేబాశిస్‌కుమార్ నాయక్‌లు ఓ యువతి విసిరిన వలపు వలలో పడి సమాచారాన్ని లీక్ చేసినట్లు గుర్తించారు. నాసిక్‌లోని హెచ్‌ఏసిఎల్ ప్రధాన కార్యాలయానికి అందిన ఫిర్యాదుతో దర్యాప్తు జరిపిన అధికారులు వారిద్దరినీ అరెస్ట్ చేశారు. రక్షణశాఖ పరిధిలో ఉండే హెచ్‌ఏసిఎల్‌లోని సమాచారం ఎంతో కీలకమైందనేది తెలిసిందే.

## పెట్రోల్ బంకులో హైకోర్టు జడ్జికే టోకరా..!

### 50 లీటర్ల ట్యాంక్‌లో 57 లీటర్లు పోసినట్లు బిల్లు

**భోపాల్, ఫిబ్రవరి 12:** పెట్రోల్ బంకుల్లో మోసాల గురించి అప్పుడప్పుడూ వింటూ ఉంటాం. తాజాగా ఓ పెట్రోల్ బంకు నిర్వాహకులు హైకోర్టు జడ్జినే మోసగించి ఇరకాటంలో పడ్డ ఘటన మధ్యప్రదేశ్‌లో జరిగింది. 50 లీటర్ల పెట్రోల్ సామర్థ్యమున్న కారులో 57 లీటర్లు నింపినట్లు ఇచ్చిన బిల్లు చూసి మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి ఒకరు ఆశ్చర్యపోయారు. వెంటనే విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తెచ్చారు. దాంతో, రంగంలోకి దిగిన అధికారులు ఆ పెట్రోల్ బంకును సీజ్ చేశారు. జబల్‌పూర్‌లో ఈ ఘటన జరిగింది. ఈఘటనతో అక్కడి ఇతర బంకులనూ తనిఖీలు చేయిస్తున్నారు.

హైకోర్టు జడ్జి ఇటీవల కారులో వెళ్తూ ఓ పెట్రోల్ బంకు దగ్గర ఆగారు. ట్యాంక్ ఫుల్ చేయించమని డ్రైవర్‌కు చెప్పారు. ఆ తర్వాత బంకు నిర్వాహకులు ఇచ్చిన బిల్లు చూసి కంగారుపడ్డారు. కారు ఇంధన ట్యాంక్ సామర్థ్యం 50 లీటర్లు కాగా, 57 లీటర్లు పోసినట్లు బిల్లు ఇవ్వడంతో అవాక్కయ్యారు. దాంతో, ఈ విషయాన్ని వెంటనే జిల్లా అధికారులకు తెలియజేశారు. అక్కడికి చేరుకున్న అధికారులు ఆ పెట్రోల్ బంకును సీజ్ చేశారు. ఆ ప్రాంతంలోని ఇతర పెట్రోల్ బంకుల విషయంలోనూ అను మానాలు వ్యక్తం కావడంతో..తనిఖీలు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## ప్రతిష్ఠాత్మక అయోధ్య కేసు బెంచ్‌లో ఏపి గవర్నర్!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** ఆంధ్రప్రదేశ్‌కు కొత్తగవర్నర్‌గా నియమితులయిన సుప్రీం కోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి ఎస్ అబ్దుల్‌నజీర్ ఏపి రాష్ట్రానికి మూడో గవర్నర్‌గా బాధ్యతలు చేపడుతున్నారు. ఈ ఏడాది జనవరి నాల్గవ తేదీనే నజీర్ సుప్రీంకోర్టు న్యా యమూర్తిగా పదవీ విరమణచేసారు. ప్రస్తుత గవర్నర్ బిశ్వభూషణ్ హరి చందన్ ఛత్తీస్ ఘర్‌కు బదలీకావడంతో ఆయనస్థానంలో ఇపుడు నజీర్ నియమి తులవుతున్నారు. న్యా యమూర్తిగా పలు కీలకమైన తీర్పులు వెలు వరించిన నజీర్ త్రిపుల్ తలాక్‌కేసు, అయోధ్య బాబ్రిమసీదు వివాదంకేసులు, పెద్దనోట్ల రద్దుకేసు, గోప్యత హక్కు ఒక ప్రాథమిక హక్కు అన్న కేసుల విచారణలో విలక్షణ తీర్పులు వెలువరించారు. అంతేకాకుండా న్యాయవ్యవస్థలో మహిళల ప్రాతినిధ్యం పెరగడాన్ని ఆయన ప్రోత్స మించారు. ఇప్పటికీ మహిళల ప్రాతి నిధ్యం తక్కువగానే ఉందని ఆయన బాహాటంగానే చెప్పారు. మహిళా సాధికా రత శక్తివంతంగా అమలయితేనే అభివృద్ధి కూడా మరింత వేగవంతం అవు తుందన్న కోఫీ అన్నన్ సూక్తిని కూడా ఈసందర్భంగా ఉదహరించారు. తన వీడ్కోలు సభలో బార్ అధ్యక్షుడు వికాస్ సింగ్ జస్టిస్ నజీర్ పాల్గొన్న అయోధ్య వివాదం కేసును ప్రస్తావించి ప్రశం సించారు. అత్యంత వివాదాస్పదమైన ఈకేసులో ఏకైక ముస్లిం న్యాయమూర్తిగా నజీర్ వ్యవహరించారని కేసును విచారించి ఏకగ్రీవ ఆమోదంతో తీర్పును వెలువరించారన్నారు. ప్రస్తుత చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు భవిష్యత్ సవాళ్లను కూడా సమర్థవంతంగా ఎదుర్కొనగలదని ఆయన తన వీడ్కోలు సభలో ప్రకటించారు.

## తోపుడు బండిపై ఆసుపత్రికి తండ్రి


### ఆరేళ్ల బుడత సాహసంపై నెటిజన్ల స్పందన

**బరోడా, ఫిబ్రవరి 12:** అనారోగ్యంతోబాధపడుతున్న తండ్రిని ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు ఆరేళ్లకుర్రాడు పడ్డ అవస్థ చూస్తే కళ్లు చెమర్చక మానవు. అంబులెన్స్ లేక ఆటోలో తీసుకెళ్లేందుకు సొమ్ములేక చివరకు తోపుడు బండిని తీసుకుని తండ్రిని తోపుడు బండిపై పడుకోబెట్టి ఆసుపత్రికి లాక్కెళ్లాడు. మధ్యప్రదేశ్‌లోని సింగ్రౌలిలో చోటు చేసుకున్న ఈ ఘటన నెటిజన్లను కంటతడిపెట్టిస్తోంది. ఈ ఘటనను అక్కడున్నవారు విడియోతీసి సోషల్‌మీడియాలో పోస్టుచేసారు. దీనితో విడియో వైరల్‌గా మారింది. సింగ్రౌలికి చెందిన షా కొంతకాలంగా అనారోగ్యంతో సతమతం అవుతున్నాడు. ఇటీవల మరింత తీవ్రం కావడంతో షాను ఆసుపత్రికి తీసుకెళ్లేందకు ఆయన భార్య ఆరేళ్లకొడుకు ప్రయత్నించారు. అంబులెన్స్‌కోసం ఆసుపత్రికి ఫోన్‌చేస్తే అటువైపునుంచి స్పందనలేదు. నిరుపేద కుటుంబం కావడంతో ఆటోలో వెళ్లే స్తోమత లేక ఏంచేయాలో తోచక చివరకు తోపుడు బండిపై షాను ఆసుపత్రికి తీసుకెళ్లాలని తల్లీకొడుకులు నిర్ణయించారు. ఇద్దరూ కలిసి షాను తోపుడు బండిపైకి చేర్చారు. ఆపై బండిని మూడు కిలోమీటర్లదూరంలోని ఆసుపత్రికి తోసుకుంటూనే వెళ్లడం అందరినీ కంటతడిపెట్టించింది.



## భూ ఆక్రమణ చేసారని ఆంజనేయస్వామికి రైల్వేనోటీసులు!

**మోరీనా(మధ్యప్రదేశ్), ఫిబ్రవరి 12:** రైల్వే స్థలంలో గుడి కట్టినందున హనుమాన్‌జీ మా భూమిని ఆక్రమించారంటూ రైల్వే అధికారులు నోటీసులు జారీచేసిన వింత సంఘటన మధ్యప్రదేశ్‌లో చోటు చేసుకుంది. అంతేకాకుండా ఏడురోజుల్లోగా ఆక్రమణలు తొలగించాలని హనుమాన్‌జీకి అల్టిమేటం ఇచ్చి లేదంటే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పింది. జెసిబి వంటి ఇతర ఖర్చులు కూడా హనుమంతుడి నుంచే వసూలు చేస్తామని రైల్వేశాఖ ఆ నోటీసులో పేర్కొంది. గ్వాలియర్ షియోపూర్‌రూట్‌లో బ్రాడ్‌గేజ్ లైన్ పనులు జరుగుతున్నాయి. మోరెనా జిల్లాలోని సబల్‌ఘర్ తహసీల్‌పరిధిలో బ్రాడ్‌గేజ్‌లైన్‌మధ్యలో ఆంజనేయస్వామి ఆలయం అడ్డుగా వస్తోంది. ఈ ఆలయాన్ని రైల్వేభూమిలోనిర్మించినట్లు సదరు రైల్వేశాఖ అధికారులు తెలిపారు. ఈ కారణంగానే అధికారులు ఆంజనేయస్వామికి నోటీసులు జారీ చేసారు. మీరు రైల్వే భూమిలో గుడికట్టుకోవడం దురాక్రమణ కిందకు వస్తుంది. ఈ ఆక్రమణను వెంటనే తొలగించాలి. లేదంటే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుంది. అక్రమణలు తొలగించేందుకు వినియోగించే జెసిబి ఇతర ఖర్చులు కూడా హనుమంతుడే భరించాలి అంటూ అధికారులు తమ నోటీసులో వివరించారు. హనుమంతుడికి ఇచ్చిన నోటీసు కాపీని గ్వాలియర్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్, జిఆర్‌పి స్టేషన్ ఇన్‌ఛార్జికి కూడా పంపించారు. ఈనెల 8న నోటీసు జారీచేయగా ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. రైల్వే అధికారులను వివరాలు కోరితే నిజమేనని ధృవీకరించారు. ఆల య ఛైర్మన్ పేరుకు బదులుగా ఆంజనేయుడి పేరుమీద నోటీసులు ఇవ్వడం జరిగిందని, పొరపాటుగా జరిగిందని రైల్వే అధికారులు వివరణ ఇచ్చారు.

## ప్రపంచదేశాల్లో 67.75 కోట్ల మందికి వైరస్

### 67.82 లక్షల మంది మృతి

**జెనీవా, ఫిబ్రవరి 12:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. చిన్నచిన్న దేశాల్లో అయితే మరింత కలవరం వ్యక్తం అవుతోంది. ఆదివారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 67.75 కోట్లమందికికరోనాసోకి వారిలో 67.82 లక్షలమందిచనిపోయారు. మరో 41,267 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 64.99 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.08 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.54 కోట్లమందికికరోనాసోకి 20.11 లక్షలమందిచనిపోయారు. మరో 6447 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 24.09 కోట్లమందికిపైగా నమోదుకాగా మరో 24.30 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.39 కోట్లమందికికరోనాసోకి వారిలో 16.04 లక్షలమందిచనిపోయారు. మరో 8296 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.90 కోట్లకుపైగా నమోదుకాగా మరో 33.23 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోసతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.35 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.32 లక్షలమంది చనిపోయారు. మరో 15,688 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.80 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 6.78 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 13.48 లక్షలమందిచనిపోయారు. మరో 10,217 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.60 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 4,67,266 మందిపరిస్థితి ఇప్పటికీ ఆందోళనకరంగానే ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2,58,538 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,57,740 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం కరోనా బాధితులు 1.39 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 25,715 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,19,219 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే వైరస్‌తో సతమతం అవుతున్నట్లు తేలింది.





## కెమికల్ ఫ్యాక్టరీలో ప్రమాదం నలుగురికి తీవ్రగాయాలు

**థాణె, ఫిబ్రవరి 12:** మహారాష్ట్రలోని థాణెజిల్లాలో ఒక రసాయ ఫ్యాక్టరీలో జరిగిన అగ్నిప్రమాదంలో నలుగురు కార్మికులు తీవ్ర గాయాలపాలయ్యారు. ఆదివారంమధ్యాహ్నం జరిగిన ఈప్రమాదంలో తీవ్ర గాయాలపాలయిన నలుగురినీ సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. బాద్లాపూర్ ఎంఐడిసిలో ఉన్న రసాయనఫ్యాక్టరీలో హటాత్తుగా మంటలు చెలరేగినట్లు అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. కుల్గాం మున్సిపల్‌ప్రాంతంనుంచి ఆనంద్‌నగర్ ఎంఐడిసి నుంచినాలుగు ఫైరింజన్లను ఈప్రాంతానికి పంపించి మంటలను అదుపులోకి తెచ్చారు. ఈప్రమాదంలో మరొక కార్మికుడికి 30శాతం కాలిన గాయాలయ్యాయి. మరో ముగ్గురికి స్వల్పగాయాలు మాత్రమే కావడంతో వెంటనే ఆసుపత్రులకు తరలించారు. మంటలనుంచి తప్పించుకునే క్రమంలో వీరు గాయాలపాలయినట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రమాదస్థలంలో శీతలీకరణ పనులు జరుగుతున్నాయి. ప్రమాదానికి కల కారణాలపై దర్యాప్తుచేస్తున్నట్లు అగ్నిమాపకశాఖ అధికారి వివరించారు.

# భక్తసంద్రమైన ఇంద్రకీలాద్రి

## క్యూలైన్లలో భక్తులతో నడిచి వెళ్లిన ఆలయ చైర్మన్, పాలకమండలి



ఆలయ పాలకమండలి చైర్మన్‌కు, అధికారులకు అన్నదాన విరాళం అందచేస్తున్న దాతలు

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో ఆదివారం ఆలయ ఈవో దర్భముళ్ళ భ్రమరాంబ ఆలయానికి దర్శనార్ధం విచ్చేయు భక్తుల రద్దీ దృష్ట్యా భక్తులకు ఎటువంటి అసౌకర్యములు కలుగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు. నిత్య ఆర్జిత సేవల్లో విశేషముగా భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శిం చుకున్నారు. ఆ క్రమంలో లోక సంక్షేమం కోసం సౌరం, అరుణం, ఆదిత్యహృదయం తదితర పూజాధి కాలతో సూర్యా రాధన నిర్వహించి, గోధమ నూకతో చేసిన పాయసమును స్వామివారికి నివేదించి, భక్తులకు ప్రసాదం అందచేశారు. అలాగే పాలక మండలి చైర్మన్ కర్నాటి రాంబాబు, పాలక మండలి సభ్యులు మరియు ఆలయ సిబ్బందితో కలసి మహామండపం 7 అంతస్తుల క్యూలైన్‌లో భక్తులతో పాటు వెళ్లి క్యూలైన్లలో భక్తుల పరిస్థితిని పర్యవేక్షించి భక్తుల సమస్యలు, సూచనలు అడిగి తెలుసుకుని ప్రతి ఫ్లోరు నందు భక్తులకు మంచి నీటి సదుపాయం, క్యూలైన్లలో ఎప్పటికప్పుడు శుభ్రత ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబుతో పాటు పాలక మండలి సభ్యులు కట్టా సత్తయ్య, బచ్చు మాదవి, చింతా సింహాచలం, చింక శ్రీనివాస్, డిఈఈ సత్యనారాయణ, శానిటేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**స్వామి అమ్మవార్ల సేవలో ప్రముఖులు :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానమునకు ఆదివారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యు.దుర్గాప్రసాదరావు రాగా, వారిని ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు ఆలయ మర్యాదలతో స్వాగతించి, వారికి స్వామి అమ్మవార్ల దర్శనా నంతరం, వేద పండితులు ఆశీర్వచనం చేయగా, అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మొమెంటోలను అందజేశారు.

**నిత్యాన్నదాన పథకానికి విరాళం :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో దుర్గమ్మ సన్నిధిలోని నిత్యా న్నదాన పథకానికి హైదరాబాద్, కూకట్‌పల్లికి చెందిన జి.పవిత్ర రూ.1,00,000/-లు విరాళాన్ని ఆలయ పాలక మండలి చైర్మన్ కర్నాటి రాంబాబుకు, హైదరాబాద్‌కు చెందిన సిహెచ్ ధనలక్ష్మి రూ.1,00,001/-లు విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేశారు. వారికి స్వామి అమ్మ వార్ల దర్శనానంతరం, వేద పండితులు ఆశీర్వచనం చేయగా, అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మొమెంటోలను అందజేశారు.



హైకోర్టు జస్టిస్‌ను స్వాగతిస్తున్న ఆలయ చైర్మన్, క్యూలైన్లలో భక్తుల సౌకర్యాలను అడిగి తెలుసుకుంటున్న పాలక మండలి సభ్యులు

# మహాశివరాత్రి ఉత్సవాలు-వాహనాల ప్రాధాన్యత!

## బంగారు తాపడం వాహనాలతో ప్రత్యేక ఆకర్షణ

**ప్రభాతవార్త-శ్రీకాళహస్తి:** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలంటే ఎన్నో వింతలు,ప్రతి రోజు ఓ వాహన సేవను నిర్వహిస్తారు. అయితే ఈ వాహనాలనే ఎందుకు వాడుతున్నారన్నది దేవ స్థానం నిర్వాహకులు వివరిస్తూ వాహన మండపం వద్ద సమా చారం అందిస్తే బాగుంటుంది. ప్రతి రోజూ ఏదో వాహనంపై స్వామి అమ్మవార్లు వస్తారు. దర్శించుకుంటున్నామనే భావనే తప్ప ఈ వాహనంపై స్వామి అమ్మవార్లు ఎందుకు వస్తున్నారనే విషయం పలువురికి తెలియదు. అయితే స్థానిక ఆర్చకుల కథనం మేరకు వాహనాలకు సంబంధించిన సమాచారం ఇలా ఉంది. దేవతల్ని త్రిపురాసురుడనే రాక్షసుడు ఇక్కట్లు పెడు తున్నట్లు చెబుతున్నారు. వారి తపస్సులకు భంగం కల్గిస్తూ ఆధ్మాతిక కార్యక్రమాలను జరగనివ్వకుండా ఇబ్బందులు పెడు తుంటే ఆతన్ని సంహరించే శక్తి ఒక్క శివునికే ఉందని భావిం చిన మునులు, ఋషులు దేవ దేవుని వేడుకున్నట్లు స్థల పురాణంలో పేర్కొన్నారు. మహాశివరాత్రి పది రోజులు ఒక్కొక్క రోజుకు ఒక్కొక్క ప్రధాన్యత ఉంది.

**దేవరాత్రి:** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో మొదటి రాత్రిని దేవరాత్రి అంటారు. త్రిపురాసురుని సంహరించుటకు సముద్రం లో అమృతమథనం కోసం దేవతలందరూ సమావేశమై తమను త్రిపురాసురుని బాధనుంచి కాపాడేది ఒక్క కైలాసనాధుడే అని చర్చించుకోవటాన్ని దేవరాత్రి అంటారు. హాలాహాలాన్ని ముక్కం టీశుడు భక్షించి దేవతలకు అమృతం పంచిన రాత్రి అనికూడా అంటారు.దేవతలందరూ సమావేశమై నిర్ణయించుకోవటానికి దేవరాత్రి అంటారు. అంటే శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో మొదటి రోజు ధ్వజారోహణం సందర్భంగా స్వామిని దేవతలు వేడు కోవటాన్ని వివరిస్తారు. ఆ రోజు స్వామి వారు వెండిపల్లకిలో దర్శన మిస్తారు.

**భూత రాత్రి:** త్రిపురాసురుడు ఒక్క దేవతల్నే కాకుండా అన్ని వర్గాల వారిని వేధిస్తూ అల్లకల్లోలం సృష్టించటంతో ప్రకృతి ఆతని బారి నుంచి ఎలా బయటపడాలనే యోచన చేస్తున్నట్లు చెబుతారు. రెండవ రాత్రిని భూత రాత్రి అంటారు. భూతాలం దరూ సమావేశమై తమ ఆరాధ్యదైవమైన ముక్కంటీశుని ప్రార్థించటాన్ని భూత రాత్రి అంటారు.భోళాశంకరుడు భూత నాదుడంటారు. కాబట్టి తమ నాధుని వేడుకునే రాత్రిని భూత రాత్రి అంటారు. శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో రెండవ రోజు భూత నాధుడు భూతకీ వాహనంపై దర్శన మిస్తాడు

**మూడవ రాత్రి గాంధర్వ రాత్రి:** శివునికోసం ఘోర తపమాచరించి వరాలు పొందిన రావణాసురుడు సామవేదానికి అధిపతి అం టారు.గంధర్వులందరూ సమావేశమై తమను త్రిపురాసురుని బారినుంచి రక్షించాలని వేడుకునేందుకు తీర్మానించినట్లు చెబు తారు. ఈ సందర్భంగా రావణాసురుని దౌత్యంతో మూగజీ వాలకు మోక్షమిచ్చిన ముక్కంటీశుని వేడుకోవటం అని అర్థం. ఈ రాత్రిని గాంధర్వ రాత్రి అంటారు. అందుకు ఆ రోజు స్వామి రావణాసుర వాహనంపై దర్శన మిస్తాడు.

**నాల్గవ రాత్రి నాగ రాత్రి:** నాల్గవ రాత్రిని నాగరాత్రి అంటారు. నాగలోకంలోని నాగదేవతలందరూ సమావేశమై తమను త్రిపు రాసురుడనే రాక్షసుని బారి నుంచి తప్పించాలంటూ తీర్మానం చేయటాన్ని నాగరాత్రి అంటారు. పాములను హారాలుగా ధరిం చిన పరమేశ్వరుని వేడుకునేందుకు సమావేశం కావటాన్ని నాట్యాలకు ప్రతీతిగా చెబుతారు. ఆ రోజు రాత్రి అర్థనారీ శ్వరుడు శేషవాహనంపై' దర్శనమిస్తాడు.

**ఐదవ రాత్రి శివరాత్రి:** అన్ని వర్గాలు, సంస్థల అభ్యర్థన మేరకు సాగరమధనంలో మొదట వచ్చిన హాలా హాలాన్ని తాను మింగి పార్వతిదేవి ఒడిలో రెప్పకాలం పాటు విశ్రయించి నిద్రలే చిన సందర్భంగా శివయ్య మరణాన్ని జయించాడంటూ అన్ని వర్గాలు ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకుంటారు. ధర్మ స్వరూపుడు నంది. కాబట్టి నంది వాహనంపై కైలాసనాధుడు దర్శనమిస్తాడు.ఎనంది 'సేవ' అంటారు. ఐదవ రాత్రి అర్థరాత్రి దాటిన తరువాత నందివాహనంపై శ్మశానాధీశుని దర్శిం చుకోవటం ఎంతో శ్రేష్టమని స్థల పురాణం చెబుతోంది.



స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులు

**ఆరవ రాత్రి అనందరాత్రి:** దేవదానవుల సాగరమథనంలో హాలా హలాన్ని భక్షించి మేల్కొన్న సందర్భంగా ఐదవ రాత్రిని దేవ దానవులు ఆనందోత్సాహలతో నంది సేవను జరుపుకోగా మరు సటి రోజు ప్రకృతి అంతా కైలాససాధుని రథంపై ఊరేగిం చినట్లు చెబుతారు. అదే రథోత్సవం.ఎరథస్థం -కోటి జన్మల పాపహరణం' అంటారు.త్రిపురాసురుని సంహరించిన సం దర్భంగా రథంపై ఊరేగిన శివుని దర్శించుకుంటే కోటి జన్మల పాపం హరిస్తోందని ప్రతీతి.ఈ ఆనందోత్సాహలనే రథోత్సవం తెప్పోత్సవంగా జరుపుకుంటారు.

**ఏడవ రాత్రి స్కందరాత్రి:** ఏడవ రోజు రాత్రి స్కంద రాత్రి అంటారు.త్రిపురాసురుని సంహరించిన కైలాసనాధుడు మళ్ళీ జన్మనెత్తినట్లు భావించిన ప్రకృతి అర్థనారీశ్వరుని కళ్యాణో త్సవంను నిర్వహిస్తారు. ఈ వేడుకల్ని స్కందరాత్రి అంటారు. ఆ రోజు అర్థరాత్రి దాటిన తరువాత స్వామి వారు అంబారి వాహనంలో వరుడుగా ముస్తాబై రావటం విశేషం.తనను వరించిన పార్వతీ దేవిని వివాహమాడే రాత్రినే స్కంద రాత్రి అం టారు.ఆ రోజే 'ఏనుగు వాహనంపై' స్వామి వారు దర్శన మిస్తారు.

**ఎనిమిదవ రాత్రి ఆనందరాత్రి:** ఎనిమిదవ రాత్రిని ఆనందరాత్రి అంటారు.త్రిపురాసురుని సంహరించిన తరువాత స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం తరువాత అందరు ఆనందంగా ఉం డటాన్ని ఆనందరాత్రి అంటారు ఆ రోజు రాత్రి దేవదానవ, ప్రకృతి ఆనందంతో పరవశించి పోతూ నృత్యాలు చేసినట్లు చెబుతారు.

**రుషి రాత్రి:** తొమ్మిదవ రాత్రిని రుషి రాత్రి అంటారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంక్రాంతి సందర్భంగా స్వామి అమ్మవార్లు కైలాసగిరుల్లోని ముక్కోటి దేవతలకు ఆహ్వానిస్తారు.ఈ నేపథ్యంలో దేవతలతో పాటు రుషులు కూడా హాజరౌతారు. త్రిపురాసురుని సంహారం,అనందోత్సాహాల ఉత్సవాల అనంతరం ఎవరి విడిదికి వారిని చేర్చటాన్ని రుషి రాత్రి అ ంటారు.దీనినే గిరి ప్రదక్షిణం అని అంటారు ఆ రోజు రాత్రి స్వామి అశ్వవాహనంపై దర్శనమిస్తారు.



ఉత్సవాలకు సిద్ధమైన బంగారు వాహనాలు

**పల్లకి రాత్రి:** బ్రహ్మోత్సవాలు పూర్తి అయిన తరువాత చివరి రోజు పల్లకి సేవను నిర్వహిస్తారు. దీనిని పల్లకి రాత్రి అంటారు స్వామి అమ్మవార్లు పట్టణ ప్రజలకు పల్ల కిల్లో దర్శన మిస్తారు. ఉత్సవాలు ప్రశాం తంగా పూర్తిచేసిన సం దర్భంగా చివరగా స్వా మిఅమ్మవార్లను వధూ వరులుగా పల్లకిల్లో దర్శనం చేసుకుం టారు. ఇలా ఒక్కొక్క రోజు ఉత్సవాలకు వాహనాలకు ఎంతో ప్రాధాన్యత ఉంది దీనిని మరోసారి దేవస్థానం అధికారులు పరిశీలించి ప్రాధాన్య క్రమంలో వాహన సేవకు సంబంధించి ప్రజలకు వివరిస్తే బాగుంటుందనే అభిప్రాయం ఉంది.

# ఆల్‌ఇండియా ఒబిసి చైర్మన్ కెప్టెన్ అజయ్‌సింగ్ యాదవ్‌కి ఘన సన్మానం





అజయ్‌సింగ్ యాదవ్‌ని సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు

**విజయవాడ,ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆంధ్రరత్న భవన్‌లో ఆల్ ఇండియా ఓబిసి చైర్మన్ కెప్టెన్ అజయ్‌సింగ్ యాదవ్‌కి ఆదివారం ఘన సన్మానం చేశారు. ఆ క్రమంలో ఆయన మాట్లాడుతూ ఇండి యన్ నేషనల్ కాంగ్రెస్‌లో 2008లో హర్యానా నుంచి ఫారెస్ట్ మినిస్టర్‌గా, ఇరిగేషన్ మినిస్టర్‌గా అనేక శాఖలు నిర్వ హించానని పార్టీలో దేశానికి సేవ చేయ డానికి నాకు వచ్చిన అవకాశాన్ని మర్చిపోలేనని అన్నారు. దేశంలో ఓబిసి'లు ఓటింగ్‌ను బట్టి విభజన జరిగితే దేశ భవిష్యతు అత్యంత ఉన్నతస్థాయికి చేరుతుందన్నారు. ఓబిసిల అభ్యున్నతికి అనేక సలహాలు సందేశాలు, ఉపయోగాల అన్ని చూసి సమస్యలన్నింటికి పరిష్కారంగా వివరించి చెప్పడానికి ఆంధ్రప్రదేశకు రావడం అత్యంత ఆనందదాయకమన్నారు. అనంతరం గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ యుపి ప్రభుత్వంలో 8సార్లు పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికయ్యారని, దేశ సేవలో కెప్టెన్‌గా రిటైరై, సమాజంలో మంచి వ్యక్తిగా పేరున్న ఆయనను మన రాష్ట్రానికి ఆహ్వానించి సన్మానించడం సంతోషదాయ మన్నారు. అనంతరం ఏపి ఓబిసి డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకట్రావు మాట్లాడుతూ ఆయన ఆంధ్ర రాష్ట్రానికి విచ్చేసి కాంగ్రెస్ పార్టీలో ఓబిసి విభాగం ప్రజా క్షేత్రంలో వారి మనసులకు పార్టీ చేరువ కావడానికి ఇచ్చిన అమూల్యమైన సూచనలు ఎంతో ఉపయోగకరమన్నారు. నియోజకవర్గాల్లో సమస్యలు బిసిలపై వచ్చిన జీవోలు, వాటి వల్ల ఇబ్బందులు ఏ విధంగా ఎదుర్కోవాలో తెలిపిన ఆయన సూచనలు తూచా తప్పక పాటించి పార్టీ అభ్యు న్నత స్థాయికి ఎదిగేలా కృషి చేస్తామన్నారు. కార్యక్ర మంలో అన్ని జిల్లాల కాంగ్రెస్ పార్టీ ఓబిసి చైర్మన్లు, కార్య దర్శులు పాల్గొన్నారు.

## తెలంగాణ కౌన్సిల్ డిప్యూటీ చైర్మన్‌గా

# బండ ప్రకాష్ ఏకగ్రీవం

## అభినందించిన తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్



డిప్యూటీ చైర్మన్‌గా ఎన్నికైన బండ ప్రకాశ్‌ను అభినందిస్తున్న సిఎం కెసిఆర్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తదితరులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర శాన మండలి డిప్యూటీ చైర్మన్‌గా భారత్ రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) ఎమ్మెల్సీ బండ ప్రకారష్ ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు. శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్‌గా ఎన్నికైన బండ ప్రకాష్‌కు ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు అభినందనలు తెలిపి శుభాకాంక్షలు చెప్పారు. శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ ఎన్నికకు సంబంధించి ఈ నెల 9న నోటిఫికేషన్‌ను జారీ చేశారు. ఈ నెల 11న బీర్ఎస్ తరపున బండ ప్రకాష్ తన నామినేషన్‌ను సమర్పించారు. ఆదివారం ఉదయం 10 గంటల కు శాసనమండలి సమావేశాలు ప్రారంభం అయిన తరువాత ప్రశ్నోత్తరాలను చేపడుతున్నట్టు మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు. ప్రశ్నోత్తరాలు ముగిసిన అనంతరం డిప్యూటీ ఛైర్మన్ ఎన్నిక ప్రక్రియను ఛైర్మన్ ప్రకటించారు. డిప్యూటీ ఛైర్మన్ పదవి కోసం బండ ప్రకాష్ ఒక్కరే నామినేషన్ వేశారు. డిప్యూటీ ఛైర్మన్ కోసం ఒక్క నామినేషనే రావడంతో బండ ప్రకాష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు. డిప్యూటీ ఛైర్మన్‌గా ఎకగ్రీవంగా ఎన్నికైన బండ ప్రకాష్‌ను ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బండ ప్రకాష్‌ను మండలి హాల్‌లో నుంచి ఛైర్మన్ కుర్చీ వరకు మంత్రులతోపాటు తోడ్కొని వెళ్లి ఛైర్మన్ కుర్చీలో కూర్చోబెట్టి పుష్పగుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీఎం కేసీఆర్ మాట్లాడుతూ సాధారణ కుటుండంలో పుట్టి.. అంచలంచెలుగూ ఎదుగుతూ నేడు డిప్యూటీ ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఆనందంగా ఉందన్నారు.

# నాగోల్ నుంచి ఎల్‌బినగర్ దాకా మెట్రోరైలు

## మూడోసారి అధికారంలోకి రాగానే పెద్ద అంబర్‌పేట దాకా మెట్రో

## తెలంగాణ శాసనమండలిలో మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మెట్రోరైల్ రెండోదశ పనుల్లోనే నాగోల్ నుంచి ఎల్‌బీనగర్ పనులను పూర్తి చేయనున్నట్టు ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీ రామారావు తెలిపారు. శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి సభ్యులడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. శాసనమండలి సమావేశాలు ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కాగానే ప్రశ్నోత్తరాలను చేపడుతున్నట్టు మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు. జీఎస్‌టీ రూపంలో కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంత చెల్లించింది.. కేంద్రం నుంచి రాష్ట్రానికి ఎంత వచ్చింది వివరాలను తెలపాలని ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రశ్నించగా.. ముఖ్యమంత్రి తరపున పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సమాధానమిస్తూ.. కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 3.20 లక్షల కోట్లను చెల్లించగా.. కేంద్రం నుంచి రాష్ట్రానికి రూ. 16,570.42 కోట్లు చెల్లించారని తెలిపారు. కేంద్రం నుంచి రూ. 2433.41 కోట్ల బకాయిలు జీఎస్‌టీ రూపంలో రావల్సి ఉందన్నారు. బీఆర్ఎస్ కోసం వచ్చిన దరఖాస్తులను ఎప్పటి లోగా పూర్తి చేస్తారని సభ్యులు రాజేశ్వరరావు ప్రశ్నించగా.. అందుకు మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సమాధానమిస్తూ.. 2015వ సంవత్సరంలో బీఆర్ఎస్ పథకాన్ని తీసుకొచ్చినట్టు మంత్రి కేటీఆర్ తెలిపారు. ఇందులో భాగంగా 1985 జనవరి 1 నుంచి 2015 అక్టోబర్ 28 వరకు నిర్మితమైన అనధికారిక నిర్మాణాలు, అతిక్రమణలను క్రమబద్ధీకరించడానికి ఈ పథకం అమలు చేస్తున్నట్టు మంత్రి సభకు తెలిపారు. ఈ పథకం కింద 2,12,381 దరఖాస్తులు వచ్చాయని మంత్రి చెప్పారు. ఈ పథకంకు సంబంధించి కోర్టులో కేసు కొనసాగుతున్నందున ఎప్పటిలోగా దరఖాస్తులను క్లియర్ చేస్తామనేది చెప్పలేమని.. కోర్టు తీర్పుకు అనుగుణంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని మంత్రి సభకు తెలిపారు. రాష్ట్రంలో దివ్యాంగుల కోసం అభివృద్ధి కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలను తెలపాలని సభ్యులు యు గంగాధర్‌గౌడ్ ప్రశ్నించగా.. అందుకు షెడ్యూల్ కులా అభివృద్ధి దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమాధానమిస్తూ రాష్ట్రంలోని దివ్యాంగుల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. ఉపకారవేతనాలను అందించడం, ఆర్థికపరమైన పునరావాసం, వివాహాల ప్రోత్సాహక అవార్డులు, ప్రభుత్వ ఉద్యోగాల్లో దివ్యాంగులకు 4 శాతం, విద్యలో 3 శాతం రిజర్వేషన్ల అమలు, పేదరిక నిర్మూలన కార్యక్రమాలోలన 5 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నట్టు మంత్రి కొప్పుల ఈశ్వర్ సభకు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,68,988 మంది దివ్యాంగులు వివిధ పథకాల ద్వారా లబ్ది పొందుతున్నారని మంత్రి సభకు చెప్పారు. మెట్రోరైల్ రెండోదశలో నాగోల్ నుంచి ఎల్‌బీనగర్ వరకు జతపరే అవకాశం ఉందా? అని సభ్యులు ఎగ్గే మల్లేషం ప్రశ్నించగా.. అందుకు ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీ రామారావు సమాధానం ఇస్తూ



నాగోల్ నుంచి ఎల్‌బీనగర్ వరకు మెట్రోరైల్ రెండో దశలో పనులు చేపట్టే ఆలోచన ప్రభుత్వానికి ఉందని మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సాయం చేయకపోయినా రాష్ట్ర ప్రభుత్వమే సొంత నిధులతో పనులు పూర్తి చేస్తుందన్నారు. అలాగే హ్యాట్రిక్‌గా మూడవ సారి అధికారంలోకి రాగానే నాగోల్ నుంచి పెద్ద అంబర్‌పేట్ వరకు కూడా మెట్రోరైల్‌ను కొనసాగిస్తామని మంత్రి కేటీఆర్ శాసనమండలిలో ప్రకటించారు.

# పాకిస్థాన్‌పై భారత మహిళల ఘన విజయం

## ఏడు వికెట్ల తేడాతో పాక్ జట్టు ఓటమి

**కేప్‌టౌన్:** పాకిస్థాన్‌తో భారత్‌మహిళలు ఆడిన టి20 ప్రపం చకప్‌మ్యాచ్‌లో భారత మహిళలు ఏడు వికెట్ల తేడాతో ఘన విజయంసాధించారు. జెమీమా రోడ్రిగ్స్ 38 బంతుల్లో 53 పరుగులుచేసి అర్థశతకం నమోదు చేసింది. రీచాఘోష్ కూడా 20 బంతుల్లో 31 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచి మెరుపులు మెరిపించారు. మరో ఓవర్ మిగిలి ఉండగానే భారత్ మహిళా జట్టు లక్ష్యాన్ని ఛేదించింది. మహిళల టి20ల్లో భారత్‌కు ఇదే అత్యధిక లక్ష్యఛేదన కాగా ఓవరాల్‌గా ఇదే రెండో అత్యధిక లక్ష్యఛేదన కావడం గమనార్హం. 150 పరుగుల లక్ష్యంతో బరి లోకి దిగిన టీమిండియాకు యస్టికా భాటియా 17, షెఫాలీ వర్మ33 పరుగులతో బోణీచేసారు. ఇద్దరూ 5.3 ఓవర్లలో తొలివికెట్‌కు 38 పరుగులుజోడించారు. బాగా ఆడుతున్న దశలో భాటియాను సాదియా ఇక్బాల్ పెవిలియన్ చేర్చింది. జెమీమాతో కలిసి రెండో వికెట్‌కు 27 పరుగులుజోడించిన షెఫాలీ సిక్స్ కొట్టేందుకు ప్రయత్నించగా బౌండరీలైన్‌వద్ద నష్రా సంధు అద్భుతక్యాచ్‌తో ఆమె ఔట్ అయింది. దీనితో భారత్ 65 పరుగులవద్ద రెండో వికెట్ నష్టపోయింది. జెమీమాతోకలిసి ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపిన కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్(16) పాక్ కెప్టెన్ మరూఫ్ బౌలింగ్‌లో క్యాచౌట్‌గా వెనక్కిపోయింది. దీనితో భారత్ 93 పరుగులవద్ద మూడో వికెట్ నష్టపోయింది. చివరి మూడు ఓవర్లలో టీమిండియా విజయానికి 28 పరుగులు అవసరం కాగా 18వ ఓవర్‌లో రీచాఘోష్ హ్యాట్రిక్ ఫోర్లు బాది 19వ ఓవర్‌లో జెమీమా మూడు ఫోర్లు బాదడంతో భారత్ విజయం సాధించింది. అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్లనష్టానికి 149 పరుగులుచేసింది. రెండో ఓవర్‌లోనే జావేరియా ఖాన్ వికెట్‌కోల్పోయిన పాక్ 12.1 ఓవర్లలో 68 పరుగులకే నాలుగు వికెట్లునష్టపోయింది. పాక్ ఆడుతున్న తీరు చూస్తే ఆజట్టు 130 పరుగులు చేయడమే గొప్ప అన్నట్లుగా కని పించింది. కానీ కెప్టెన్ బిస్మా మరూఫ్ 55 బంతుల్లో 68 పరుగులుచేసి మరో ఎండ్‌లో పాతుకుపోయింది. బిస్మా అర్థ శతకంతో సత్తా చాటితే ఆయేషా నసీమ్ 25 బంతుల్లో 43 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచింది. ఇద్దరూ చివరి ఐదు ఓవర్లలో 58 పరుగులు రాబట్టారు. దీనితో పాకిస్థాన్ నాలుగు వికెట్లనష్టానికి 149 పరుగులుచేసింది. ప్రపంచకప్‌లో భారత్‌పై పాకిస్థాన్‌కు ఇదే అత్యధిక స్కోరు అని చెప్పవచ్చు. ఈమ్యాచ్‌లో భారత ఫీల్డర్లు బౌండరీలైన్‌వద్ద డైవ్‌చేస్తూ బౌండరీలను ఆపారు. కానీ చివరి రెండు ఓవర్లలో ఆయేషా ఇచ్చినక్యాచ్‌ను రెండుసార్లు జారవిడిచారు. చివరి ఓవర్‌లో క్యాచ్‌వది లేయ డంతో అదికాస్తా సిక్స్‌గా మారింది.



# రాష్ట్రంలో 7.7 శాతం పెరిగిన పచ్చదనం

● అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాల వల్ల రాష్ట్రంలో పచ్చదనం పెరిగిందని అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి తెలిపారు. శాసనసభలో ఆదివారం ప్రశ్నోత్తరాల సమ యంలో హరిత వనాల విస్తీర్ణం పెంపుదలపై సభ్యులు కె.కిరణ్, మనోహర్‌రెడ్డి అడిగిన ప్రశ్నలకు జవాబిస్తూ తాము చేపట్టిన చర్యల కారణంగా ఈ ఏడేళ్లలో తెలంగాణలో 7.70 శాతం పచ్చదనం పెరిగిందన్నారు. అడవుల లోపల, వెలుపల హరిత హారం కార్యక్రమం కింద పెద్దఎత్తున మొక్కలను పెంచడానికి ఈ యేడాదిలో 19.29 కోట్ల నారు మొక్కలు, 2024లో 20.02 కోట్ల నారు మొక్కలను పెద్దఎత్తున పెంచాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. అంతరించిపోతున్న అడవుల పునరుజ్జీవన కార్యకలాపాలను రాష్ట్రంలోని 6.7 లక్షల ఎకరాల విస్తీర్ణంలో పచ్చదనాన్ని పెంచడానికి పెద్దఎత్తున పనులు కూడా చేపట్టడం అవుతుందన్నారు. నాటిన మొక్కల పరిరక్షణ, మనుగడపై ప్రత్యేక శ్రద్ధ చూపడమైందన్నారు. నాటిన మొక్కల్లో 85 శాతం మనుడగలో ఉండేవిధంగా పటిష్టమైన చర్యలు తీసుకున్నామని వివరించారు. హరిత నిధి కింద 35 కోట్ల రూపాయలకు పైగా నిధులు సమకూరాయని వెల్లడించారు. ఇప్పటి వరకూ హరితహారం కార్యక్రమానికి 10,417 కోట్ల రూపాయలను ఖర్చు చేసినట్లు చెప్పారు. పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల్లో మొక్కల పెంపకం కార్యక్రమాలను చేపట్టడానికి వాటి బడ్జెట్‌లలో 10 శాతం గ్రీన్ బడ్జెట్‌గా కేటాయించినట్లు వెల్లడించారు. నాటిన మొక్కలకు సక్రమంగా నీటిని అందించేలా చేసేందుకు ప్రతీ పంచాయతీకి ఒక ట్రాక్టర్‌ను సమకూర్చినట్లు చెప్పారు. మొక్కల పెంపకాన్ని సక్రమ పర్యవేక్షణ జరిగేలా చేసేందుకు జియో ట్యాగింగ్ ఆఫ్ ప్లాంటేషన్స్‌ను చేపట్టడమవుతున్నట్లు వివరించారు.

**కోతుల వల్ల 72,133 ఎకరాల్లో పంట నష్టం**

రాష్ట్రంలో రైతులకు నష్టాన్ని కలిగిస్తున్న కోతుల బెడదను నియంత్రించేందుకు పలు చర్యలు తీసుకున్నట్లు సభ్యులు యాదగిరిరెడ్డి అడిగిన ప్రశ్నలకు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సమాధానమిస్తూ కోతుల బెడద వల్ల 72,133 ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. వీటి నియంత్రణకు పలు చర్యలు తీసున్నామని తెలిపారు. ఇందులో భాగంగా 148.51 లక్షల రూపాయల వ్యయంతో రెండేళ్ల క్రితం నిర్మల్ వద్ద కోతుల రక్షణ, పునరావాస కేంద్రాన్ని అటవీ శాఖ ఏర్పాటు చేసిందన్నారు. ప్రతీ కంపార్టుమెంట్‌లో 50 కోతుల చొప్పున 4 కంపార్టు మెంట్లలో ఒకేసారి 200 కోతులను ఉంచేలా ఇక్కడ సౌకర్యాలు ఉన్నాయని చెప్పారు. వ్యవసాయ, అటవీ శాఖ అధికారులతో కమిటీని ఏర్పాటు చేశామని, అన్ని జిల్లా కేంద్రాలకు విస్తరింపచేసి కోతుల సంతానోత్పత్తి తగ్గించేందుకు ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు.

# రాష్ట్రంలో గురుకులాలకు పెద్దపీట

**విద్యా శాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి**



**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** తెలంగాణలో గురుకులాలకు తాము పెద్దపీట వేసినట్లు విద్యా శాఖ మంత్రి పి సబితాఇంద్రారెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఇప్పటివరకూ ఎస్సీ, ఎస్టీ తదితర శాఖలకు సంబంధించి మొత్తం 709 పాఠశాలలు, కళాశాలలకు సంబంధించి గురుకులాలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. శాసనసభలో ఆదివారం సభ్యులు కిషోర్ కుమార్, ఎన్ భగత్, హరిప్రియ బానోతు, వెంటక వీరయ్య, మొహిద్దీన్ అడిగిన ప్రశ్నలకు మంత్రి జవాబిస్తూ వీటిలో 25వేల మంది టీచింగ్, మరో 8 వేల మంది నాన్‌టీచింగ్ స్టాఫ్ ఉన్నారని వివరించారు. ఈ గురుకులాల్లో 5 లక్షల 19 వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని చెప్పారు. ఈ గురుకులాలకు ఈ బడ్జెట్లో 9,480.30 కోట్ల రూపాయలను కేటాయించినట్లు చెప్పారు. రాష్ట్రంలోని పలు గురుకుల పాఠశాలలను అప్‌గ్రేడ్ చేశామని వెల్లడించారు. అలాగే పలు గురుకులాలకు భవనాలను సకాలంలో నిర్మిస్తామని స్పష్టం చేశారు. గురుకుల విద్యార్థులకు హెల్త్ ప్రొఫైల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చే ఆలోచన చేస్తున్నట్లు వెల్లడించారు. మరోపక్క బలహీనవర్గాలకు చెందిన 3 వేల మంది విద్యార్థులకు విదేశాల్లో వైద్యం, ఇంజినీరింగ్ తదితర వాటిల్లో ప్రవేశం పొందేందుకు అవసరమైన, అద్భుతమైన విదేశీవిద్య కార్యాక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియచేశారు.

**100 శాతం అక్షరాస్యతకు చర్యలు**

రాష్ట్రంలో 100 శాతం అక్షరాస్యతకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి సబిత తెలిపారు. సభ్యులు ఎం.ఆనంద్ అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ 2011 జనగణన ప్రకారం అక్షరాస్యత రేటు మొత్తం 66.54 శాతం ఉండగా, ఇందులో పురుషుల రేటు 75.04 శాతం, మహిళలు 57.99 శాతం ఉందన్నారు. రాష్ట్రంలో అక్షరాస్యత కార్యక్రమాలకుగాను 60 శాతం కేంద్రం, 40 శాతం రాష్ట్రం తమ వాటాగా నిధులు సమకూర్చుతున్నాయని వివరించారు.



డైరీని ఆవిష్కరిస్తున్న మాజీ ఎంపి సంజీవరెడ్డి, చిత్రంలో ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్‌డి.చంద్రశేఖర్, మాజీ ఎంపి విహెచ్, పొన్నాల లక్ష్మయ్య తదితరులు

## మోడీ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మికులంతా ఏకం కావాలి

ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు జి.సంజీవరెడ్డి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మికవర్గ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులంతా ఉమ్మడిగా ఉద్యమించాలని మాజీ ఎంపి, ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు జి.సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి ఆర్టీసి కళాభవన్‌లో ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి 93వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని దేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు ఎపి, తెలంగాణ రాష్ట్రాల నుంచి రాష్ట్ర అధ్యక్షులు, ముఖ్యమైన నాయకులు పాల్గొని సత్కరించి అభినందించే కార్యక్రమం ఐఎన్‌టియుసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్‌డి.చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో ఉమ్మడి పిసిసి అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య, మాజీ ఎంపి వి.హనుమంతరావు, మాజీ ఎమ్మెల్యే ఎం.కోదండరెడ్డి, ఐఎన్‌టియుసి తెలంగాణ ఉపాధ్యక్షుడు జనక్ ప్రసాద్, నల్లబెల్లి అంజిరెడ్డి, మున్సిపల్ యూనియన్ నేతలు ఆదిల్ షరీఫ్, నాగన్నగౌడ్, ఉపేందర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ కార్మికులు అనేక ఏళ్ళుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4కోడ్‌లుగా విభజించడాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మతతత్వ విధానాలతో కార్మికులు, ప్రజలు ఐక్యం కాకుండా విచ్చిన్నం చేసేందుకు కుట్రలకు పాల్పడుతోందని అన్నారు. ఈ విషయం పట్ల కార్మికులు అప్రమత్తం కావాలని సూచించారు, ఈ సందర్భంగా నూతనంగా ముద్రించిన డైరీని ఆవిష్కరించారు.

# పేద ప్రజలకు వరం బస్తీ దవాఖానాలు

- త్వరలో సిబ్బందికి బయోమెట్రిక్ విధానం
- జిహెచ్ఎంసి పరిధిలో 1,540 ఆశా పోస్టుల భర్తీ
- అసెంబ్లీలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** బస్తీ దవాఖానాలు పట్టణాల్లో ఉండే పేద ప్రజలకు వరంగా మారాయని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి టి హరీశ్‌రావు పేర్కొన్నారు. బస్తీ దవాఖానాల వల్ల ప్రధానంగా హైదరాబాద్‌లోని గాంధీ, ఉస్మానియా, నీలోఫర్, ఫీవర్ తదితర ఆసుపత్రులకు వచ్చే రోగుల సంఖ్య బాగా తగ్గిపోయిందని చెప్పారు. శాసనసభలో ఆదివారం బస్తీ దవాఖానాలపై సభ్యులు వికేకానంద్, బి గణేశ్, కె.చందర్, జాఫర్ హుస్సేన్, వివిఎం అబ్రహం, భూపాల్‌రెడ్డి అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ బస్తీ దవాఖానాలు అద్భుతమైన విజయాన్ని సాధించాయన్నారు. ముఖ్యంగా ప్రతీ 2 లక్షలమంది పేద ప్రజలకు ఇవి అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేసినట్లు తెలియచేవారు. బస్తీ దవాఖానాలతో పేద ప్రజల ఆరోగ్యం నమయమవు తోందన్నారు. లిపిడ్ ప్రొఫైల్, థైరాయిడ్ వంటి ఖరీదైన పరీక్షలను కూడా ఈ బస్తీ దవాఖానాల్లో ఉచితంగా చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం బస్తీ దావాఖానాల్లో 57 రకాల వైద్యపరీక్షలు జరుగుతున్నాయని, మార్చి నెలాఖరు నుండి 134 రకాల పరీక్షలను అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు. అలాగే 158 రకాల మందులను కూడా ఉచితంగా అందిస్తున్నామని వివరించారు. త్వరలోనే బస్తీ దవాఖానాల్లో సిబ్బందికి బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేస్తామని వివరించారు. పేదప్రజల సౌకర్యార్థం బస్తీ దవాఖానాల పని దినాల్లో మార్పు చేస్తున్నామని చెప్పారు. ఇకపై శనివారం సెలవు ఉంటుందని, ఆదివారం యదావిధిగా పనిచేయనున్నాయని వెల్లడించారు. ఈ బస్తీ దవాఖానాల్లో ఇప్పటివరకూ కోటి మంది పేద ప్రజలు వైద్య సేవలు అందుకున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా ఏప్రిల్ నెల నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేస్తామన్నారు. వీటితోపాటు మేడ్చల్ జిల్లాకు త్వరలోనే మెడికల్ కాలేజీని మంజూరు చేస్తామని తెలియచేశారు. క్రమంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వైద్య కళాశాలను ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు.

# ఫ్లోటింగ్ సోలార్‌ప్లాంట్లతో మత్స్యకారులకు నష్టం

విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి



**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని పెంచేందుకు తమ ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని విద్యుత్ శాఖ మంత్రి జి జగదీశ్‌రెడ్డి తెలిపారు. ప్రధానంగా సౌర, పవన, వ్యర్థాల నుండి విద్యుత్ ఉత్పత్తి పెంచడానికి, వినియోగించుకోవడానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగం ద్వారా 287 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని చెప్పారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగంపై సభ్యులు కె చందర్, మహేశ్‌రెడ్డి అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ కాళేశ్వరం తదితర సాగునీటి ప్రాజెక్టుల రిజర్వాయర్లపై ఫ్లోటింగ్ సోలార్ ఉత్పత్తి యూనిట్లను ఏర్పాటు చేసేందుకు పలు సమస్యలు వస్తున్నాయని, ప్రధానంగా చేపల సంపదకు నష్టం వాటిల్లుతుందని మత్స్యకారుల నుండి అభ్యంతరాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో దీనికి ప్రోత్సాహం కల్పించడం లేదని స్పష్టం చేశారు. అయితే కాల్వలు తదితర నీటి వనరులపై ఫ్లోటింగ్ సోలార్‌ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవచ్చని చెప్పారు. వీటితో పాటుగా, ఇళ్లపై కప్పులు, స్కూళ్లు తదితర వాటిపై ఎవరు సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకున్నా ప్రభుత్వం ప్రోత్సాహాన్ని ఇస్తుందని తెలపారు. రాష్ట్రంలోని 1,520 స్కూళ్లపై సోలార్‌ప్లాంట్లను ఇప్పటికే ఏర్పాటు చేశామన్నారు. గత ఏడేళ్లలో రాష్ట్రంలో సౌర విద్యుత్ 5,748 మెగావాట్లు, పవన్ విద్యుత్ 128.10 మెగావాట్ల మేర ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. రాబోయే రెండు సంవత్సరాల్లో 2500 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

# దేశ ప్రగతిని విస్మరిస్తోన్న కేంద్రం

**రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చడానికి చూస్తోంది**
**శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో రాష్ట్ర ప్రభుత్వ వాటాను కొనసాగిస్తాం.. అవసరమైతే పెంచుతాం**
**మండలిలో ద్రవ్య వినిమయ బిల్లు ఆమోదం సందర్భంగా మంత్రి హరీశ్‌రావు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** కేంద్రంలో భారతీయ జనతా పార్టీ(బీజేపీ) నాయక త్వంలోని ప్రభుత్వం దేశ ప్రగతిని మరచిపోయిందని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు విమర్శించారు. దేశాన్ని ఎలా అభివృద్ధి చేయాలనే అంశాన్ని పక్కన బెట్టిన బీజేయేతర రాష్ట్ర ప్రభుత్వాలను ఎలా కూల్చాలో ఆలోచిస్తోందని మండిపడ్డారు. ద్రవ్య వినిమయ బిల్లు-2023 ఆమోదంపై శాసన మండలిలో ఆదివారం జరిగిన చర్చకు మంత్రి హరీశ్‌రావు సమధానమిచ్చారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నిర్వహణలో జీఎంఆర్ సంస్థలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ వాటాను కొనసాగిస్తామని..దానిని ఉపసంహరించుకునే ఆలోచన ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. అవసరం అయితే రాష్ట్ర ప్రభుత్వ వాటాను పెంచుతామని మంత్రి తెలిపారు. కేంద్రంలోని బీజేపీ పార్టీ ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేస్తుందని మండి పడ్డారు. ఇప్పటి వరకు రూ. 4 లక్షల 6వేల కోట్ల ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేసిందని మంత్రి సభలో తెలిపారు. రైతులు వినియోగించే విద్యుత్‌కు మీటర్లను ఏర్పాటు చేయాలన్న కేంద్ర ఆదేశాలను సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని స్పష్టం చేశారు. దీంతో రాష్ట్రానికి రావల్సిన నిధులను సైతం రాకుండా కేంద్రం అడ్డుకుంటోందన్నారు. సింగరేణిని ప్రైవేటుపరం కానివ్వం కాగా కాన్విమని మంత్రి స్పష్టం చేశారు. ఓల్డ్‌సిటీ అభివృద్ధికి ఇప్పటికే రూ. 15వేల కోట్లను ఖర్చు చేశామన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను పూర్తిస్థాయిలో ఖర్చు చేయడమే కాకుండా అదనంగా కూడా ఖర్చు చేసినట్టు మంత్రి సభకు తెలిపారు. గిరిజన బంధు విషయంలో ఫిబ్రవరి నెలలో పోడు భూముల పట్టాల పంపిణీ అనంతరం భూములు లేని గిరిజనుల లెక్క తేలుతుందని.. ఆ సమయంలో గిరిజనబంధు పథకం అమలు చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది 150నర్సింగ్ కాలేజీలను మంజూరు చేస్తే వాటిలో ఒక్కటి కూడా తెలంగాణకు ఇవ్వలేదన్నారు. గత ఏడాది మంజూరు చేసిన మెడికల్ కాలేజీల్లోనూ ఒక్క కాలేజీని కూడా రాష్ట్రానికి మంజూరు చేయలేదని మంత్రి మండిపడ్డారు. యూపీఏ కంటే బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ అధికారంలో అభివృద్ధి తక్కువగా జరిగిందన్నారు. హిండేన్‌బర్గ్ నివేదికపై ప్రధాని మోడీ ఎందుకు మాట్లాడటం లేదని మంత్రి హరీష్ రావు ప్రశ్నించారు. తప్పు చేశారు కాబట్టే మాట్లాడటం లేదని.. రేపు ప్రజాక్షేత్రంలో తప్పకుండా ప్రజలు గుణపాఠం చెబుతారని మంత్రి స్పష్టం చేశారు. మంత్రి సమాధానం అనంతరం రెండు ద్రవ్యవినిమయ బిల్లులు-2023ను శాసనమండలి ఆమోదించినట్టు మండలి ఛైర్మన్ సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు.

# రాష్ట్రంలో దివాలాదిశగా విద్యుత్ పంపిణీ సంస్థలు

**కరెంట్ ఉత్పత్తి, కొనుగోలుపై శ్వేతపత్రం విడుదల చేయాలి**
**కాంగ్రెస్, బిజెపి అధికార పక్షంతో కుమ్మక్కు**
**వైఎస్సార్ ప్రతి పథకాన్ని మళ్లీ అమలుచేస్తాం: షర్మిల**



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** ముఖ్యమంత్రి కెసిఆర్ మిస్‌మేనేజ్మెంట్ కారణంతో రాష్ట్రంలో దివాలా దిశగా విద్యుత్ పంపిణీ సంస్థలు చేరుకున్నాయని వైఎస్సార్‌టిపి చీఫ్ షర్మిల ఆరోపించారు. జనగామ జిల్లా అమ్మాపూర్, వెల్దండ, బచ్చన్నపేట మండలంలోని కొడ్వటూరు, కేసిరెడ్డిపల్లి మీదుగా సాగనున్న ప్రజాప్రస్థానం కార్యక్రమంలో షర్మిల మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా కూడా ఐదుగంటలు కరెంట్ అందడం లేదని, 24గంటలు కరెంట్ ఇస్తున్నాం అని కేసీఆర్ ఊదరగొడుతున్నారు కానీ రైతుల ఫోన్లకు ఎందుకు మేసేజ్‌లు వస్తున్నాయని అన్నారు. రైతులు పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తంచేస్తున్నారన్నారు. కేసీఆర్ ఇలాకా గజ్వేల్‌లో కూడా 24గంటల కరెంటు లేదని ఆరోపించారు. కరెంట్ కోతలపై ఇంతవరకు ప్రభుత్వం నోరువిప్పడం లేదని, పచ్చి అబద్దాలు, గోబెల్స్ ప్రచారం తప్ప అని విమర్శించారు. విచ్చలవిడిగా విద్యుత్‌ను వాడి పవర్ డిస్ట్రిబ్యూటరీ కంపెనీలను దివాలా తీయించాడని, విద్యుత్ వాడకం విషయంలో మిస్ మేనేజ్మెంట్ ఎక్కువన్నారు. ఒక కాళేశ్వరం ప్రాజెక్టుకోసమే ఐదువేల కోట్లు కరెంటు బిల్లులు కట్టాల్సి ఉందని ఆరోపించారు. ఎస్‌పీడీసీఎల్, ఎన్‌పీడీసీఎల్ కంనెనీలను దివాళా తీయించాడని, ఎన్‌పీడీసీఎల్ నష్టాలు 19వేల కోట్లు అయితే ఎస్‌పీడీసీఎల్ 21వేల కోట్లు నష్టం అని తెలిపారు. మనం ఉత్పత్తి చేస్తే నాలుగు రూపాయలతో పోయేది మూడింతలు ఎక్కువ ఖర్చు పెడుతున్నారని, పవర్ తక్కువ డిస్ట్రిబ్యూటర్ లైన్స్ మాత్రం ఎక్కువ.. నీళ్లు లేవుకానీ పైపులు వేసుకుని కూర్చున్నట్లు ఉంది కేసీఆర్ పద్ధతి అని ఎద్దేవా చేశారు.

**కెసిఆర్ ఓ బోడ మల్లన్న లెక్క**

బచ్చన్నపేట మండల కేంద్రంలో జరిగిన మాట ముచ్చట కార్యక్రమంలో షర్మిల మాట్లాడుతూ ఎనిమిదేళ్లుగా సీఎం కేసీఆర్ ఆడింది ఆట పాడింది పాట అని, అందుకు కాంగ్రెస్, బీజేపీ పార్టీలు పూర్తిగా లొంగిపోయి అధికార పక్షంతో కుమ్మక్కయ్యాయని ఆరోపించారు. ప్రజా సమస్యలు తీర్చడంలో వారు విఫలమయ్యారన్నారు. ప్రజల సమస్యలు తీర్చడానికి వైఎస్ఆర్ ప్రతి పథకాన్ని మళ్లీ అద్భుతంగా అమలుచేస్తామన్నారు. కేసీఆర్‌కు ఓట్లతో పని, కేసీఆర్ బోడమల్లన్న లెక్క అరచేతిలో బంగారు తెలంగాణ అని చూపించారని ఆరోపించారు. బీఆర్ఎస్‌పార్టీ అకౌంట్‌లో 860కోట్లు ఉన్నాయని, కేసీఆర్ కమీషన్‌లు, ఆయన బిడ్డ లిక్కర్ స్కాంలు, కొడుకు రియల్ ఎస్టేట్ చేస్తున్నారని ఆరోపించారు.

# వ్యవసాయ రుణాల మాఫీకి కట్టుబడి ఉన్నాం

● మంత్రి నిరంజన్‌రెడ్డి స్పష్టీకరణ



**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని లక్ష రూపాయలలోపు వ్యవసాయ రుణాలను మాఫీ చేసేందుకు తాము కట్టుబడి ఉన్నామని వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి స్పష్టం చేశారు. అసెంబ్లీలో ఆదివారం ప్రశ్నోత్తరాల సమయంలో కాంగ్రెస్ సభ్యుడు పి వీరయ్య అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ రాబోయే రోజుల్లో రూ. 36 వేల నుండి రూ. 90 వేల వరకూ ఉన్న వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తామన్నారు. ఇందుకు 2023-24 బడ్జెట్‌లో రూ. 6,385 కోట్లను కూడా కేటాయించినట్లు చెప్పారు. రుణ మాఫీ నిమిత్తం మొత్తం 21.556.64 కోట్ల రూపాయల మేర అవసరం అవుతాయని అంచనాగా చెప్పారు. ఇప్పటి వరకూ 36 వేల రూపాయల లోపునకు సంబంధించి 5.42 లక్షల మంది రైతుల వ్యవసాయ రుణాలను మాఫీ చేసినట్లు వెల్లడించారు. కాగా 2014లో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని 35.31 లక్షల మంది రైతులకు సంబంధించి రూ. 16,144 కోట్ల చొప్పున వ్యవసాయ రుణాలను మాఫీ చేసినట్లు చెప్పారు.

**కొల్లాపూర్‌లో మామిడి మార్కెట్**

రాష్ట్రంలోని కొల్లాపూర్‌లో మామిడి మార్కెట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి నిరంజన్‌రెడ్డి తెలిపారు. మామిడి కాయల మార్కెట్‌పై సభ్యులు హర్షవర్ధన్ రెడ్డి, మొహిద్దీన్, డి చిన్నయ్య అడిగిన ప్రశ్నలకు జవాబిస్తూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొల్లాపూర్, వ్యవసాయ మార్కెట్ యార్డులో ఒక కొత్త మామిడి మార్కెట్‌ను ప్రకటించడం జరిగిందన్నారు. ఉత్తర తెలంగాణలోని జగిత్యాల, నిర్మల్ తదితర జిల్లాల్లో పండించే మామిడికి మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు గాను మార్కెట్ యార్డు పరిధిలో 12 గుంటల విస్తీర్ణం కేటాయించామని తెలిపారు. వీటి పనులను త్వరలోనే చేపడతామని పేర్కొన్నారు. జరుగుతుందని చెప్పారు.

# 5 రోజులపాటు కొనసాగిన మండలి బడ్జెట్ సమావేశాలు

5 బిల్లులకు ఆమోదం

**హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సమావేశాల సందర్భంగా శాసనమండలి సమావేశాలు 5 రోజులపాటు కొనసాగినట్టు శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తెలిపారు. బడ్జెట్ సమావేశాలు 17 గంటల పాటు సాగాయన్నారు. 10 షార్ట్ క్వశ్చన్స్‌పై చర్చించామని తెలిపారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా మొత్తం 47 మంది చర్చల్లో పాల్గొన్నారని చెప్పారు.

శాసనమండలి బడ్జెట్ సమావేశాల సందర్భంగా మొత్తం 5 బిల్లులను ఆమోదించినట్టు తెలిపారు. ఆదివారం సాయంత్రం 6.35 గంటలకు శాసనమండలి సమావేశాలను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్టు ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిన ప్రకటించారు.

**శాసన మండలి చీఫ్‌విఫ్‌గా భానుప్రసాదరావు**

శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్‌గా బండ ప్రకాష్ ఎన్నిక పూర్తయిన తరువాత శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్‌విఫ్‌గా టి భానుప్రసాద రావును నియమించినట్టు మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ విప్‌లుగా సుంకరి రాజు, పాడి కౌశిక్‌రెడ్డిలను నియమించినట్టు ప్రకటించారు.

# అన్నిరంగాల్లో అభివృద్ధిలో సాగుతోన్న తెలంగాణ

**ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ఎపి**
**ఆంధ్రప్రదేశ్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు తోట చంద్రశేఖర్**



ప్రసంగిస్తున్న ఆంధ్రప్రదేశ్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు తోట చంద్రశేఖర్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధిలో ముందుకు సాగుతోందని, కాని పొరుగు రాష్ట్రమైన ఎపిలో మాత్రం అభివృద్ధి కుంటుపడిందని ఆంధ్రప్రదేశ్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు తోట చంద్రశేఖర్ అన్నారు. తెలంగాణ నేటివిటి ఎంప్లాయిస్ వర్కింగ్ ఇన్ సిమాంధ్ర (టిఎస్ఈడబ్ల్యుఎస్ఏ) నాన్‌లోకల్ టీచర్స్ అసోసియేషన్ (ఎన్ఎల్‌టిఏ) సంయుక్త ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఉద్యోగుల అంతరాష్ట్ర బదిలీలపై ఉమ్మడి సదస్సు టిఎస్ ఈడబ్ల్యుఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగింది. తోట చంద్రశేఖర్ మాట్లాడుతూ మీ సమస్యలను సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, ఈ విషయంలో వినతిపత్రాన్ని కూడా ఇచ్చానన్నారు. సిఎం కెసిఆర్ కూడా సానుకూలంగా స్పందించారన్నారు. గడిచిన 9 సంవత్సరాల్లో తెలంగాణ అన్నిరంగాల్లో ముందుకు సాగుతోందని, వలసలు ఆగిపోయాయని, పోడు భూములు నేడు పచ్చదనంతో కళకళలాడుతున్నాయన్నారు. రెండు రాష్ట్రాలు భౌగోళికంగా విడిపోయినా ఎపితో పోలిస్తే తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలుగా ముందంజలో ఉందని అన్నారు. ఎపిలో ఉద్యోగులకు జీతాలు సరైన సమయంలో రావడం లేదని, ఉద్యోగుల పరిస్థితి ఈ విధంగా ఉంటే సామాన్య ప్రజలు ఎన్ని కష్టాలు ఎదుర్కొంటున్నారో చెప్పనక్కర్లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు రావడంతో నిరుద్యోగ సమస్యలేదని, ఎపిలో కొత్త పరిశ్రమలు రాకపోవడంతో నిరుద్యోగులు వివిధ రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. మూడున్నర సంవత్సరాల్లో కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేసుకుని కోటి ఎకరాలకు నీరు అందిస్తోందని, ఎపిలో పోలవరం ప్రాజెక్టు నేటికి పూర్తి కాలేదని విమర్శించారు. మంచి పాలనకు అందించే పార్టీలనే ఎన్నుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నేతలు రావుల కిషోర్ బాబు, రమేశ్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి బి.అంజయ్య, మోమన్‌రావు, ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ, డాక్టర్ శ్రీనివాస్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పైలట్ల జీతాలు పెంచనున్న ఇండిగో !

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: దేశంలో విమాన ప్రయాణాలు కొవిడ్ పూర్వస్థాయికి చేరుకున్నాయి. విమానయాన సంస్థల ఆర్థిక పరిస్థితి క్రమంగా మెరుగుపడుతోంది. ఈ నేపథ్యంలో ఉద్యోగులకు ఇచ్చే ప్రోత్సాహకాలకు క్రమంగా కంపెనీలు పునరుద్ధరిస్తున్నాయి. తాజాగా ఇండిగో తమ పైలట్ల వేతనాల్లో వార్షిక పెంపు ప్రక్రియను పునరుద్ధరించనున్నట్లు ప్రకటించింది. ఏప్రిల్ నుంచి దీన్ని అమల్లోకి తీసుకురానున్నట్లు ఉద్యోగులకు ఇ-మెయిల్ ద్వారా తెలియజేసింది. కరోనా సంక్షోభ సమయంలో విమాన యాన సంస్థలన్నీ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిన విషయం విదితమే. దీంతో ఉద్యోగులకు ఇచ్చే అన్ని రకాల ప్రోత్సాహకాలను ఉపసంహరించుకున్నాయి. వేతనాల్లోనూ కోత విధించాయి. తాజాగా కార్యకలాపాలు కరోనా పూర్వస్థాయికి చేరుకున్న నేపథ్యంలో కంపెనీలు తిరిగి పాత వేతన పద్ధతులను పునరుద్ధరిస్తున్నాయి. తాజాగా ఎటిఆర్ విమానాలను నడిపే పైలట్ల వేతనాలను కూడా పెంచే యోచనలో ఉన్నట్లు ఇండిగో ఫ్లైట్ ఆపరేషన్స్ విభాగ ఉపాధ్యక్షుడు ఆశీమ్ మిత్ర తెలిపారు. దీనికి సంబంధించిన ప్రకటన త్వరలో ఉంటుందని పేర్కొన్నారు. సాధారణంగా ఎయిర్‌బస్ పైలట్లతో పోలిస్తే ఎటిఆర్ విమానాల పైలట్లకు వేతనాలు తక్కువగా ఉంటాయి. మరోవైపు ఇండిగో నవంబరులోనే తమ పైలట్ల వేతనాలను కరోనా పూర్వస్థాయికి పెంచింది. డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికంలో ఇండిగో రూ.1,422 కోట్ల నికర లాభాలను నమోదు చేసింది. ఆదాయం 60.7 శాతం పెరిగి రూ.14,933 కోట్లకు చేరింది. అంతకుముందు వరసగా మూడు త్రైమాసికాల్లో కంపెనీ నష్టాలు చవిచూసింది.




## మరిన్ని షేర్లు తాకట్టు పెట్టిన అదానీ

ముంబై, ఫిబ్రవరి 13: రోజురోజుకూ తన కంపెనీ షేర్ల విలువ తగ్గిపోవడం అదానీ గ్రూప్ కంపెనీలకు పెద్ద తలనొప్పిగా మారింది. ఈ క్రమంలో గ్రూప్‌కు చెందిన మూడు కంపెనీల షేర్లు అదనంగా తాకట్టుపెట్టాలని నిర్ణయించింది. షేర్లను తాకట్టు పెట్టి అదానీ గ్రూప్ ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బిఐ వద్ద లోన్ పొందింది. అయితే ప్రస్తుతం మార్కెట్లో కంపెనీ షేర్ల పతనం కారణంగా అదానీ పోర్ట్స్, అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ గ్రీన్ ఎనర్జీ కంపెనీల షేర్లను అదనంగా ఎస్‌బిఐకి తాకట్టు పెట్టాయి. హిండెన్‌బెర్గ్ వివాదం కారణంగా దాదాపు 120 బిలియన్ డాలర్లు అదానీ గ్రూప్ కంపెనీలు నష్టపోయాయి. దీంతో తరిగిన విలువకు సమానమైన షేర్లను తనఖా పెట్టాల్సి వచ్చినట్లు తెలుస్తోంది. అదానీ గ్రూప్ మూడు కంపెనీల షేర్లను ఎస్‌బిఐ క్యాప్ ట్రస్టీ కంపెనీకి తాకట్టు పెట్టింది. అదానీ గ్రూప్ ఇప్పటి వరకు తన షేర్లలో ఒక శాతం ఎస్‌బిఐక్యాప్ తాకట్టుపెట్టింది. దీని కింద 75 లక్షలకు పైగా ఎపిసెజ్ షేర్లు తనఖాలో ఉన్నాయి. అలాగే అదానీ గ్రీన్ కంపెనీకి చెందిన మొత్తం 1.06శాతం షేర్లను 60లక్షల అదనపు షేర్లలో తాకట్టు పెట్టింది. స్టాక్ ఎక్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం అదానీ ట్రాన్స్‌మిషన్‌లోని మొత్తం 0.55 శాతం షేర్లతో పాటు 1.3 లక్షల అదనపు షేర్లు తాకట్టు పెట్టబడ్డాయి. ఆస్ట్రేలియాలోని అదానీ గ్రూప్ కార్మైకేల్ కోల్ మైనింగ్ ప్రాజెక్ట్ కోసం ఎస్‌బిఐ అందించిన చెల్లింపులకు హామీగా ఎస్‌బిఐ మరొక బ్యాంకుకు జారీచేసిన 300 మిలియన్ డాలర్ల క్రెడిట్ లెటర్‌లో భాగంగా అదానీ గ్రూప్ అదనపు హామీగా సోమవారం మూడు కంపెనీల షేర్లను తాకట్టు పెట్టినట్లు ఎస్‌బిఐ ఒక ప్రకటన విడుదల చేసింది. ఏదైనా మార్క్-టు-మార్కెట్ నష్టాల ఖాతాలో టాప్ అప్ చేయాల్సిన అవసరం ఉందో లేదో అంచనా వేయడానికి ప్రతి నెలాఖరులో కొలేటరల్ సమీక్షించబడుతుందని బ్యాంకు వెల్లడించింది. షేర్ల పతనం కారణంగా ఏర్పడిన నష్టాల తర్వాత అదానీ గ్రూప్ తాజాగా తన ఆదాయ వృద్ధి లక్ష్యాన్ని 40 శాతం నుంచి దాదాపు సగానికి తగ్గించుకుంది. ఇప్పటి వరకు అదానీ గ్రూప్ మార్కెట్ క్యాప్ సుమారు 117 బిలియన్ డాలర్ల మేర తగ్గడంతో ఈ నిర్ణయం తీసుకుంది. ఆదాయ లక్ష్యం 15-20 మధ్య ఉండవచ్చని కంపెనీ భావిస్తోంది. ఇటీవల గౌతమ్ అదానీ కంపెనీ షేర్లను తాకట్టు నుంచి విడిపించనున్నట్లు వెల్లడించారు. అయితే పరిస్థితులు పూర్తి వ్యతిరేకంగా ఉన్నందున సోమవారం ఎస్‌బిఐకి మరిన్ని షేర్లను కంపెనీ తాకట్టుగా ఇవ్వాల్సి వచ్చింది.



## బ్యాంకు లాకర్‌లో దాచుకున్న డబ్బుకు చెదలు

జైపూర్, ఫిబ్రవరి 13: రాజస్థాన్, ఉదయ్‌పూర్‌లోని పంజాబ్ నేషనల్ బ్యాంకులో ఇటీవల ఊహించని ఘటన చోటు చేసుకుంది. బ్యాంకు లాకర్‌లో దాచిన డబ్బుకు చెదలు పట్టడంతో ఓ కస్టమర్ దిమ్మెరపోయారు. కాలాజీ గోరాజీలోని పిఎన్‌బి బ్రాంచ్‌లో సునిత మెహతా అనే మహిళ సుమారు రూ.2 లక్షలు దాచుకున్నారు. ఇటీవల ఓ రోజు ఆమె లాకర్‌లోని డబ్బును ఇంటికి తెచ్చుకున్నారు. తీరా డబ్బు ప్యాకెట్‌ను తెరచి చూస్తే కొన్ని కరెన్సీ నోట్లు పొడిపొడిగా అయిపోయి కనిపించాయి. చెదలు పట్టడంతో నోట్లు నాశనమయ్యాయని గుర్తించిన ఆమెకు నోట మాట రాలేదు. రూ.15 వేల విలువ గల చిన్న నోట్లన్నీ పూర్తి స్థాయిలో నాశనమవగా, రూ.500 నోట్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో బ్యాంకుకు వెళ్లిన ఆమె సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణం తన డబ్బు వాపస్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బ్యాంకు మేనేజరుకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీంతో బాధితురాలు నష్టపోయిన మొత్తాన్ని బ్యాంకు అప్పటికప్పుడు తిరిగిచ్చేసింది. స్థానిక కథనాల ప్రకారం, బ్యాంకు అధికారులు కూడా ఈ పరిణామంతో షాకైపోయారు. లాకర్‌లో దాచిన కరెన్సీ నోట్లలో చాలామటుకు చెదలుపట్టి నిరుపయోగంగా మారినట్లు గుర్తించి నివ్వెరపోయారు. స్థానికంగా ఈ వార్త కలకలం రేపడంతో కస్టమర్లు బ్యాంకుకు పోటెత్తారు. సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చెదలు నివారణ కోసం బ్యాంకు పటిష్ట చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.



## వాణిజ్యం

### నిస్సాన్, రెనాల్ట్ రూ.5,300 కోట్ల పెట్టుబడులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: ప్రముఖ వాహన తయారీ సంస్థలైన నిస్సాన్, రెనాల్ట్ తమ భాగస్వామ్యాన్ని పునరుద్ధరించిన తర్వాత సంయుక్త వ్యాపార వ్యూహాలను సోమవారం ప్రకటించాయి. అందులో భాగంగా ఇరు కంపెనీలు ఉత్పత్తి, ఆర్అండ్‌డి కార్యకలాపాలను పెంచడం, ఎలక్ట్రిక్ వాహనాలు, కార్బన్ న్యూట్రల్ తయారీకి మారడం వంటి లక్ష్యాలను నిర్దేశించాయి. వీటికోసం ఇరు కంపెనీలు సుమారు రూ.5,300 కోట్ల పెట్టుబడులు పెడతామని చెప్పాయి. చెన్నైలోని ప్లాంట్ నుంచి రెండు పూర్తి ఈవీలతో పాటు కొత్త వాహనాల తయారీ కోసం ఈ నిధులను వినియోగించనున్నట్లు తెలిపాయి. దీని ద్వారా చెన్నైలోని రెనాల్ట్ నిస్సాన్ టెక్నాలజీ అండ్ బిజినెస్ సెంటర్‌లో పెట్టుబడులతో కొత్త 2వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.




ఇరు కంపెనీలు మూడు మోడళ్ల చొప్పున దేశీయంగా తయారీ చేయనున్నాయి. అందులో నాలుగు ఎస్‌యువి మోడళ్లు, రెండు ఎలక్ట్రిక్ కార్లు ఉంటాయి. ఈ మోడళ్లను భారత వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా తయారు చేయడమే కాకుండా ఇక్కడి నుంచి విదేశాలకు ఎగుమతి చేసే లక్ష్యంలో భాగంగా రూపొందిస్తామని కంపెనీలు పేర్కొన్నాయి. అంతేకాకుండా చెన్నైలోని తమ ప్లాంట్ 2045 నాటికి కార్బన్ న్యూట్రల్‌గా మారుతుందని, ఇప్పటి నుంచి ప్లాంటులో ఇంధన వినియోగాన్ని 50 శాతం తగ్గిస్తూ, 100 శాతం పునరుత్పాదకతకు మారేందుకు చర్యలు తీసుకోనున్నట్లు కంపెనీలు హామీఇచ్చాయి. ఇప్పటికే ఈ ప్లాంటులో 50 శాతానికిపైగా విద్యుత్ సౌర, బయోమాస్, విండ్ రూపాల్లో వినియోగిస్తున్నారు. కాగా ఇటీవల ఇరు కంపెనీల భాగస్వామ్యాన్ని సమతుల్యం చేసేందుకు నిస్సాన్‌లో రెనాల్ట్ తన వాటాను 15 శాతానికి తగ్గించుకోనున్నట్లు ప్రకటించిన విషయం విదితమే.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై, ఫిబ్రవరి 13: దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. రోజంతా అదే ధోరణిలో కొనసాగాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు సూచీలను కలవరపర్చాయి. దీనికి దిగ్గజ కంపెనీల షేర్ల పతనం కూడా తోడైంది. చివరికి సెన్సెక్స్ 250.86 పాయింట్లు క్షీణించి 60,431.84 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 85.60 పాయింట్లు దిగజారి 17,770.90 పాయింట్ల వద్ద స్థిరపడింది. టైటాన్ కంపెనీ, ఎల్అండ్‌టి, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐటిసి, హెచ్‌డిఎఫ్‌సి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎస్‌బిఐ, ఇన్ఫోసిస్, టిసిఎస్, బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, విప్రో, యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లు క్షీణించాయి. మూడో త్రైమాసికంలో బిహెచ్‌ఇఎల్ ఫలితాలు అంచనాలను అందుకోలేకపోయాయి. దీంతో ఈ సంస్థ షేరు సోమవారం 4.97 శాతం పతనమై రూ.71.65 వద్ద నిలిచింది. అదే విధంగా అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు కూడా నష్టాల్లోనే కొనసాగాయి. సిటి యూనియన్ బ్యాంకు షేరు 15.34 శాతం దిగజారి 135.50 రూపాయల వద్ద నిలిచింది.



## విస్కీ దిగుమతుల్లో ఫ్రాన్స్‌ను దాటేసిన భారత్!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: ఖరీదైన ఫారిన్ మద్యం స్కాచ్ విస్కీ దిగుమతుల్లో భారత్ ఫ్రాన్స్‌ను అధిగమించింది. 2021తో పోలిస్తే 2022లో ఈ విస్కీ దిగుమతులు ఏకంగా 60 శాతం పెరిగాయి. స్కాట్‌ల్యాండ్‌కు చెందిన స్కాచ్ విస్కీ అసోసియేషన్ లెక్కల ప్రకారం, భారత్ 2021లో 205 మిలియన్ల 70సిఎల్ బాటిళ్ల విస్కీని దిగుమతి చేసుకుంటే 2022లో 219 మిలియన్ల బాటిళ్లను దిగుమతి చేసుకుంది. ఈ లెక్కన భారత్ స్కాచ్ మార్కెట్ పదేళ్లలో 200 శాతం వృద్ధి చెందింది. మరోవైపు రెండంకెల వృద్ధి ఉన్నప్పటికీ, ఇండియన్ విస్కీ మార్కెట్‌లో స్కాచ్ విస్కీ వాటా కేవలం రెండు శాతమే. యూకే-భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కారణంగా భారత్ తమ మార్కెట్‌ను మరింత విస్తరించుకునేందుకు స్కాట్‌ల్యాండ్ విస్కీ కంపెనీలకు వీలు కలిగిందని స్కాచ్ విస్కీ అసోసియేషన్ పేర్కొంది. రానున్న ఐదేళ్లలో ఒక బిలియన్ బ్రిటిష్ పౌండ్ల మేర వృద్ధి ఉంటుందని అభిప్రాయపడింది. 2021లో భారత్‌కు స్కాచ్ ఎగుమతుల విలువ 282 మిలియన్ బ్రిటిష్ పౌండ్లు. తైవాన్, సింగపూర్, ఫ్రాన్స్‌ల తర్వాత ఇది అయిదో స్థానం. 2022 లోనూ యూరోపియన్ యూనియన్‌ను ఆసియా పసిఫిక్ రీజియన్ అధిగమించి అతిపెద్ద ప్రాంతీయ మార్కెట్‌గా అవతరించింది. కోవిడ్ అనంతరం భారత్ సహా తైవాన్, సింగపూర్, చైనాలకు స్కాచ్ ఎగుమతుల్లో రెండంకెల వృద్ధి నమోదైంది.



## భారత్, ఆసీస్ మూడో టెస్టుకు ఇండోర్ వేదిక కానుంది!

న్యూఢిల్లీ: బోర్డర్ గవాస్కర్ సిరీస్‌లో భాగంగా భారత్, ఆస్ట్రేలియా మధ్య మార్చి 1 నుంచి ధర్మశాలలో జరగాల్సిన మూడో టెస్టును మరో చోటుకు తరలించారు. మూడో టెస్టుకు ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియం ఆతిథ్యం ఇవ్వనున్నట్లు బిసిసిఐ ఒక ప్రకటనలో తెలిపింది. ధర్మశాలలో ఔట్‌ఫీల్డ్ సిద్ధంగా లేకపోవడమే అందుకు కారణమని బిసిసిఐ ఒక ప్రకటనలో తెలిపింది. ధర్మశాలలో ఔట్‌ఫీల్డ్ సిద్ధంగా లేకపోవడమే అందుకు కారణమని బిసిసిఐ వర్గాలు తెలిపాయి. బిసిసిఐ క్యురేటర్ తపోష్ ఛటర్జీ ఇప్పటికే హిమాచల్




ప్రదేశ్ క్రికెట్ సంఘం స్టేడియం పిచ్, ఔట్‌ఫీల్డ్‌ను తనిఖీ చేసి బోర్డుకు నివేదిక అందించాడు. అయితే తొలుత ఈ మ్యాచ్‌ని విశాఖపట్నం లేదా బెంగళూరుకు తరలిస్తారని వార్తలొచ్చాయి. చివరికి ఇండోర్‌ని వేదికగా ఖరారు చేస్తూ బిసిసిఐ నిర్ణయం తీసుకుంది. ఇక సిరీస్ విషయానికొస్తే నాగ్‌పూర్‌లో జరిగిన తొలి టెస్టులో టీమిండియా ఇన్నింగ్స్ 132 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఢిల్లీ వేదికగా ఫిబ్రవరి 17 నుంచి రెండో టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లో కూడా కంగారు జట్టును కంగుతినిపించాలని టీమిండియా భావిస్తోంది. తొలి టెస్టులో ఘోర ఓటమిపాలైన ఆసీస్ ఈ మ్యాచ్‌లో గెలిచి పుంజుకోవాలని చూస్తోంది. ఇందులో భాగంగానే కొత్త స్పిన్నర్ మాట్ కుహ్నెమాన్‌ను జట్టులోకి తీసుకుంది.




## మహిళల ఐపిఎల్ వేలం

### భారీ ధర పలికిన ఆటగాళ్ల జాబితా!

ముంబయి: వుమెన్స్ ప్రీమియర్ లీగ్ అరంగేట్ర సీజన్‌కు సంబంధించిన వేలంలో మహిళా క్రికెటర్ల పంట పండింది. ఆటగాళ్లపై ఫ్రాంచైజీలు కోట్ల వర్షం కురిపించాయి. ముంబైలోని జియో కన్వెన్షన్ సెంటర్ వేదికగా జరుగుతున్న వేలంలో తమకు కావాల్సిన ఆటగాళ్ల కోసం ఫ్రాంచైజీలు ఎంతకైనా తెగిస్తున్నాయి. భారత వైస్ కెప్టెన్ స్మృతి మంధాన రూ.3 కోట్ల 40 లక్షల రూపాయలు పలుకగా, కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ రూ.1.8 కోట్లు దక్కించుకుంది. టీమిండియా ఆల్‌రౌండర్ దీప్తిశర్మ రూ.2.6 కోట్లు పలికింది. వేలంలో ఆస్ట్రేలియా మహిళా క్రికెటర్లకు జాక్‌పాట్ ధర లభిస్తోంది. బిగ్‌బాష్ లీగ్ ఆడిన అనుభవం ఉండటంతో ఆస్ట్రేలియా ఆటగాళ్ల కోసం ఫ్రాంచైజీలు ఎగబడుతున్నాయి. స్మృతి మంధానను రాయల్ చాలెంజర్స్ బెంగళూరు రూ.3.4 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. ఇదే అత్యధిక ధర కాగా ఆస్ట్రేలియా ప్లేయర్ నాట్ సివర్ రూ.3.2 కోట్లకు ముంబై ఇండియన్స్ తీసుకోగా అష్లేగ్రహమ్‌ను గుజరాత్ జెయింట్స్ రూ.3.2 కోట్లకు కొనుగోలు చేసింది. దీప్తిశర్మను రూ.2.6 కోట్లకు ఉత్తరప్రదేశ్ ఫ్రాంచైజీతీసుకుంది. స్మృతి మంధానా రూ.3.4కోట్లు, నాట్ సివర్ రూ.3.2 కోట్లు అష్లే గార్డనర్ రూ.3.2 కోట్లు, దీప్తి శర్మ రూ.2.6 కోట్లు, జెమీమా రోడ్రిగ్స్ రూ.2.2 కోట్లు, షెఫాలీ వర్మ రూ.2 కోట్లు, బెత్ మూనీ రూ.2 కోట్లు, హర్మన్‌ప్రీత్ కౌర్ రూ.1.8 కోట్లు, ఎక్లెస్టోన్ రూ.1.8 కోట్లు, తహిళా మెక్‌గ్రాత్ రూ.1.4 కోట్లు, రేణుకసింగ్ రూ.1.5 కోట్లు, ఎల్లిస్ పెర్రీ రూ.1.7 కోట్లు.

## టీమిండియా కెప్టెన్లు ఇద్దరూ ముంబై దగ్గరే!




ముంబయి: ఐపిఎల్‌లో ముంబై ఇండియన్స్ జట్టుకు అరుదైన ఘనత ఉంది. పురుషుల ఐపిఎల్‌లో ఎక్కువ సార్లు ట్రోఫీ నెగ్గిన జట్టు ఇదే. ఇప్పుడు మహిళల ఐపిఎల్‌లో కూడా ఇలాంటి ఫీట్ సాధించేందుకు ముంబై సిద్ధమైంది. అందుకే మహిళల ఐపిఎల్ వేలంలో మంచి ఆటగాళ్లను టార్గెట్ చేసి కొనుగోలు చేసింది. ఈ క్రమంలోనే భారత మహిళల జట్టు సారథి హర్మన్‌ప్రీత్‌కౌర్‌ను ముంబై ఇండియన్స్ జట్టు కొనుగోలు చేసింది. 50 లక్షల బేస్ ప్రైజ్‌తో ఉన్న ఆమెను ముంబై జట్టు 1.8 కోట్ల రూపాయలు చెల్లించి తమ జట్టుతో కలుపుకుంది. ముంబై ఇండియన్స్ పురుషుల జట్టులో ప్రస్తుత టీమిండియా సారథి రోహిత్ శర్మ ఉన్న సంగతి తెలిసిందే. అతనే ముంబైకి ఎన్నో విజయాలు అందించాడు. అతని సారథ్యంలో ఈ జట్టు ఎన్నో ట్రోఫీలు కూడా ఖాతాలో వేసుకుంది. ఇప్పుడు అదే ఫీట్‌ను మహిళల జట్టుతో కూడా సాధించాలని ముంబై ఫ్రాంచైజీ ఉవ్విళ్లూరుతోంది. కానీ ఇలా ఐపిఎల్ ట్రోఫీ నెగ్గాలంటే మంచి కెప్టెన్ అవసరం చాలా ఉంటుంది. అందుకే వేలంలో టీమిండియా సారథి హర్మన్‌ప్రీత్‌కౌర్ కోసం గట్టిగా పోటీ పడి ఎట్టకేలకు తమ సొంతం చేసుకుంది. హర్మన్‌ప్రీత్‌తో పాటు ఇంగ్లండ్ మహిళల జట్టు స్టార్ ఆల్‌రౌండర్ నటాలీ సివర్‌ను కూడా ముంబై కొనేసింది. ఆమె కూడా 50లక్షల బేస్ ధరతో తన పేరు నమోదు చేసుకోగా నటాలీ కోసం ముంబై జట్టు రూ.3.2 కోట్లు ఖర్చు పెట్టడం గమనార్హం. వీళ్లతో పాటు రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ జెయంట్స్, యూపి వారియర్జ్,ఢిల్లీ క్యాపిటల్స్ కూడా వేలంలో హుషారుగా పాల్గొన్నాయి. కీలకమైన ఆటగాళ్ల కోసం ఈ ఫ్రాంచైజీలు గట్టిగా పోటీ పడ్డాయి. మహిళల ఐపిఎల్‌కోసం 1525 మంది క్రీడాకారిణులు తమ పేర్లు నమోదు చేసుకున్నారు. అయితే వీరిలో 409 మంది మాత్రమే మహిళల ఐపిఎల్ వేలంలో పాల్గొంటున్నారు. వీరిలో 246 మంది భారతీయ ప్లేయర్లు కాగా 163 మంది విదేశీ క్రీడాకారిణులు.

ఫారెన్ ప్లేయర్లలో 8 మంది అసోసియేట్ దేశాలకు చెందిన వారు. అలాగే వేలంలోని ప్లేయర్లలో తమ తమ దేశాల తరపున అంతర్జాతీయ మ్యాచులు ఆడిన క్యాప్డ్ ప్లేయర్లు 202 మంది. మిగతా వారిలో 199 మంది అంతర్జాతీయ అరంగేట్రం ఇంకా చెయ్యలేదు. మహిళల ఐపిఎల్‌లో మొత్తం అయిదు జట్లు ఉన్నాయి. టైటిల్ కోసం ఇవే పోటీపడతాయి. ఈ అయిదుజట్ల వద్ద మొత్తం 90 స్లాట్స్ ఉన్నాయి. వీటిలో 30 స్లాట్లు విదేశీ ప్లేయర్లకు కేటాయించారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14